# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, మార్చి 10, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- III నంబరు -- 4

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 19

## THURSDAY, THE 10th MARCH, 2005

**12 L.A. III S. VOL-- III No. - 4**

**19 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మూడవ సమావేశపు ః పదహారవ రోజు )

గురువారము, మార్చి **10, 2005**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**10-3-2005**

విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ

6. సభా సమక్షంలో పెట్టిన పత్రములు

7. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XXXV (35) - గృహ నిర్మాణం

అభ్యర్థన నెం. XXXIII (33) - గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం. XXXIV (34) - మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం

అభ్యర్థన నెం. XI (11) - అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం

(ప్రతిపాదించబడినవి)

8. ప్రకటనలు

1. 2005, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన, పరిశోధనల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు

మరియు

2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు

(సవరణల స్వీకరణకు సంబంధించి)

2. 19వ శాసన సభ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సము గురించి

9. లఘు చర్చ

రాజోలిబండ మళ్లింపు పథకం ఉన్న ప్రదేశంలో మినీ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్ట్ నిర్మాణం గురించి

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : I have with me Five notices given with regard to Adjournment Motions. Let them read first.

1) Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding " The agitation of fishermen for restoration of cost of each house to Rs.40,000/- and to stop diversion of houses meant for fishermen to Tsunami victims is disallowed.

2) Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy and others regarding the hardship faced by the fishermen due to decrease in the cost of each house to Rs.25,000/- and diversion of houses meant for fishermen to Tsunami victims is also disallowed.

3) Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding violation of Six Point Formula, Presidential Order and G.O.Ms.No.610 as pointed out in the Girglani Commission Report is disallowed.

4) Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the hardship faced by rural artisans in the State is disallowed and

5) The Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding the need for more surprise visits by Ministers to various hospitals in the State for better utilisation of Government medical services is disallowed. Members are requested to avail themselves of the other options available.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Narasimhaiah Garu, please take your seat. Let us take up the Question Hour first.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్)ః బడ్జెట్ సెషన్‌లో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన ఆర్టిజన్స్ చర్చ జరగలేదు.

మిస్టర్ స్పీకర్ః కార్మికులకి సంబంధించి బడ్జెట్ డిమాండ్స్‌లో లాస్ట్‌లో ఉన్న దానిని బి.ఏ.సిలో నిర్ణయించి మొదట తీసుకువచ్చాము. తరువాత డిస్కషన్ దాని మీద ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్)ః 306 జి.వోకి సంబంధించింది మార్చారు....

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః దానికి వ్యతిరేకం కాదు. వెంకటరెడ్డిగారూ మీరు నోటీస్ ఇవ్వండి. తరువాత 304 మీదే ఉంటుంది. మీరు దేని మీద ప్రయారిటి అనేది నిర్ణయం తీసుకొని చెప్పండి. అది ఉంటుంది.

( అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Speaker Sir, when the Session is going on, why not we have a discussion in the House itself on our subject..

MR.SPEAKER: First, you come through all the modalities. After that, you still feel that discussion in the House is necessary, you can come back to the House in a proper form. You have many other options. you can utilize them.

శ్రీ నోముల నర్సింహయ్యః ప్రభుత్వాన్ని పెట్టమనండి. అక్కడ ఉన్నవాటిని తీసివేసారు. ఇళ్లు .....

మిస్టర్ స్పీకర్ః మీరు నోటీస్ ఇవ్వండి. మత్స్య కార్మికుల గృహ నిర్మాణానికి సంబంధించి అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద 304 రూపంలో రండి. తీసుకుందాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి)ః 304 అవసరం లేదు. ప్రభుత్వం ఒపీనియన్ ఇస్తే అవుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: కన్సిడర్ చేయమనండి.

మిస్టర్ స్పీకర్: ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద కాదు. నేను ఆప్షన్స్ ఇచ్చాను. ఈపద్ధతిలో అని చెప్పాను. అలా రండి. మీరు మీ సీట్లలో కూర్చోండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## విద్యార్థులచే కెమెరా సెల్‌ఫోన్ల వాడకం

ప్రశ్న నెం: **41(2000)**

సర్వశ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల), ఎన్. మనోహర్ (తెనాలి), కె. వెంకటరెడ్డి (నల్గొండ), ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు) – గౌ.న ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) వివిధ కళాశాలల్లోని అనేక మంది విద్యార్థులు కెమెరా సెల్ ఫోన్లు తెచ్చుకొని వివిధ న్యాయవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే అట్టి కార్యకలాపాలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు ):**

అ) లేదండి
ఆ) కెమెరా సెల్‌ఫోన్లను తీసుకురావద్దని విద్యార్థులను ఆదేశించవలసిందిగా అందరు విశ్వ విద్యాలయ రిజిష్ట్రార్లకు /ప్రభుత్వ జూనియర్ కళాశాలలు / డిగ్రీ కళాశాలలు / ప్రయివేటు డిగ్రీ కళాశాలలు / పాలిటెక్నిక్‌లు, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఆదేశాలను జారీ చేయడమయింది.

SRI N MANOHAR : Sir, firstly I would like to thank you for giving me this opportunity. This question is a postponed one. Last time it was not discussed and at least now we have taken the same for discussion and I am thankful to your for that.

Sir, at an age when the students are supposed to concentrate on their studies and improve their marks in the schools, it is unfortunate that a new trend has come in, i.e., usage of cell phones and multimedia services like text messages in cell phones in the colleges. Recently , the entire nation was disturbed by the incident happened in Delhi wherein a Delhi Public School student had used explicit material on an MMS message and with that the entire nation came to realize the impact of technology in schools and colleges.

Sir, while we welcome the use of technology in our schools and colleges such as, lap tops and hand held devices, we should also take sufficient care to see that we help our children lay a

strong foundation for their future. Sir, I think all of us will agree that having a cell phone became a social issue and the children are getting more and more competitive about the models they are using. Sir, certainly we cannot have a part of the system where we can decide that we should not allow cameras in cell phones. I think cell phones, as a rule, should be banned in schools and colleges. Students should not be allowed to use cell phones in their college premises. What they do outside is definitely welcome to the discretion of students and their parents. But within the schools and colleges they should not be allowed to use cell phones.

Sir, through you I request all the Members to kindly ask the Government to take a very strong step in banning the usage of all types of cell phones in schools and colleges.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డిః వివిధ కళాశాలల్లోని అనేక మంది విద్యార్థులు కెమెరా సెల్ ఫోన్లు తెచ్చుకొని వివిధ న్యాయవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయం వాస్తవమేనా అంటే మంత్రిగారు లేదని చెప్పారు. తరువాత అట్టి కార్యకలాపాలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటిఅని అడిగితే, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు / డిగ్రీ కళాశాలలు / ప్రయివేటు డిగ్రీ కళాశాలలు / పాలిటెక్నిక్‌లు, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఆదేశాలను జారీ చేయడమయింది. మంత్రిగారు పై ప్రశ్నకు లేదనీ, క్రింది ప్రశ్నకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎటువంటి ఇన్‌స్ట్రక్షన్స్ వచ్చాయో, ఏ విధమైన చర్యలు తీసుకోవాలనుకుంటున్నారో, ఏ విధమైన ఆదేశాలు ఇచ్చారో, ఏ విధంగా అరికట్టబోతున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు క్లాస్‌రూమ్స్‌లో సెల్‌ఫోన్లు తేవడం, దాని విల్ల డిస్టబ్ కావడం, చదువుకునేవారు చదువుకోలేకపోతున్నారు. చదివేవారికి డిస్టబ్ అవుతోంది. సెల్ కెమెరా , రాగానే ర్యాగింగ్‌కన్నా ఘోరంగా విద్యార్థులను ఆడియో, వీడియో తీయడం తద్వారా విద్యార్థులను బ్లాక్‌మెయిల్ చేయడం జరుగుతోంది. కాబట్టి దీని మీద ఏదైనా సమగ్రమైన బిల్లును తీసుకువస్తారా? జామర్లు పెడతారా? దీనిని ఏ విధంగా అరికడతారు? దీని మీద విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంది. దీని మీద సరైన నిర్ణయం తీసుకోవలసిన బాధ్యత మన మీద ఉంది.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుః మనోహర్‌గారు ఢిల్లీ, మొదలైన కొన్ని ప్రాంతాలలో దీని వల్ల డిస్టబ్ అయింది. మన రాష్ట్రంలో ఇటువంటి సంఘటన జరిగినట్లు ఇప్పటివరకూ రిపోర్ట్స్ రాలేదు. అయినప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా ఈ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, కాలేజేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఇంటర్మీడియట్ డైరెక్టర్, ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, యూనివర్సిటి రిజిస్ట్రార్స్‌కి దీనికి సంబంధించి విద్యార్థులు కళాశాలల్లో కెమెరా సెల్‌ఫోన్స్ మొదలైన వాటిని బ్యాన్ చేయవలసిందిగా చెప్పడం జరిగింది. అయినప్పటికీ వాడితే క్రమశిక్షణా చర్యలు ఏ విధంగా తీసుకుంటామనేదే, వాటిని బ్యాన్ చేయడమా, ఫైన్ వేయడమా, ఎటువంటి కార్యక్రమాలు అనేది ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుంది. సభ్యులు ఏమైనా ప్రపోజ్ చేస్తే, ఆ రకంగా చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

ఉ.8.40

శ్రీ ఎన్. మనోహర్ :– ఇన్‌సిడెంట్ జరిగితేనే యాక్షన్ తీసుకొంటామా? Sir, states like Madhya pradesh, Uttar Pradesh, Gujarat and Delhi have already banned the usage of cell phones in schools and colleges. Sir, I think 15 countries have already banned the use of cell phones. As Legislators it is our duty to keep this aspect in mind and propose to the Government to take severe action in the beginning itself. Sir, once its goes out of our control, we can do nothing on that. Therefore, I request the Hon'ble Minister, through you, to take necessary steps to ban the usage of cell phones in schools and colleges.

శ్రీ జి.కిషన్ రెడ్డి :– అధ్యక్షా, ఈ సెల్‌ఫోన్స్‌కి సంబంధించి, పాజిటీవ్‌గా నిర్ణయం గైకొని, వీటిని కాలేజీల్లో బ్యాన్ చేయాలని కోరుతున్నాను. సెల్ ఫోన్స్ ద్వారా బ్లూ ఫిల్మ్స్ చూస్తున్నారు. టెక్నాలజీ పెరిగిపోయింది. చిన్న చిన్న పిల్లలు, సెల్ ఫోన్స్ ద్వారా

ఎటువంటి వాతావరణాన్ని సృష్టిస్తున్నారో అందరి తెలుసు . పాఠశాలల్లో, కాలేజీల్లో లెక్చరర్స్ పాఠాలు బోధించేప్పుడు సెల్ ఫోన్ కాల్ రావడంతో, వారు పాఠాన్ని భోధించడం ఆపి, సెల్‌ఫోన్ మాట్లాడి తరువాత చెపుతున్నారు. ఇటువంటి వాటి వల్ల వారు కాన్‌సన్‌ట్రేషన్‌తో బోధించలేకపోతున్నారు. ఎప్పుడు కాల్ వస్తుందా అన్నదే వారి ధ్యాసగా ఉంటోంది. కాబట్టి, విద్యార్థులతోబాటు, టీచర్లు, లెక్చరర్లు క్లాసుల్లోకి సెల్‌ఫోన్ తీసుకురానీయకుండా చర్యలు గైకొనాలి. దీనికి గాను అవసరమైతే చట్టంలో మార్పులు తీసుకురావాలి. అలాగే తల్లి, దండ్రులను ఎడ్యుకేట్ చేయడానికి అన్ని చర్యలుతీసుకోవాలి.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ):- అధ్యక్షా, మనోహర్‌గారు ఈ అంశాన్ని సభ దృష్టికి తెచ్చారు. దీనిపై సభ అంతా ఏకాభిప్రాయానికి వచ్చి ఒక డెసిషన్ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ అంశంపై దేశా వ్యాప్తంగా చాలా డిబేట్ జరుగుతోంది. ఎలక్ట్రానిక్ మీడియాలో సెల్‌ఫోన్ వాడకంపై విద్యార్థులతో ఇంటర్వ్యూలు జరిపారు. విద్యార్థులు స్పందిస్తూ, వివిధ ప్రాంతాలో చదువు కొరకు వెళుతున్న విద్యార్థులు, వారు ఎక్కడ ఉన్నది తెలుసుకోడానికి, వారి వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురికాకుండా ఉండడానికి ఇది ఎంతో మేలు చేస్తోందని, సెల్‌ఫోన్ ప్రాధాన్యత గురించి చెప్పారు. It is right అని ఎలక్ట్రానిక్ మీడియాతో అన్నారు. సెల్‌ఫోన్ వినియోగంలో అనుసరిస్తున్న చెడు ధోరణులు, జనరేషన్‌ని పాడుచేసే విధంగా ఉంటున్నాయని కొంత మంది అభిప్రాయపడుతున్నారు. కెమేరా ఫోన్‌ని తప్పకుండా బ్యాన్ చేయాలి. Out of the premises వాడుకోవాలనుకొంటే ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉండదు.

శ్రీ పి.వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, కెమెరా సెల్‌ఫోన్ కానీ, సెల్‌ఫోన్ కానీ, వేటినైనా కాలేజీ ప్రెమిసెస్‌లోకి తీసుకురావడాన్ని బ్యాన్ చేశాము. ఈ విధంగా ఆల్‌రెడీ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సెల్‌ఫోన్ కాలేజీల్లో వినియోగించే వారిపై ఫైన్ వేయడం అన్నదానిపై government is thinking over that. కాలేజీ నుండి డిబార్ చేయడానికి, ఫైన్ వేయడానికి నిర్ణయిస్తున్నాము. అమౌంట్ ఎంత వేయాలో త్వరలో నిర్ణయం తీసుకొని చెపుతాము.

శ్రీ టి.జీవన్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ, కళాశాలల్లో, విద్యాసంస్థలో, క్లాస్‌రూమ్స్‌లో సెల్‌ఫోన్ వినియోగించడాన్ని నిషేధించామని, అందుకు గాను తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అంటున్నారు. ఆయా సంస్థల్లో సెల్‌ఫోన్ వినియోగించే వారిపై మీరు నిషేధం వినియోగించామంటే సరిపోతుందా? ఫైన్ వేసే విధానం గురించి ఆలోచించండి. అసెంబ్లీలో సెల్‌ఫోన్స్‌ని వినియోగించకుండా జామర్స్‌ని ఏర్పాటు చేసినా, అప్పుడప్పుడు కొన్ని కాల్స్ వస్తూనే ఉన్నాయి. జామర్స్‌ని కాలేజీల్లో వినియోగించిన ఫలితం ఉండకపోవచ్చు. కాబట్టి మీరు ఒక టైమ్ ఫిక్స్ చేసి కాలేజీలో సెల్‌ఫోన్ వినియోగించకుండా ఉండేందుకు తగు చర్యలు గైకొనే నిమిత్తం కమిటీని కాన్స్టిట్యూట్ చేయండి

శ్రీ పి.వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, కాలేజీల్లో సెల్ ఫోన్ వాడకాన్ని నిషేధించాము. ఆ విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఒకవేళ వాడితే, ఫైన్ ఏ విధంగా వేయాలి అన్న దానిపై, ఆల్‌రెడీ ఇద్దరు ఎక్స్‌పర్ట్స్‌తో కమిటి వేశాము. విద్యార్థులో అవగాహన కల్పిస్తాము. వారు వినకపోతే, we will impose some penalty.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సెల్‌ఫోన్ నిషేధించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. మరి ఏ విధంగా ఇంప్లిమెంట్ చేస్తారు. పెనాల్టీ ఫిక్స్ చేయండి. అప్పుడే అది సాధ్యమౌతుంది. విద్యార్థుల్లోనూ, అధ్యాపకుల్లోనూ, తల్లిదండ్రుల్లోను అవేర్‌నెస్ తీసుకురావడానికి గాను, మీరు కమిటిని కాన్స్టిట్యూట్ చేయండి. ఏవిధంగా పెనాల్టీ ఇంపోజ్ చేయాలో కుడా చర్చించి నిర్ణయించవచ్చు.

శ్రీ పి.వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఇప్పుడు విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్షలకు సెల్‌ఫోన్ తీసుకురావద్దని ఆల్‌రెడీ ఆదేశాలు ఇచ్చాము. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎటువంటి ఫోన్స్ తీసుకురాకుండా ఉండడానికి అన్ని ఏర్పాట్లు చేస్తాము.

## గిరిజన ప్రాంతాలలో ఉద్యోగులను తప్పనిసరిగా రిటైన్ చేయుట

ప్రశ్న నెం.42(2533)

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ ) అన్ని శాఖలలోని ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా గిరిజన ప్రాంతాలలో మూడు సంవత్సరాల పాటు పని చేయాలనే నిబంధన ఉన్న విషయం వాస్తవమేనా :

ఆ) ఇట్టి నిబంధనలను అమలు చేయనందున గిరిజన ప్రాంతాలలో అనేక ఖాళీలు ఏర్పడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా :

ఇ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోదల్చిన చర్యలు ఏమిటి ?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (ముఖ్యమంత్రి గారి తరఫున) (శ్రీ డి. ఎస్.రెడ్యానాయక్):**

అ) లేదండి.

ఆ మరియు ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎల్. రాజారావు :-అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో వాస్తవం లేదు. చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందువల్ల, ఐ.టి.డి.ఏ. డెవలప్‌మెంట్ యాక్టివిటీలు పర్యవేక్షణ చేసి , యింప్లిమెంట్ చేయాలంటే, అధికారులు తప్పకుండా ఉండాలి. గిరిజన ప్రాంతాలు కావడం వల్ల పోస్టింగ్స్ ఇచ్చినా, ప్రమోషన్స్ ఇచ్చి పోస్టు చేసినా, వారు జాయిన్ కాకుండా, పలుకుబడి ఉపయోగించుకొని, ప్రభుత్వాదేశాలను మార్చుకొంటూ, మైదాన ప్రాంతాల్లోనే ఉండడం జరుగుతోంది. అందుకే గిరిజన ప్రాంతాల్లో ఉన్న పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. అక్కడ అభివృద్ధి కుంటుపడుతోంది. మూడు సంవత్సరాల పాటు తప్పక గిరిజన ప్రాంతాల్లో పనిచేయాలన్న నిబంధన ఖచ్చితంగా అమలు చేయకపోతే, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడం సాధ్యం కాదు. ప్రభుత్వం దీనినిమిత్తం జీ.ఓ. తయారు చేస్తుందా? లేదా? చెప్పండి.

శ్రీ జి. దేముడు (చింతపల్లి) :- అధ్యక్షా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అంటూ, గ్రాంట్లు రిలీజ్ చేస్తున్నారు. అక్కడ అధికారులను నియమించకుండా ఏ విధంగా అభివృద్ధి చేస్తారు? గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయు నిమిత్తం ప్రాజెక్టు ఆఫీసర్‌ని నియమిస్తున్నారు. వారు ఒక సంవత్సరం పాటు కష్టపడి అన్ని విషయాలపై అవగాహన పొంది, యింప్లిమెంట్ చేసే సమయంలో వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. మళ్లీ కొత్త అధికారి వచ్చి, ఆయన అవగాహన పొందిన

పిదప, వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఈ విధంగా కాకుండా చూడడానికి మూడు సంవత్సరాల పాటు ప్రాజెక్టు ఆఫీసర్ అక్కడే పనిచేయు విధంగా చర్యలు గైకొనాలి. అలాగే డాక్టర్లు, లెక్చరర్లు, ఇతర సిబ్బంది తప్పకుండా మూడు సంవత్సరాలపాటు ఒకే దగ్గర పనిచేసే విధంగా చర్యలు తీసుకొంటారా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రెడ్డి (హనమకొండ) :- అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో ఎందుకు పనికిరాని వారిని, పని దొంగలను, అసమర్థులను, ఇన్‌డిసిప్లీన్డ్ వారిని వేస్తున్నారు. మా ప్రాంతంలో ఏ ఉద్యోగైనా పనిచేయకపోతే, ఏటూరినాగారంకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. నిష్ణాతులైన, సామాజిక స్పృహ ఉన్న వారిని, మంచి వారిని, నిజాయితీపరులను అటవీ ప్రాంతాలకు పంపాల్సిందిగా కోరుతున్నాను.
ఉ.8.50

గిరిజనులకు మరింత అన్యాయం జరిగినట్లు అవుతుంది. కాబట్టి నిష్ణాంతులైన వారిని గిరిజన ప్రాంతాలలో పెట్టి వారికి ఇంకా అదనపు సౌకర్యాలు ఇస్తే మంచిదని నేను భావిస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని , అదే విధంగా మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను. గిరిజన ప్రాంతాలలో ఇప్పటివరకూ ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి? జిల్లా వారీగా ట్రైబల్ ఏరియాలలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి? గిరిజన ప్రాంతంలో ఇతర శాఖలలో ఉన్న ఉద్యోగాలలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి. టీచర్స్, డాక్టర్స్, ఐటిడిఎలలో మానిటరీ ఆఫీసర్స్ పోస్టులలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి. మా భద్రాచలంలో సత్యానారాయణపురం, వెంకటాపురం, కూటూరు ప్రాంతాలలో పిహెచ్‌సి హాస్పటల్స్‌లో డాక్టర్స్ లేని పరిస్థితి ఉంది. ఎందుకంటే అక్కడకు_వచ్చిన డాక్టర్స్ మూడు సంవత్సరాలు ఉండాలని చెప్పినప్పటికీ, ఆ నిబంధన మాత్రం అమలు జరగడం లేదు. అక్కడికి వచ్చిన వారు పై నుంచి కింది వరకూ మేనేజ్ చేసుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. గిరిజన ప్రాంతాలలో ఐఏఎస్ ఆఫీసర్సు మినిమం మూడు సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. అలాగే సబ్ కలెక్టర్స్ ఏజెన్సీ ఏరియాలలో , 9 ఐటిడిఎ లు ఉన్నటువంటి చోట్ల ఆర్‌డిఓలు, సబ్‌కలెక్టర్స్ కూడా మూడు సంవత్సరాలకు తగ్గకుండా అక్కడ పని చేయాలి. ఒక అధికారి గిరిజన ప్రాంతానికి వచ్చాడు అంటే అతను 6 మాసాలలో ప్రయత్నం చేసుకుని అక్కడి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లి పోయే పరిస్థితి ఈ రోజు ఉంది. దానివల్ల గిరిజన ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. వారికి అందవలసిన సౌకర్యాలు అందడం లేదు. విద్య గానీ, వైద్యం గానీ అందడం లేదు. పశువుల హాస్పటల్స్‌ను చూసినట్లయితే నా నియోజక వర్గం భద్రాచలంలో 11 డాక్టర్స్‌పోస్టులు ఖాళీగా ఉంటే ఇప్పటి వరకూ అక్కడ కు ఒక్క డాక్టర్ వచ్చిన పరిస్థితి లేదు. కాబట్టి తక్షణమే డాక్టర్స్ అక్కడకు వచ్చి ఉండే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా , ఆ పోస్టులను ఫిలప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి జరగాలంటే ముందుగా ఆ ప్రాంతం మీద అధికారులకు అవగాహన ఉండాలి. అధికారికి అవగాహన ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది. అధికారులు ఆ ప్రాంతంలో రెండు మూడు మాసాల కంటే ఎక్కువగా పని చేసిన దాఖలాలు ఎక్కడా లేవు . మా నియోజక వర్గం సీతం పేట ఐటిడిఎలో పి.ఓ పోస్టు ఉంది. ఆ పోస్టులో జాయిన్ అయిన వారెవరూ కూడా 4 లేక 5 మాసాలకంటే అక్కడ పని చేయడం లేదు. వెంటనే బదిలీ చేయించుకుని వెళ్లిపోతున్నారు. 11 మండలాలు గల ఆ ప్రాంతాన్ని అవగాహన చేసుకునే లోపు పి.ఓ అక్కడ నుంచి బదిలీ చేయించుకుంటున్నాడు. నేను అడుగుతున్నాను కనీసం పి.ఓ గా వచ్చిన అతను అక్కడ మూడు సంవత్సరాల పాటు ఉంటే పరిస్థితులను అవగాహన చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. . అప్పుడే ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది.

మరొక విషయం గిరిజన ప్రాంతాలలో ఎక్కువ ఇబ్బంది జరుగుతున్నటువంటి డిపార్ట్‌మెంట్ వైద్యం, ఆరోగ్యశాఖ మాత్రమే. వైద్య, ఆరోగ్య శాఖలలో డాక్టర్స్ లేక చాలా మంది గిరిజనులు అక్కడ చనిపోవడం జరుగుతున్నది. కాబట్టి కనీసం ఐటిడిఏ ప్రాంతాల పరిధిలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నియమించబడే డాక్టర్లను ఎన్ని ఒత్తిడులు వచ్చినా సరే కనీసం 3 సంవత్సరాలు అక్కడ పని చేసే విధంగా చర్యలు తీసుకోవడం చేయక పోతే గిరిజనులకు వైద్యం అందే అవకాశం లేదు. ఈ విషయంపై మంత్రి గారు మాకు హామీ ఇవ్వాలని అడుగుతున్నాను.

శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్) : అధ్యక్షా, నిబంధనలు అమలు చేయని కారణంగానే అన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయనే మాట వాస్తవమా? ఏజెన్సీ ఏరియాలలో డాక్టర్లను అప్పాయింట్ చేస్తున్నారు. అయితే వారు కంపల్సరీగా మూడు సంవత్సరాలు పని చేయాలనే నిబంధన ప్రకారం చేస్తున్నారా? ఏజెన్సీ ప్రాంతంలో అన్ని డిపార్టుమెంట్స్‌లో పని చేస్తున్న ఉద్యోగులకూ ఏజెన్సీ ఎలవెన్స్ ఇస్తున్నది వాస్తవమా? ఇవన్నీ ఉండగా మూడు సంవత్సరాల కాలం అక్కడ ఆ ఉద్యోగులు పనిచేయక పోవడం తప్పు అవుతుంది. ప్రభుత్వం దీనికి స్పందించి గిరిజనుల కష్టాలను తీర్చేందుకు ముందుకు రావాలి. ఇందాక దేవుడు గారు చెప్పిన విధంగా ఏజెన్సీ ఏరియాలలో ప్రజలు వ్యవసాయంపై ఆధారపడేవారే ఉంటారు. దురదృష్టకరమైన విషయం ఏమంటే ప్రభుత్వం సంక్షేమం కొరకు ఈ పనులు చేయాలని ఆ దేశాలు ఇస్తున్నదో ఆ పనులు కాకుండా అక్కడ ఉన్న పి.ఓలు తమ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. దీని మూలంగా ఆ ప్రాంతంలో గిరిజనులకు అపారమైన నష్టం వస్తున్నది. మూడు, నాలుగు మాసాలకు లేక 6 నెలలకు ఒకసారి ఇక్కడ పి.ఓ మారుతున్నాడు. ఆరు మాసాలకు ఒక పి.ఓ రావడం జరుగుతోంది. మంత్రి గారు నిబంధనలకు అనుగుణంగా అక్కడ పి.ఓ ఉండే విధంగా , ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో పని చేసేటువంటి అధికారులు నియామకంలో, రిక్రూట్‌మెంట్‌లో 3 సంవత్సరాలు విధిగా గిరిజన ప్రాంతాలలో వారు పని చేయాలని ఏమీ లేదు. సాధారణంగా ఎవరైనా బదిలీ చేయబడడానికి కనీసం 4 సంవత్సరాల పాటు తను పని చేస్తున్న ప్లేస్‌లో పని చేసి ఉండాలనే నిబంధన మాత్రం ఉంది. ఇది గిరిజన ప్రాంతాలకే పరిమితం కాలేదు. సాధారణంగా పని చేసే అన్ని ప్రాంతాలలో ఉన్న వారికి కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ఫైనాన్స్ డిపార్టుమెంట్ జి.ఓ.ఎమ్.ఎస్. నెం . 767 , తేదీ 21.8.2002 లో ఈ నిబంధన పెట్టారు. ఒకసారి అక్కడ అతను జాయిన్ అయితే అతను 4 సంవత్సరాల పాటు పని చేయాలనే నిబంధన ఉంది. అదే విధంగా గిరిజన ప్రాంతాలలో అధికారిని బదిలీ చేయడానికి 4 సంవత్సరాలు అతను అక్కడ పని చేయాల్సి ఉంటుంది. బదిలీ అయినట్లయితే, అతనికి రిలీవర్ వచ్చే వరకూ అతను అక్కడే ఉండాలి. రిలీవర్ జాయిన్ అయిన తర్వాతనే అతను అక్కడ నుండి రిలీవ్ అవడం జరుగుతుంది. జిఎడి, జిఓ ఎమ్.ఎస్ నెం . 311, తేదీ 18, జూలై, 2002 సంవత్సరంలో ఈ నిబంధన ఇవ్వడం జరిగింది. అదే విధంగా గిరిజన ప్రాంతాలలో పని చేసేటువంటి ఉద్యోగులకు వాళ్లకు ప్రత్యేకమైన ప్రోత్సాహకాలు , స్పెషల్ కాంపెన్సేటరీ ఎలవెన్స్ రూ. 275 కు తగ్గకుండా , రూ. 615 కు మించకుండా వారి అర్హతను బట్టి ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. ఇన్సెంటివ్‌లు ఇస్తున్నారు. మామూలు హెచ్ఆర్ఏ కి అదనంగా 8 శాతం రూ. 250 కి మించకుండా స్పెషల్ హెచ్ఆర్ఏ కూడా ఇస్తున్నారు. ఎందుకంటే గిరిజన ప్రాంతాలలో పనిచేయాలంటే ఉద్యోగులకు ప్రత్యేకమైన ఎలవెన్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఆ నిబంధనలు అమలు చేస్తున్నాం. గిరిజన ప్రాంతాలలో వైద్య ఆరోగ్య సంస్థలలో పని చేసేటువంటి వారికి స్పెషల్ హెల్త్ సర్వీసు నెలకొల్పడం జరిగింది. ఎక్కడ నియామకం అయినా సరే , ఎఎన్ఎమ్ లు, స్టాఫ్ నర్సులు, డాక్టర్లుగా నియామకం అయిన వారు అంతా 5 సంవత్సరాలు తప్పకుండా పని చేయాలనే నిబంధన ఉందని తెలియజేస్తున్నాను.

ఇది గాకుండా ఈ ఉద్యోగస్తులు గిరిజన ప్రాంతంలో పని చేసే వారు ఎవరైతే ఉన్నారో వారికి ప్రత్యేకంగా స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణం చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం . ఆశ్రమ పాఠశాలలో స్టాఫ్ నిమిత్తం ఇప్పటికే సుమారు రూ. 4.50, 000

కోట్లతో   133 రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణం చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఐటిడిఏలలో  ఆఫీసర్స్ పోస్టులు 95  ఖాళీలు ఉన్నాయి.   ఇంకా వివిధ డిపార్ట్‌మెంట్స్ లో వివిధ  పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే .  గౌరవ సభ్యులు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.   ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వచ్చిన ఖాళీలు కాదు.  గత కొన్ని ఏళ్లుగా ఉన్నాయి.  ఉదాహరణకు 9 ఐటిడిఏ లలో  స్పెషల్ డిప్యూటీ కలెక్టర్స్  8 పోస్టులు ఉంటే అందులో 4 ఖాళీలు ఉన్నాయి.   ఇ.ఇ ట్రైబల్ వెల్ఫేర్ పోస్టులు శాంక్షన్డ్ 8 ఉంటే, అందులో 7 ఖాళీలు ఉన్నాయి.  ఎ.ఇ. ట్రైబల్ వెల్ఫేర్  టి.ఇ పోస్టులు 22  మంజూరు అయినవి ఉంటే  అందులో   6 ఖాళీలు ఉన్నాయి.   ఎ.ఇ. ట్రైబల్ వైల్ఫేర్ పోస్టులు 91 ఉంటే 29 ఖాళీలు ఉన్నాయి.   ఎటిడబ్ల్యుఓ పోస్టులు మొత్తం 44 పోస్టులు శాంక్షన్డ్ అయితే 17 ఖాళీలు ఉన్నాయి.  డి.ఇ స్పెషనల్ మైనర్ ఇరిగేషన్  పోస్టులు  29 ఉంటే  అందులో 6  ఖాళీలు ఉన్నాయి.  హాస్టల్, హాస్పిటల్ వెల్ఫేర్ ఆఫీసర్సు  మొత్తం 197 పోస్టులు ఉంటే అందులో 57 ఖాళీలు ఉన్నాయి.   డిఇఓ ఏజెన్సీలలో  4 పోస్టులు శాంక్షన్డ్ ఉంటే అందులో  1  పోస్టు ఖాళీ ఉంది. డెప్యూటీ.డి.ఇ పోస్టులు 6 ఉంటే అందులో 3  పోస్టులు ఖాళీగా  ఉన్నాయి.  ఎమ్.ఇ.ఓ పోస్టులు  40 శాంక్షన్డ్ ఉంటే 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.  ఎడిషినల్ డిఎమ్ అండ్ హెచ్ ఓ పోస్టులు శాంక్షన్డ్ 5  ఉంటే 4 ఖాళీలు ఉన్నాయి.  మెడికల్ ఆఫీసర్సు పోస్టులు 300 ఉంటే అందులో 64 ఖాళీలు ఉన్నాయి.  హార్టీకల్చర్ ఆఫీసర్సు శాంక్షన్డ్ పోస్టులు 19, అందులో 8 ఖాళీగా ఉన్నాయి. అగ్రికల్చర్ ఆఫీసర్సు  65 శాక్షన్డ్ పోస్టులు, అందులో 24 ఖాళీలు ఉన్నాయి.  ఎమ్ఆర్ఓ 133 పోస్టులు శాంక్షన్డ్ పోస్టులు అయితే ఖాళీలు 15 ఉన్నాయి.  ఎమ్‌డిఓ పోస్టులు 132   అయితే, అందులో  ఖాళీలు 55, ఉపాధ్యాయుల  పోస్టులు శాంక్షన్డ్ 14,844 అయితే అందులో  3,244 పోస్టులు ఖాళీగా  ఉన్నాయి.  ఆర్‌డిఓ పోస్టులన్నీ  భర్తీ చేయబడ్డాయి.   ఇఇ పోస్టులు అన్నీ భర్తీ చేయబడినాయి   డిటిడబ్ల్యుఓ పోస్టులు 8 ఉంటే అన్నీ  భర్తీ చేయబడ్డాయి.   ఈ విధంగా ఉన్న ఖాళీలు కొన్ని ఉన్నాయి. వాటన్నిటినీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు  భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నది.
ఉ.9.00

ఇక ముందు  కూడా ఖాళీలు అన్నీ  భర్తీ చేయడానికి తప్పక ప్రభుత్వం  ప్రయత్నం చేస్తుంది.  ముఖ్యంగా పి.ఒ.ల గురించి సంవత్సరానికి, 6 నెలలకు మార్చామంటున్నారు, అది వాస్తవం కాదు. అయినా కూడా ఇది జిఏడికి సంబంధించిన విషయం, నేను తప్పక ప్రభుత్వ దృష్టికి తీసుకొని పోయి, కొంత కాలం పాటు వాళ్లు ఆ ప్రాంతంలో వుంటే  దృష్టి పెట్టడానికి అవకాశం వుంటుంది. ఈ ప్రాంతాలలో ఖాళీలు ఉన్న మాట వాస్తవం, సాధ్యమైనంతవరకు తొందర్లో భర్తీ చేయడానికి ప్రభుత్వం పరిశీలించే ప్రయత్నం చేస్తుంది.

శ్రీ కె.కళా వెంకటరావు (ఉణుకూరు): అధ్యక్షా, 50 శాతం నుంచి 30 శాతం వరకు ప్రతి డిపార్టుమెంటులో వేకెన్సీలు ఉన్నాయి. గిరిజన ఏరియాల్లో ఉన్న ఖాళీల సంఖ్య చెప్పడానికే మంత్రిగారు 5 నిముషాలు  చెప్పారు.  అందులో  రెండు నిముషాలైనా వీటిని భర్తీ చేయడానికి ప్రయత్నం చేసి, ముఖ్యమంత్రిగారు, మిగతా మంత్రులు అందరు కలసి చర్యలు తీసుకుంటారా?

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా, కొన్ని సంవత్సరాల నుంచి ఖాళీలు వస్తున్నాయి. గత ప్రభుత్వం  ఉన్నప్పటి నుంచి ఖాళీలు ఉన్నాయి ఈ 9 నెలల లోపల అయిన ఖాళీలు కాదు.  అయినా ప్రభుత్వ బాధ్యత  దీనిని సాధ్యమైనంత త్వరలో ఖాళీలు భర్తీ చేయడానికి ప్రభుత్వం పరిశీలనచేసేందుకు ప్రయత్నం చేస్తుంది.  మూడు సంవత్సరాలు రిక్రూట్‌మెంటు అయినప్పుడు వాళ్లు ఒక నిబంధన పెట్టాలనే విషయం గౌరవ సభ్యులు సూచనచేశారు.  ఇది ప్రభుత్వ దృష్టికి తీసుకొనివెళతాను. ఇది ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు పరిధిలో ఉన్నది కాదు . ప్రభుత్వ దృష్టికి తీసుకొనిపోయి జిఏడికి సంబంధించిన ఇష్యూ  కనుక అన్ని శాఖల ఉద్యోగస్థులు మీద ఈ నిబంధన పెట్టాలి కాబట్టి ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో నిర్ణయం తీసుకొనేది కాదు, తప్పక ఈ విషయాన్ని నేను పరిశీలించేందుకు ప్రభుత్వం ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళతాను.

## బార్కాస్‌లో ప్రభుత్వభూమి దురాక్రమణ

ప్రశ్న నెం.43(2250)

**Sri T. Venkata Ro** (Guntur - II) - Will the Minister for Revenue be pleased to state:

(a) Whether it is a fact that Government land of an extent of 50 Acres in Sy. No.293 in Barkas is encroached?
(b) Whether it is also a fact that the above land has been sold by making it into plots; and
(c) if so, the action taken bythe Government?

**MINISTER FOR REVENUE (SRI DHARMANA PRASADA RAO):**

(a) Yes, sir.
(b) No, sir.
(c) The Government have filed several land grabbing cases against the encroachers.

శ్రీ టి. వెంకటరావు: అధ్యక్షా, ఒక అప్పుడు బార్కాస్ ప్రాంతాలలో కొన్ని వందల ఎకరాల భూమి ఉండేది. అధికారులు లంచగొండితనం, ఉదాసీనత, నిర్లక్ష్యం వల్ల కానీయండి గత 10 సంవత్సరాలలో పాలకుల పరిపాలనలో బార్కాస్ భూములు మొత్తం అన్యాక్రాంతం అయినాయి. ఇక్కడ ఆర్‌టిసి బస్ స్టాండు కట్టాలని ప్రభుత్వం దగ్గర ప్రొపోజల్ ఉండేది. అలాగే సర్వే నెం 266/1లో 200 ఎకరాల ప్రభుత్వ భూమి పోలీస్ డిపార్టుమెంటు కోసం ప్రభుత్వం కేటాయించిన సంఘటన కూడా వుంది. ఈ భూముల్లో ఒక్క 10 ఎకరాల భూమి కూడా మిగల లేదు. మొత్తం కూడా స్థానికులు, రౌడీషీటర్సు అధికారులతో కుమ్మక్కై పోయి భూమిని మొత్తం అన్యాక్రాంతం చేసిన సంఘటనలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో కబ్జా అయినా భూములు మొత్తం కూడా ప్రభుత్వం స్వాదీనం చేసుకొని ఏ లక్ష్యం కోసం అయితే ఆర్‌టిసి అలాగే పోలీస్ డిపార్టుమెంటు కోసం నిర్దేశించిన ఆ భూములు ఏవైతే ఉన్నాయో వాటిని మళ్లీ వెనక్కు తీసుకొని అలాగే నిజమైన లబ్దిదారులు ఎవరైనా వుంటే వాళ్లకు రెగ్యులరైజ్ చేసి వాళ్లకి పునరావాసం కల్పించే దానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ ప్రత్యేక సర్వే నెంబరులో 93 ఎకరాల 7 సెంట్ల భూమి ఉన్నది. సిఆర్‌పిఎఫ్‌కు 43 ఎకరాల 5 సెంట్లు గతంలో కేటాయించడం జరిగింది. మిగిలిన 50 ఎకరాలలో సుమారు 1614 మంది ఆక్రమణదారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 2003 సంవత్సరంలో ఒక జి.ఓ. విడుదల చేయడం జరిగింది. ఆ జి.ఓ. ప్రకారం రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం వుంది. ఆ జి.ఓ. పరిధిలో వచ్చినప్పుడు వారిని రెగ్యులరైజ్ చేసే కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంటుంది. అనర్హులైన వారు ఆక్యుపేషన్‌లో ఉంటే దాని మీద ఇప్పటికే ల్యాండ్ గ్రాబింగ్ కేసులు అన్ని రిజిస్టర్ చేయడం జరిగింది. చాలా కేసుల్లో ప్రభుత్వం విన్ చేసింది ఫర్దర్ యాక్షన్ చర్యలు తీసుకుంటుంది.

శ్రీ టి. వెంకట రావు: అద్యక్షా, బార్కాస్‌లో రెవెన్యూ, మున్సిపల్, విద్యుచ్ఛక్తి శాఖ అధికారులు ఈ ప్రభుత్వం భూమిని రెగ్యులర్ చేసిన సంఘటనలు ఉన్నాయి. ఈ భూములను రెగ్యులర్ చేసిన వాళ్ల మీద చర్యలు తీసుకుంటారా? అలాగే కేశవగిరి శ్మశాన వాటికిలో 4 ఎకరాల భూమి కబ్జా అయి వాటిలో కూడా నిర్మాణం జరిపారు, ఒక అబ్జక్షన్ ఆ ప్రాంతంలో ఆనుకొని శివగంగానగర్‌లో లక్ష్మణస్వామి దేవస్థానంకు చెందిన 6 1/2ఎకరాలు స్థానిక నాయకుల అండదండలతో కబ్జా చేయడం జరిగింది. ఈ ప్రభుత్వ భూమి కొన్ని వందల కోట్ల రూపాయల విలువ చేస్తుంది . దీని మీద గౌరవ మంత్రిగారు ధర్మాన ప్రసాదరావు , ఆయన ధర్మరాజు చాలా ఉదాసీనంగా ఉండడంవల్ల అధికారులు సత్వరమే యాక్షన్ తీసుకోవడం లేదు. కొంచెము వారు పవర్

ఉపయోగించి ఇలాంటి కబ్జాదారుల మీద కఠినమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి కబ్జాదారుల చర నుంచి విడిపించే దానికి సత్వర చర్యలు తీసుకొనవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

MR. SPEAKER: (Addressing Sri Akbaruddin Owaisi) Once you said that it is situated in your constituency, every body is coming to your rescue.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, nobody is coming to my rescue. The old city did not have any thing. The poor people have made their houses. Nobody raise any question about the development of the old city but now a question has been raised that the Government land has been encroached.

Through you, I would like to know from the Government that as to when this land was encroached, when was the issue brought to the notice of the Government? For more than fifty years the people have been staying there and they have link documents with them. Sir, Barkas is very famous for the barracks of Nizam's army. Every body knows it. I really fail to understand the need to raise this question now.

The Hon'ble Minister for Revenue says that there are cases pending. Can he give the details as to how many cases are pending? My learned friend, who raised this question, told that previously this land was given for bus stand and police. I really fail to understand as to how he came to this conclusion. A few days ago, we had a discussion on Charminar Bus Depot in which the Hon'ble Minister for Transport gave an answer that the Charminar Bus Depot would be shifted to Falaknuma. The land allocated to the Bus Depot was not in Barkas but it is in Jahanuma and that is already allocated. Again, the police are also allocated the land in Jahanuma but not in Barkas. I really fail to understand as to why the Hon'ble Member is getting it to the notice of the chair. It is totally wrong. Through you, I would like to request the Government to please drop this issue. The people are staying there for the last fifty years. Raising this question has created new complications. The old city does not have any thing, the old city do not have sports facility and no body raises any question about it. But the Members belonging to the ruling party raised the question about the houses made by the poor people, which is so unfortunate.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, వెంకటరావు అడిగినటువంటి ప్రశ్న బీద వాళ్లకు సంబంధించిన భూమి రెగ్యులరైజ్ చేస్తారా అంటే చేస్తాము ప్రభుత్వం తాలుకా కమిట్‌మెంటు, జి.ఒ. 515 ఫోర్సులో వున్నది. దానికి కట్టుబడి వున్నది. ఈ ప్రభుత్వం వాళ్లను మోటివేటు చేస్తున్నాము. వైడ్ పబ్లిసిటీ ఇచ్చినాము. వాళ్లు ముందుకు వస్తే చాలా ఉదారంగా పేద వారికి చేయాలనే అభిప్రాయం వున్నది. బీద వారికి ఇళ్లు ఇచ్చే కల్గించే కార్యక్రమం చేయాలనే భారీ ఎత్తున టేకప్ చేస్తున్నాము. ఉన్న వాళ్లను తొలగించేది ఉండదు. వాళ్లను మోటివేటు చేస్తున్నాము. గౌరవ సభ్యులను నేను కోరుతున్నాను, వాళ్లను కూడా మోటివేటు చేయమనండి. రెగ్యులరైజ్ చేసే కార్యక్రమం చేస్తాము. ఎవరైతే అనర్హులు ఉన్నారో వాళ్లను తొలగించడం జరుగుతుంది. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయ్యేటటువంటి అవకాశం వుండదు. వారిని ఎలా చేసేది ఉత్పన్నం కాదు. ఈ క్వొశ్చన్ కేవలం సర్వే నెం .293 వేశారు. అదర్ సర్వే నెంబర్సుకు సంబంధించి ఏదన్నా సమాచారం వుంటే వెంకటరావుగారు పంపితే తగిన చర్య తీసుకుంటాము.

ఉ.9.10

శ్రీ టి. వెంకటరావు: గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ క్రీడాస్థలాలపట్ల మాకు ఇంట్రెస్ట్‌లేదని అన్నారు. అది వాస్తవం కాదు. ఈ స్థలాన్ని కబ్జాచేసినవారు స్థానికంగా ఉండే నాయకులే. ఎవరు కబ్జాచేశారనేదానిపై నావద్ద స్పష్టమైన ఆధారాలు, సమాచారం ఉన్నది. పోలీస్‌స్టేషన్‌కోసం స్థలం ఎందుకు కేటాయించారు? చుట్టుప్రక్కల ఉండే వారి సౌకర్యంకోసం బస్ స్టేషన్ ఏర్పాటుచేయటానికై ఆర్.టి.సి. వారికి ఇచ్చిన స్థలాలను కబ్జాచేశారు. మాకు మైనారిటీస్‌పై పూర్తిస్థాయిలో ఆదరణ ఉన్నది.

వారిని కార్నర్‌చేయాలని, వారి సెంటిమెంట్స్ డ్యామేజ్ చేయాలని కాదు. ఫ్యాక్ట్స్ వెలుగులోకి రావాలి. ఎవరు కబ్జాచేశారనేది బయటకు రావాలి. ఎవరు నిజమైన బెనిఫిషరీస్ ఉన్నారో వారందరికీ నిజంగా భూములు రావాలి.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, the Government has the machinery. The revenue department officials are also there. I would like to know the reasons as to why did they close their eyes when the lands were getting encroached and constructions were going on in a large scale. And only when a full locality has formed, they opened their eyes. Speaker Sir, corruption is prevailing in the revenue department. If any action has to be taken, it has to be taken against those officers who are responsible for this and who remained blind spectators for all these activities in the entire city.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ ఎన్‌క్రోచ్‌మెంట్ 50 సంవత్సరాలనుండి ఉన్నాయి. నిజాంసర్కారు సైన్యంలో పనిచేసినవారు ఎక్కువమంది ఉన్నారు. ఈ ప్రదేశాలనన్నింటినీ నన్ను చూడమని, అర్హులైనవారిపట్ల పాజిటివ్‌గా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిగారు ఓరల్‌గా నాకు చెప్పటం జరిగింది. జి.ఓ.150 పరిధిలోకి వచ్చేవారిని రెగ్యులరైజ్‌చేయమని కలెక్టర్‌గారికి డైరెక్షన్స్ ఇవ్వటం జరిగింది. బీదవారు ఆక్రమించిన భూములకు సంబంధించి రెండు జి.ఓ.లు ఉన్నాయి. వాటి ప్రకారం చేస్తాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, కోట్ల రూపాయల విలువైన భూములగురించి ఈ ప్రభుత్వం పట్టించుకోవటంలేదు. ఒక్క మాట వినండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు వేరే ప్రశ్న వేయండి. ఈ ఇష్యూపైనే మాట్లాడాలి, వేరే ఇష్యూపైన మాట్లాడకూడదు. ఈ క్వశ్చన్ కేవలం బార్కాస్‌కు సంబంధించినది మాత్రమే. మీరు వేరే ఫామ్‌లో రండి. You cannot generalize every question. Please take your seat now.

## కర్మాగారాల కారణంగా జంటనగరాలలో కాలుష్యం

ప్రశ్న నెం.44(2206)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసి, ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకత్‌పురా), మహ్మద్ ముక్తాదఖాన్(కార్వాన్), సయ్యద్ అహ్మద్‌పాషా ఖాద్రి (చార్మినార్), మహ్మద్ మొజాంఖాన్ (ఆసిఫ్‌నగర్) – గౌరవనీయులైన అటవీ, పర్యావరణశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో ఫ్యాక్టరీలనుండి వచ్చే కాలుష్యం రోజురోజుకు పెరుగుతున్న విషయ వాస్తవమేనా?

ఆ) ఎక్కువగా కాలుష్యాన్ని విడుదలచేస్తూ ప్రజా ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నట్టి ఫ్యాక్టరీలను వేటినైనా ప్రభుత్వం గుర్తించిందా?

ఇ) కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**అటవీ, పర్యావరణశాఖామంత్రి (శ్రీ ఎస్. విజయరామరాజు):**

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణబోర్డు, కాలుష్యం విడుదలచేస్తున్న పరిశ్రమలను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ ఆదేశాలు పాటించని పెద్ద పరిశ్రమల విషయంలో మూసివేసే ఉత్తర్వులతో సహా ఆదేశాలు జారీచేస్తున్నది.

SRI AKBARUDDIN OWAISI : Speaker Sir, there are two types of pollution. One is the air pollution and the other is the ground pollution. Through you, I would like to know as to whether the answer given is for air pollution or ground pollution. Second thing Sir, in and around Hyderabad and in Hyderabad city, 67% is vehicular pollution and 30% is industrial pollution. We have industrial areas situate in Shadnagar, Kattedan, Patancheru and in Nacharam. The Hon'ble Minister in his answer to question 'a' has said 'no'. The Hon'ble Minister says, 'no sir' and the Hon'ble Chief Minister on 27th called for a meeting with the A.P.Pollution Control Board where in he has stated thus:

"Rajasekhara Reddy has asked the officials to constantly monitor the pollution levels in all major industrial areas specially around Hyderabad which have been emitting alarming,…. I repeat emitting alarming quantities of effluents."

The Chief Minister says that alarming quantities of effluents are being emitted and the Hon'ble Minister says no. I request the Hon'ble Minister to clarify on this.

Speaker Sir, as per the observations of the Supreme Court, the A.P.Pollution Control Board in its Report has identified 700 industries as Pollution emitting industries. 404 units are located in Ranga Reddy District, 334 in Medak, 124 in Nalgonda 72 in Hyderabad and 32 Units are operating in Mahabubnagar District. Is it right or not? I am mentioning about Ranga Reddy District, Medak, Mahabubnagar and Nalgonda because this entire area comes in and around Hyderabad City only. In total, 400 industries are identified as Pollution emitting industries by the A.P.Pollution Control Board. Through you, I would like to know from the Hon'ble Minister as to the action taken against the industries and also as to the quantum of wastage that is being produced in and around Hyderabad city by these industries. Also as to the quantum of industrial wastage being treated in and around Hyderabad.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ (మేడ్చల్): స్పీకర్ సర్, పొల్యూషన్‌పై హైదరాబాద్ మరియు సరౌండింగ్ ఏరియాస్‌లో రెండు విషయాల్లో ఇబ్బంది ఉన్నది. మిత్రులు అక్బరుద్దీన్‌గారు చెప్పినట్లు ఇండస్ట్రియల్ పొల్యూషన్ విపరీతంగా ఉన్నది. మా నియోజకవర్గ సరౌండింగ్ ఏరియాస్‌లో అయితే రాత్రి పది, పదకొండు గంటల తరువాత గాలిలోకి వదిలిపెట్టే రసాయనిక పదార్ధాల మూలంగా టోటల్‌గా ఆ ఏరియాస్ అంతటిలో చాలా స్మెల్‌రావటం, ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడటం కంటిన్యువస్‌గా జరుగుతున్న వ్యవహారం. ఎప్పుడైనా గొడవచేస్తే, లోకల్ రెసిస్టెన్స్ వస్తే నాలుగైదు రోజులు ఆపుతారు. తరువాత మరలా కంటిన్యూ అవుతుంది. హైదరాబాద్‌లో సౌండ్ పొల్యూషన్ విపరీతంగా పెరిగిపోతోంది. దానిపైన కూడా ప్రభుత్వం ఆలోచించాలి. ఆల్‌రెడీ సుప్రీంకోర్టుయొక్క ఆదేశాలు కూడా ఉన్నప్పటికీ ఇక్కడ మనం సరిగా రెస్పాండ్ కావటంలేదు. సౌండ్ పొల్యూషన్ విషయానికొస్తే వెహికిల్స్‌నుండి వచ్చే సౌండ్‌తోపాటు మందిరాలపైన పెట్టే మైక్స్‌వల్ల కూడా విపరీతంగా సౌండ్ వస్తోంది. దానివల్ల ఈ ప్రాబ్లమ్ ఇంకా ఎక్కువగా పెరిగిపోతోంది. దీనిపై ఏదైనా స్పెసిఫిక్‌గా యాక్షన్‌ప్లాన్ ప్రిపేర్‌చేశారా? హైదరాబాద్ సిటి సరౌండింగ్ ఏరియాస్‌లో ఈ పరిస్థితి రోజురోజుకు పెరిగిపోతోంది. దీనిపై స్పెసిఫిక్‌గా ఏదైనా ప్రోగ్రామ్ తీసుకోబోతున్నారా? ఏవైనా ఏరియాస్ ఐడెంటిఫై చేశారా? ఈ ముప్పును ఏవిధంగా తప్పించాలని ప్రభుత్వం భావిస్తోంది? దీనిపై సబ్‌కమిటి గతంలో ఉన్నది. దీనిని పరిశీలించి కార్యాచరణ ప్రణాళికను సిద్దంచేసి అమలుచేయాలి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: గత సమావేశాల్లో మీ ఆధ్వర్యంలోనే చర్చ జరిగింది. ఉదాహరణకు నా కాన్‌స్టిట్యుయెన్సీలోని అంబర్‌పేట ఏరియాలో ఇండస్ట్రీస్ ఉన్నాయి. అవి పూర్తి నివాస ప్రాంతాల మధ్యన ఉన్నాయి. వాటి కారణంగా గ్రౌండ్‌వాటర్ మొత్తం కలుషితమౌతోంది. ప్రభుత్వం తరపున మంచినీటి సరఫరా రెండు రోజులకు ఒకసారి వస్తోంది. బట్టలు ఉతుకటానికి, స్నానంచేయటానికి, చెట్లకు పోయటానికి ప్రజలు ఈ గ్రౌండ్‌వాటర్‌పైనే ఆధారపడి ఉన్నారు. గ్రౌండ్‌వాటర్ పూర్తిగా కలర్ మారిపోయింది. దీనివల్ల వెంట్రుకలు ఊడిపోతున్నాయి, ప్రజల ఆర్యోగ్యాలు పాడవుతున్నాయి. మంత్రిగారు హామీ ఇచ్చారు.

నివాస ప్రాంతాల్లో ఉండే ఇండస్ట్రీస్‌ను తరలించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాలి. ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్, సౌండ్ పొల్యూషన్ అని మూడు రకాలు ఉన్నాయి. ప్రభుత్వానికి తెలుసు. దీనిపై సుప్రీంకోర్టు ఇన్‌వాల్వ్ కావలసి వచ్చింది. ప్రభుత్వం ప్రోయాక్టివ్‌గా చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాలి.

ఉ.9.20

శ్రీ ఎం ఎ గఫూర్ (కర్నూలు)ః అధ్యక్షా, హైదరాబాదు చుట్టుపక్కల వున్న ఇండస్ట్రీస్‌లో పొల్యూషన్ ఏవిధంగా వుందో మంత్రి గారు ఒకసారి ఎన్ హెచ్-7లోని కర్నూలు జాతీయ రహదారి వెంట పోతే తెలుస్తుంది. ఆ దారిలో ఒక చెరువు వుంటుంది. అందులో మొత్తం పొల్యూట్ అయిన వాటర్ అక్యూమ్‌లేట్ అయి భయంకరమైన వాసన వస్తుంటుంది. దాని చుట్టుపక్కల వున్న బోర్లలో నుండి వచ్చే నీరు అక్కడి వారు తాగుతుంటారు. అదేవిధంగా పటాన్‌చెరు ఏరియాలో కూడా మొత్తం వాటర్ పొల్యూట్ అయిపోయి త్రాగేందుకు మంచినీళ్లు కూడా దొరికే పరిస్థితి లేదు.ఈ విధంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమల మీద ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు? పరిశ్రమల వారు ఆ పరిశ్రమల వల్ల విడుదలయ్యే కాలుష్యం యొక్క పర్సెంటేజ్‌ను బట్టి అవసరమైన ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నెలకొల్పాలి. కాని డబ్బు ఖర్చవుతుందన్న భావనతో లాభాపేక్ష వల్ల పరిశ్రమల యజమానులు ఆ విధంగా ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నెలకొల్పడం లేదు. మా కర్నూలు పక్కనే ఒక కెమికల్ ఇండస్ట్రీ వుంది. ఆ పరిశ్రమ విడుదల చేసే కాలుష్యం వల్ల ఐదారు గ్రామాలలో మొత్తం నీరు పాడైపోయి చేపలు, జంతువులు చనిపోతున్నాయి. చివరికి మనుషులు పీల్చే గాలి కూడా పొల్యూట్ అయిపోయింది. ఇలాంటి పరిశ్రమల నుండి కాలుష్యం రాకుండా కాలుష్య నియంత్రణ బోర్డు వారువారంతట వారే చర్యలు తీసుకుంటారా లేక ఫిర్యాదులు వస్తేనే చర్యలు తీసుకుంటారా అన్నది మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్)ః అధ్యక్షా, ఇండస్ట్రియల్ పొల్యూషన్ తో పాటు జంటనగరాలలో రోజురోజుకూ వేలాదిగా పెరిగిపోతున్న వాహనాలు వెదజల్లే కాలుష్యం కూడా పెరిగిపోతున్నది. దీనిని కంట్రోల్ చేయడానికి గత ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అమలు చేసి చెట్లను పెంచడం ద్వారా గ్రీనరీని అభివృద్ధి చేసి కొంతవరకు కంట్రోల్ చేయడం జరిగింది. అదేవిధంగాఈ ప్రభుత్వం కూడా దానిని కంట్రోల్ చేయడానికి సమగ్రమైన ప్లాన్‌ను అమలు చేస్తుందా అని అడుగుతున్నాను.

SYED AHMED PASHA QUADRI ః

جناب سید احمد پاشاہ قادری - پولیوشن کے مسئلہ کو حکومت کے علم میں لانے کیلئے گذشتہ بجٹ کے دوران میں پولیوشن کے مسئلہ کو زیرو اوور میں اٹھایا تھا - لیکن آج تک میرے سوال کا جواب نہیں آیا - پولیوشن کنٹرول بورڈ سے جب میں جواب کے بارے میں استفسار کیا تو وہاں کے عہدیداروں نے کہا کہ ہمارے پاس آپکا مسئلہ نہیں آیا اسلئے ہم اُس کا جولب نہیں دیئے - شہر حیدرآباد خاص کر اولڈ سٹی میں بہادر پورہ' شاستری پورم' چندرائن گٹہ اور ہاشم آباد وغیرہ میں کئی فیکٹریاں ہیں ان فیکٹریوں کی وجہ سے لوگوں کے گھروں کے برتنوں میں کالی تکلی گر رہی ہے ' جس کی وجہ سے لوگ بیمار ہو رہے ہیں - یہ ایک حساس مسئلہ بنا ہوا ہے - اس تعلق سے میں نے کئی مرتبہ تحریری نمائندگی پولیوشن کنٹرول بورڈ کو دی ہے لیکن اس پر کوئی کارروائی نہیں کی گئی - میں حکومت سے مطالبہ کرتاہوں کہ پرانے شہر میں جو فیکٹریز ہیں اُن کو جلد سے جلد بند کروا دیا جائے تاکہ لوگوں کو اس مسئلہ سے راحت ملے -

---

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, చాలామంది గౌరవసభ్యులు ప్రశ్న అడిగారు. వారికి మనవిచేసేదేమంటే ఇది కేవలం హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో వాతావరణ కాలుష్యానికి సంబంధించిన ప్రశ్న అయితే కొందరు గౌ.సభ్యులు ఇతర జిల్లాలకు సంబంధించిన సమాచారం కూడా అడిగారు. వాటికి సంబంధించిన సమాచారం తెప్పించి గౌరవ సభ్యులకు అందించడం జరుగుతుంది. ముఖ్యంగా గౌ.సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు ఇది ఏర్ పొల్యూషనా లేక వాటర్ పొల్యూషనా అని అడిగారు. It relates to both air and water pollution. ముఖ్యంగా నేను మనవి చేసేదేమంటే హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో 231 కాలుష్య రహిత పరిశ్రమలుంటే వాటిలో 144 మాత్రమే పని చేస్తున్నాయి. మిగతా 87 పని చేయడం లేదు. వీటికి సంబంధించి రెడ్ కేటగిరీకింద 47, అలాగే ఆరంజ్ కేటగిరీ కింద 23 యూనిట్స్ వున్నాయి. వీటిని మాత్రమే కాలుష్య నియంత్రణ బోర్డు పరిశీలించి అనుమతి ఇస్తుంది. మిగతా వాటిని పరిశీలనచేయవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్ గారు రంగారెడ్డి జిల్లాకు సంబంధించి సౌండ్ పొల్యూషన్ గురించి మనవి చేశారు. అధ్యక్షా, ఈ సభలో సాక్షాత్తూ తమరే అధ్యక్షులుగా వున్నారు. నేను పర్యావరణ శాఖ మంత్రి గా వున్నాను. ఇంకా గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా వున్నారు. అయినా మన శాసనసభలో విపరీతమైన శబ్ద కాలుష్యం వస్తుంది. దీనిని మనమే నియంత్రించలేకపోతున్నాము............

(తెలుగుదేశం సభ్యుల నుంచి అభ్యంతరాలు)

శ్రీ ఎస్. విజయరామరాజు: ఆ మాత్రం కూడా అర్థం చేసుకోలేరా? దీనికి కూడా అభ్యంతరాలేనా?
గౌరవ సభ్యులు ఖాద్రి గారు ఉర్దూలో మాట్లాడడం జరిగింది. వారు బహదూర్‌పురాలోని రామనాధ్ ఓంకార్‌మల్ స్టీల్ రీరోలింగ్ మిల్లు గురించి అడిగారు. వారు కోరినట్లు దానిని ఆరు నెలలలోపల మహబూబ్‌నగర్ జిల్లాలోని కొత్తూరు మండలానికి తరలించడానికి ఆదేశాలివ్వడం జరిగింది. అదేవిధంగా ఈ కాలుష్య నియంత్రణ అనేది ప్రతిఒక్కరికి సంబంధించిన విషయం. దీనిలో వీలైనంతవరకు అందరూ కృషి చెయ్యవలసిన అవసరముంది. కాలుష్య పరిశ్రమలకు సంబంధించి స్పెసిఫిక్ కంప్లెయింట్స్ ఇచ్చినట్లయితే వాటిని మూసివేయడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, through you I would like to know as to the action taken against the pollution emitting industries. With regard to Noor Mohammed. Kunta and Kattedan Industrial area, in the year 1975 - 1976, these industries were established under 500 sheds situate in 250 acres of land. In the end of 1980, sheds were located. In the year 1999, the Hon'ble High Court gave an Order for closing down the Units. It is also mentioned that if they want to continue these sheds and these factories, they should abide by some rules and regulations. Consultation fee was also given.

But no sum was paid to EPTRI. On 19-10-2004, the Supreme Court has appointed a team headed by Sri G.Tyagarajan and the said team has pulled up the A.P.Pollution Control Board for having no control over the waste once it is recycled, specially in Noor Mohammed Kunta. Among 500 industries, only 90 industries are having clearance certificates. I would like to know as to whether there is any law or rules or regulations for the establishment of industries in the residential areas in Hyderabad city. There are so many factories which are running rice mills and oil mills in my constituency. At Chandrayanagutta Cross Roads, one Swastik Oil Mill is running. So many rice mills and oil mills are running in the old city. Will the Government take any action to close down the units which are established in the thickly populated residential areas.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌: స్పీకర్ గారూ, అనేక సందర్భాలలో ఈ సభలో ఏదైనా జరిగినప్పుడు తమరు సలహాలిస్తుంటారు, మందలిస్తుంటారు. మేము అడిగిన క్వశ్చన్ ఏమిటండీ? మంత్రి గారు ఏమి జవాబు చెబుతున్నారండీ? మేము సౌండ్ పొల్యూషన్ గురించి అడిగితే ఈ సభలోనే సౌండ్ పొల్యూషన్ వుంటే మనం కంట్రోల్ చేయలేకపోతున్నాము. ఔట్‌సైడ్ పొల్యూషన్‌ను ఏ విధంగా కంట్రోల్ చేస్తామనే మాట చెబుతున్నారు. You have to pull this kind of answer sir. మేమడిగిన క్వశ్చన్‌కు తగిన సమాధానంతో మంత్రి గారు ప్రిపేర్డ్‌గా లేకపోతే జవాబు లేదని చెప్పాలి.

MR. SPEAKER: But he also made a point to treat it as a wit.

SRI T.DEVENDER GOUD: Speaker Sir, sound pollution in Hyderabad city is a major problem. అటువంటి మేజర్ ప్రాబ్లం మీద జవాబు లేకపోతే లేదని చెప్పండి. లేకపోతే దీనిని మేము ఏమీ చేయలేకపోతున్నామని చెప్పండి.అంతే కాని హౌస్‌లో జరిగే సౌండ్ పొల్యూషన్‌ను స్పీకర్ గారే ఏమీ చేయలేకపోతున్నారు బయట పొల్యూషన్‌ను మేము ఏ విధంగా కంట్రోల్ చేస్తాము అంటే మీరు మంత్రులుగా చెప్పవలసిన మాటేనా అది? అంటేమంత్రులు అంత హెల్ప్‌లెస్‌గా,అంత ఇర్రెస్పాన్సిబుల్‌గా వున్నట్లయితే మీరు మంత్రులుగా వుండడమెందుకు, మీ మంత్రి వర్గం ఎందుకు?

MR.SPEAKER: We are talking about industrial pollution.

ఉ.9.30

శ్రీ ఎస్. విజయరామ రాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. ఎందుకంటే we are talking about industrial pollution.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, శ్రీ టి. దేవేందర్ గౌడ్ గారు కూడా మంత్రిగా పనిచేశారు. క్వశ్చన్ ఏమిటంటే, సౌండ్ పొల్యూషన్ గురించి. సౌండ్ పొల్యూషన్ గురించి ప్రిపేర్ కాలేదని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. దయచేసి వారు కంట్రోల్‌గా మాట్లాడాలని మీ ద్వారా కోరుతున్నాను. This is a question not relating to sound pollution. He does not need to answer this.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మంత్రి గారిని రిప్లై ఇవ్వనివ్వండి. I have callled the Minister . Let him react. Let him reply to your query.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ ఎస్. విజయరామ రాజు: గడచిన రెండు సంవత్సరాలలో సిటీలో దాదాపు 12 ఇండస్ట్రీస్‌ని మూసివేతకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గౌరవసభ్యులు ఏదైతే చెప్పారో ......

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: Take your seats. మినిస్టర్ గారిని చెప్పనివ్వండి.

శ్రీ ఎస్. విజయరామ రాజు: అధ్యక్షా, చాంద్రాయణ గుట్ట పరిశ్రమ నుండి వచ్చే వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు మల్టీ సైక్లోన్ సిస్టమ్ నెలకొల్పారు. ఈ పరిశ్రమ గత సంవత్సరం నుండి సరిగ్గా నడవడం లేదు. It is often closing. అయినసరే దీని మూసివేతకు మరొకసారి ఈ విషయమై మేము ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: One Minute, please take your seats. I will come to you. Please take your seats. Let me set the records straight. The question relates to industrial pollution. During the course of the reply, I have allowed beyond the Member. Some of the Members have gone beyond the sphere not only limiting it to Hyderabad and Secunderabad. Since the question is of utmost importance, I allowed it. The Minister, during the course of his reply has tried his best to answer to the queries relating to the main question. During the course of his reply, the Minister has said that there is a noise pollution here. Yes, he has mentioned it. Now, in the Assembly also, at times, we have to take a little bit of wit and humour. You have to see in that aspect. That was his intention. I would have appreciated if you have also taken it in that line. It is not meant to disrespect any Member. During the course of his reply, the Hon'ble Minister has said so. But that could be treated as a wit and humour. You cannot all the time have seriousness. You have to see from that angle. He only wanted to appreciate that. Nothing more than that. That is how I request you to take it. There is no need to feel so agitated about it.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌లో చాలా క్వశ్చన్స్ వస్తాయి. రిలేటెడ్‌గా అడుగుతుంటాము. కొన్ని అన్ రిలేటెడ్‌గా కూడా అడుగుతుంటాము. టైం లోపల మినిస్టర్స్ అనే వాళ్లు ... in case specificగా ఉంటే ఫరవా లేదు. స్పెసిఫిక్‌గా మా దగ్గర లేదు, మీరు సౌండ్ పొల్యూషన్ గురించి అడిగారు కాబట్టి మా దగ్గర సమాచారం లేదు కాబట్టి తెప్పించుకుంటామనవచ్చు లేదంటే ఇంకొక రకంగా ఉంటే ఏదైనా చెప్పుకోవచ్చు. మీరు అన్నట్లు ఏదైనా హాస్యాస్పదంగా ఉంటే ఏదైనా ఒక వర్డ్ చెప్పవచ్చు. మేము అడుగినటువంటి క్వశ్చన్‌ను అండర్‌మైన్ చేసారని మేము అబ్జక్షన్ చేసాము. సి.యం గారు చెప్పిన విషయం మంత్రి గారు చెప్పి ఉంటే మాకు అభ్యంతరం ఉండేది కాదు. అసలు ఆయనే వాళ్ల మంత్రులకు ఈ విధంగా కాదని చెప్పుకునేది వదిలిపెట్టి మమ్మల్ని మందలించడం ఏమిటి? మీరు ఏమి అడుగుతున్నారు, నువ్వు కూడా మంత్రి పదవి చేసావు అంటున్నారు. అసలు ఇరెస్పాన్సిబుల్ మినిస్టర్స్‌ని పెట్టుకొని ఆయన సఫర్ అవుతూ ....

(మైక్ కట్ చేసారు)

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు మాట్లాడిన ఇరెస్పాన్సిబుల్ మినిస్టర్స్‌ను అనే మాటను దయచేసి తొలగించమని కోరుతున్నాను. ఆయనకు మైక్ ఇస్తే ఏమి మాట్లాడుతున్నారో తెలియకుండా మాట్లాడేది ఆయనా, మేమా అనే విషయం ఇప్పుడు అర్థమవుతుంది. నేను చెప్పిందేమిటంటే, ఆయన మంత్రిగా పనిచేశాడు ఇంతకుముందు, ఆ మాటంటే తప్పా? ఆయన మంత్రిగా పనిచేసిన విషయం ఏమైనా అవాస్తవమా? నేనేమైనా డెరగేటరీ రిమార్క్స్ పాస్ చేసానా? మంత్రిగా పనిచేశారు, ఆయన అడుగుతున్న సప్లిమెంటరీ దీనికి రిలవెంట్ కాదు, ఇది ఇండస్ట్రియల్ పొల్యూషన్‌కి సంబంధించిన విషయం. ఆయనేమో సౌండ్ పొల్యూషన్ గురించి అడుగుతున్నారు, దానికి మినిస్టర్ గారు జవాబు చెప్పవలసిన పని లేదని నేను

as a Leader of the House, నేను ఇంటర్వీన్ అయ్యి ప్రొసీజర్ డీవియేట్ అవుతుందని, ప్రొసీజర్‌ని చక్కదిద్దే ప్రయత్నం నేను చేస్తుంటే దానికి ఇర్రెస్పాన్సిబుల్ మినిస్టర్స్‌ని పెట్టుకొని అని ... ఆయన మంత్రిగా ఉన్నప్పుడు ఏ విధంగా బిహేవ్ చేసాడో అదే విధంగా అవతల వాళ్లు కూడా బిహేవ్ చేస్తారనుకోవడం తప్పు. వాళ్లు మంత్రిగా ఉన్నప్పుడు ఏ విధంగా బిహేవ్ చేసారో మేమందరం చూసాము. వాళ్లు ఆ విధంగా బిహేవ్ చేసారు కాబట్టే మేము అక్కడ నుండి ఇక్కడికి వచ్చాము, వాళ్లు ఇక్కడి నుండి అక్కడికి వెళ్లారు. కనీసం ఇప్పటికైనా వాళ్లు గమనించుకోవాలని సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

(అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI: My question has not been answered.

MR. SPEAKER: In residential areas, some factories have come up. Minister for Forests, will you take any steps to remove such industries from the residential areas. That was the question.

SRI S.VIJAYARAMA RAJU: Definitely, we will examine and we will take suitable action.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, through you I would like to state that it is a lengthy subject. We have only discussed about the air pollution. We have not yet discussed about ground and water pollution. I have so much of material with me. But we are running short of time. Through you, I request the Hon'ble Minister to please call for a meeting with all the city MLAs so that we can discuss and a decision could be taken.

MR.SPEAKER: That is a good suggestion.

SRI S.VIJAYARAMA RAJU: Definitely, we will call for the meeting.

MR.SPEAKER:Q.No.45(1949) has been postponed at the request of the member. Now The Q.No. 46(2030) Minister for Irrigation.......

## నాగార్జున సాగర్ ఆనకట్ట కాలువల పనులు

ప్రశ్న నెం.46(2030)

Sri Devineni Uma Maheswara Rao (Nandigama) and Sri N.Amaranatha Reddy (Punganur) - Will the Hon'ble Minister for Major Irrigation be pleased to state:

a) The time by which the construction works of Nagarjunasagar Dam Canals will be completed;
b) The amount of expenditure incurred under AIBP for the construction of those canals; and
c) The estimated amount of expenditure for the construction of those canals and the number of acres of land to which water is being supplied?

**MINISTER FOR MAJOR IRRIGATION (SRI PONNALA LAXMAIAH):**

a) AIBP works were completed by 12/2004 and completion report was submitted to the Government.
b) Expenditure incurred under AIBP under NSP is Rs.84.25 crore against sanctioned amount of Rs.85.50 crore.
c) Estimated amount for construction of canals under AIBP for IP creation of 69,050 acre is Rs.36.37 crore. The IP created so far under AIBP is 61,263 acres out of which water is released to an extent of 50,000 acres.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద 22 లక్షల ఎకరాలలో, ఓకిష్ణా ,గుంటూరు, ప్రకాశం, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సంబంధించిన ప్రాజెక్టు ఇది. దీంట్లో లెఫ్ట్ కె నాల్ డిజైన్ డిస్చార్జ్‌కి పదకొండు వేల క్యూసెక్కులు రాకపోవడం వల్ల ఈ సంవత్సరం జోన్ 2, జోన్ 3 రైతాంగం ఒక పంటకు కూడా నీళ్లు అందని పరిస్థితి ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని మంత్రి గారు ఈ సంవత్సరం బడ్జెట్‌లో రిపేర్స్ కోసం డబ్బు కేటాయిస్తామన్నారు? అదే విధంగా ప్రపంచ బ్యాంకు నుండి కూడా ఈ కాలువలను ఆధునీకీకరించడానికి ఏమైనా నిధులు సేకరిస్తున్నారా? ప్రతిపాదనలు సిద్ధం చేసారా? ఎప్పటి లాగా ఈ వరల్డ్ బ్యాంకు నిధులు వస్తాయి. నిధులు వచ్చేలోపల ఏదైతే మెయిన్ కెనాల్‌లో ఈ సంవత్సరం 82వ కి.మి దగ్గర మెయిన్ కెనాల్‌కి రీచ్ అవ్వడం వల్ల ఆలేరు రిజర్వాయర్‌కి నీళ్లు రాక, జోన్ 2, జోన్ 2 ఖమ్మం, కృష్ణా, జోన్ 3, ఒంగోలు ఈ మూడు జిల్లాల ద్వారా చివర ఆయకట్టు ప్రాంతాలలో పది లక్షల ఎకరాల పంట ఎండిపోయింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఎంత కేటాయిస్తున్నారని మంత్రి గారిని అడుగుతున్నాను. చాలా స్పష్టంగా ఏపిఆర్‌పి, ఏఐబిపి కాకుండా బడ్జెట్‌లో ...

ఉ.10.30

నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద కాలువలు త్రవ్వి 50 సంవత్సరాలు కూడా కావడం లేదు. యుటిలు, స్ట్రక్చర్స్ లీకేజెస్ అవుతున్నాయి. బండ్లు పగిలిపోతున్నాయి. మెయిన్ కాలువ నుండి పెద్ద పెద్ద బొల్డర్సు ఉండి కాలువల్లో డిజైన్ డిశ్చార్జి ఆపలేదు. 21 మెయిన్ బ్రాంచ్ కెనాల్, 16, 17 నందిగామ బ్రాంచి కెనాల్, నూజివీడు బ్రాంచ్ కెనాల్, బోనకల్ బ్రాంచ్‌కెనాల్, ఒంగోలు పరిధిలో చాలా ప్రాంతాలలో గత మూడు నెలలుగా అడుగుతున్నా ఒక్క తడికి కూడా నీళ్లు ఇవ్వలేదు. నీళ్లు ఉండి కూడా కన్నీళ్లు. శ్రీశైలం రిజర్వాయర్‌కు ఈ సంవత్సరం 515 టిఎమ్‌సి నీరు వచ్చినప్పటికి ఒక్క పంటకు కూడా నీళ్లు తెచ్చుకోలేదు. కాబట్టి దయచేసి మా పంటలకు నీళ్లు ఇస్తారా? లేక నష్టపరిహారం ఇస్తారా? ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు.100 కోట్లు లేక రు.200 కోట్లు పెడతారా? మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఎఐబిపి కి సంబంధించి ప్రశ్న వేశారు. 1998-99లో మొదలు అయింది. ఫిబ్రవరి 2000 వరకు రు.85 కోట్లలో రు.38.84 కోట్లు ఖర్చు పెట్టారు. ఫిబ్రవరి 2002లో ఫాస్ట్ ట్రాక్ క్రింద తీసుకొని రు.54 కోట్లు ఖర్చు పెట్టవలసి ఉంది. అయినప్పటికి డిసెంబర్ వరకు కేవలం ఆరు సవంత్సరాలలో రు.84.25 కోట్లు ఖర్చు పెట్టారు. ఇంకా రు.10.6 కోట్లు ఖర్చు పెట్టవలసి ఉండగా ఎఐబిపి స్టేట్ ప్లాన్‌లో చేయాలని నిర్ణయించారు. దీనిలో రు.10.6 కోట్లకు balance works for I.P. creation 7786 crores. Land Acquisition Rs.3.2.crores. Balance works on L.I. Schemes under NSRC Rs.70 lakhs. Balance works for supplementation and all that is Rs.2.7 crores. టోటల్ రు.10.6 కోట్లు ఖర్చు పెట్టవలసి ఉంది. ఇది బ్యాలెన్స్ వర్క్ ప్లాన్‌లో తీసుకోవడానికి నిర్ణయించాము. ల్యాండ్ అక్విజిషన్ వల్ల మిగతా పని చేయడం లేదు. గౌరవ సభ్యులు ఇమ్మీడియెట్ రిపెయిర్స్ గురించి అడుగుతున్నారు. వెంటనే రు.63 కోట్లతో 167 పనులు , కాలువల నీటి సరఫరా ఆగిన తరువాత వచ్చే పంట కాలానికి మధ్య ఈ పనులు చేపట్టాలని నిర్ణయించాము. ఇందులో ఎన్ఎస్ఆర్‌సి లింగం గుట్లలో 46 పనులు, ఎన్ఎస్ఆర్‌సి ఒంగోలులో 36 పనులు, ఎన్ఎస్ఆర్‌సి మిర్యాలగూడలో 38 పనులు, లెఫ్ట్ కెనాల్ టేకులపల్లిలో 48 పనులు మొత్తం 167 పనులు మొదలవుతాయి. ప్రతిపాదనలు చేయడం జరిగింది.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు: వరల్డ్ బ్యాంక్ ప్రతిపాదనలున్నాయా? అని అడిగాను. ముఖ్యమంత్రిగారు నిన్న ఖమ్మంలో మాట్లాడుతూ వరల్డ్ బ్యాంక్ నిధులతో రు.3 వేల కోట్లు ఖర్చు పెట్టి కాలువలు ఆధునీకరిస్తామని అన్నారు. దాని గురించి సమాధానం చెప్పడం లేదు. మెయిన్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ 2 కి.మీ. అప్రోచ్ ఛానెల్ రాళ్లతో డిజైన్ డిశ్చార్జి రావడం లేదు. ఈ సంవత్సరం మూడవ జోన్‌లో కృష్ణా, ఖమ్మం, ఒంగోలు జిల్లాలలో పది లక్షల ఎకరాలు పంట ఎండిపోయింది. కళ్లముందు

ఎండిపోయింది. బడ్జెట్‌లో మంత్రిగారు రు.100 కోట్లు ఇస్తామని చెప్పకుండా ఎపిఆర్‌పి అని ఏదో చెబుతున్నారు. ఇది ఐదు జిల్లాలలో 70 మంది ఎమ్ఎల్ఎలకు సంబంధించిన ప్రశ్న. ఈ సంవత్సరం బడ్జెట్‌లో నిధులు ఇవ్వాలని స్పష్టంగా అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః పది లక్షల ఎకరాలలో పంట ఎండిపోయిందని అంటున్నారు. అది వారి విజ్ఞతకు వదలి వేస్తున్నాను. I do not want to go into politics. గౌరవ ముఖ్యమంత్రిగారు, నేను పత్రికా ముఖంగా చెప్పడం జరిగింది. ఈ కాలువల మోడరనైజేషన్ చేపడితే నీటిని సద్వినియోగం చేసుకోవడానికి , టెయిల్యాండ్ ఏరియాకు పూర్తి సహకారం అందించడానికి నీళ్ల లభ్యత పొందే విధంగా చేయడానికి ప్రభుత్వం తనంత తానుగా ఈ ఆలోచన చేసి , ప్రపంచ బ్యాంకు ద్వారా ఈ పనులు చేపట్టాలని నిర్ణయం చేసి దానికనుగుణంగా ప్రాథమిక రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి మొన్ననే పంపడం జరిగింది. దానికనుగుణంగా సుమారు రు.3 వేల కోట్లతో ఈ పనులు ప్రారంభించాలని తలపెడుతున్నారు. రు.100 కోట్లు కేటాయించాలని అంటున్నారు. మేము ఇప్పుడు ఎపిఆర్‌పి క్రింద అత్యవసర పనులకు స్ట్రెంగ్తెన్ విషయాలలో గౌరవ సభ్యులు చెప్పినట్లుగా 2 కి.మీ. అప్రోచ్ ఛానెల్ బాగలేదన్నారు. ఈ సంవత్సరం నాలుగైదు నెలల్లో రు.63 కోట్లతో పనులు చేపడుతున్నారు. గత ఆరేడు సంవత్సరాల నుండి రు.85 కోట్లతో పనులు మాత్రమే జరిగాయి. అటువంటి నేపథ్యంలో మూడు లేక నాలుగు నెలల్లో రు.63 కోట్ల పనులు, రు.3 వేల కోట్లతో ఆధునీకరణ కార్యక్రమాలను శాశ్వత ప్రాతిపదికన చేపట్టే సందర్భంలో గౌరవ సభ్యులు ఈ విధంగా మాట్లాడడం బాగాలేదు. అర్థం చేసుకోవాలని వారిని కోరుతున్నాను.

MR.SPEAKER: Question No.47(2012 )has been postponed at the request of the Member.

## 3% వడ్డీకి రైతులకు రుణాలను అందజేయుట

ప్రశ్న నెం.48(2155)

సర్వశ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం), టి.జయప్రకాశ్ (తెర్లాం), ఎ.ఎస్. మనోహర్(చిత్తూరు), సి. హెచ్.బాబు రమేష్ (రంపచోడవరం) - గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. రైతులకు 3 శాతం వడ్డీతో రుణాలను సమకూర్చే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ. అయితే, ఆ వివరాలు ఏమిటి?

**సహకార శాఖామాత్యులు (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ)ః**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, కోపరేటివ్ మినిస్టరుగారు ఎప్పుడూ కూడా ఆన్సర్ స్ట్రెయిట్‌గా ఇవ్వలేదు. ఎన్నికల ముందు రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత కూడా రైతుల కోసం కరెక్ట్‌గా మాట్లాడకపోతే ఎలా? వ్యవసాయ రంగానికి ఇచ్చే రుణాలపై వడ్డీలు 6 శాతం సబ్సిడీ ఇచ్చి 3 శాతానికి ఈ లోన్సు ఇస్తామని ఎన్నికల ప్రణాళికలో పెట్టడం జరిగింది. అధికారంలోకి వస్తే మహిళలకు, రైతులకు 3 శాతం వడ్డీకి రుణాలు ఇస్తామని చెప్పడం దానికి ఇందిరమ్మ వడ్డీ రేట్లని ఒక ముద్దు పేరు పెట్టారు. గత సంవత్సరం రు.11,205 కోట్లతో రుణాలు ఇస్తామని ఒక

లక్ష్యంగా పెట్టుకొని కేవలం ఇప్పటికి రు.9255 కోట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇప్పుడు ఇస్తామన్న రాయితీ సబ్సిడీ ఆరు శాతం , రు.9,255 కోట్లకు ఇచ్చారనేది తప్పుడు లెక్కలు. దానిని మేము కన్‌ఫర్మ్ చేస్తున్నాము. 3 శాతానికి ఇచ్చారా? ఎంతమందికి ఇచ్చారనేది చెప్పాలని కోరుతున్నాము.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః అయ్యన్నపాత్రుడు మంత్రిగా చేశారు. స్ట్రెయిట్‌గా ఆన్సర్ లేదంటే ఎలా? రైతులకు 3 శాతం వడ్డీతో రుణాలను సమకూర్చే ప్రతిపాదన ఏదైనా ఉందా? అంటే లేదండీ. అయితే, ఆ వివరాలు ఏమిటి? అంటే ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని సమాధానం ఇచ్చాను. అంతకంటే ఏమి చెబుతారు? నాకు అర్థం కావడం లేదు. కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రణాళికలో 6 శాతం ఇంట్రస్ట్ రిబేటు ఇస్తామని అన్నారు. ఎన్నికల ప్రణాళికలో పెట్టిన దానికి ఇంతకు ముందు వాళ్ల ప్రభుత్వంలో ఉండగా 12 శాతం బారోయర్‌కు ఉండేది. 1/ 2 శాతం ఆప్కాబ్, 1 /2 శాతం డిసిసిబి తగ్గించుకొని , 6 శాతం ఇంట్రస్టు రిబేటు ఇచ్చి, కరెంటు లోన్సు మీద 5 శాతం రిబేటు నెట్ ఇంట్రస్టుకు ఈ రాష్ట్రంలో రైతులకు లోన్సు ఇస్తున్నారు. ఇది ఎప్పుడూ కూడా భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇచ్చిన పరిస్థితి కాదు.

ఉ.9.50

అధ్యక్షా, ఎన్నికల ప్రణాళికలో ఏదైతే పెట్టామో, ఆరు శాతం ఇంట్రస్ట్ రిబేటు రైతులకు ఇస్తామని, దానిని అధికారంలోకి రాగానే ఇంప్లిమెంట్ చేశాము. కావాలంటే మా ఎన్నికల ప్రణాళికను ఒకసారి పంపిస్తాము, అయ్యన్నపాత్రుడి గారిని చూసుకోమనండి. ఏదో కాగితం చూపిస్తే ఎట్లా?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఈ రోజున రాష్ట్రములో ఎప్పుడూ లేని విధంగా తొమ్మిది వేల కోట్ల రూపాయల పైన యస్‌యల్‌బిసి., ద్వారా రైతులకు రుణాలుగా ఇచ్చిన పరిస్థితి వుంది. కొత్త రైతులు ఎనిమిది లక్షల మంది వరకూ రుణాలు ఇచ్చాము. సహకార రంగము గురించి వారు మాట్లాడే దానికి హక్కు లేదు. దానిని ఈ స్థాయికి దిగజార్చి ఇంకా దాని మీద మొసలి కన్నీరు కారుస్తామంటే మేము చేయగలిగింది లేదు. సూటిగా ప్రశ్నను అడిగితే, సూటిగానే సమాధానం చెప్పే పరిస్థితి వుంది. ఆరు శాతం ఇంట్రస్ట్ రిబేటు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ వారు ఎన్నికల ప్రణాళికలో చెప్పిన దానికి కట్టుబడి ఇస్తాము.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు ః అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో ఈ ప్రశ్నకు సంబంధించి వాస్తవాలు ఏమీ చెప్పలేదు. సూటిగా అడగమన్నారు, సూటిగానే అడుగుతున్నాము. ఎన్నికల ప్రణాళికలో మూడు శాతం వడ్డీకి ఇస్తామని చెప్పారు. మీరు ఇచ్చారా? ఎంతమందికి ఇచ్చారు? గత సంవత్సరము మీరు తొమ్మిది వేల రెండు వందల యాభై అయిదు కోట్ల రూపాయలను రుణాలుగా ఇచ్చామని అన్నారు. ఈ మొత్తానికి మీరు ఇవ్వవలసిన సబ్సిడీ ఆరువందల డెబ్బయి రెండు కోట్ల రూపాయలు మీరు ఇవ్వాలి. కాని మీరు బడ్జెట్‌లో పెట్టింది అరవై అయిదు కోట్ల రూపాయలు మాత్రమే. ఇది ఎక్కడ ఇచ్చారు? ఇది మ్యానిఫెస్టోలో వుంది. తొమ్మిదవ పేజీలోని ముప్పయ్యవ లైనులో మీరు ఇచ్చిన హామీ మా దగ్గర వుంది. మీరు మర్చిపోవచ్చు కాని మేము మర్చిపోలేదు. మీరు ఎంత వరకు చేస్తారో అని మేము చూస్తున్నాము. రాజశేఖర్ రెడ్డి గారు రైతుబంధు, అపర భగీరథుడు అని చెబుతున్నారు. మరి రైతులకు ఏమి చేస్తున్నారు? ఎంత మందికి ఇచ్చారు? ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? రాబోయే సంవత్సరములో సబ్సిడీ కోసం బడ్జెట్‌లో ఎంత అమౌంట్ కేటాయింపు చేశారో మీరు చెప్పండి. ఈ సంవత్సరము, రాబోయే సంవత్సరం బడ్జెట్‌లో సబ్సిడీకి ఎంత డబ్బును కేటాయింపు చేశారో మీరు చెప్పండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, వారు తొమ్మిది సంవత్సరములు అధికారంలో వున్నారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః వారు జవాబు చెబుతున్నారు కదా. చెప్పనివ్వండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, వారు తొమ్మిది సంవత్సరములు అధికారంలో వున్నారు. ఎప్పుడైనా ప్రభుత్వ పరంగా అనౌన్స్ చేసినటువంటి సబ్సిడీ గాని, ఇంట్రస్ట్ రిలీఫ్ గాని సహకార రంగానికి ఇచ్చారా? లేక కమర్షియల్ బ్యాంకులన్నీ తీసుకున్న దానికి ఇచ్చారా? ముందు వారు చెబితే తరువాత నేను చెబుతాను. ఇప్పుడు 9,255 కోట్ల రూపాయలు ఏదైతే ఇచ్చారో, పూర్తిగా సహకార రంగానికి సంబంధించి ఈ రోజు ....

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

సహకార రంగానికి సంబంధించి ఆరు శాతం వడ్డీకి ఇస్తామని చెప్పిన దానిని ఖచ్చితంగా అమలుపరుస్తున్నాము. ప్రస్తుత సంవత్సరానికి, వచ్చే సంవత్సరానికి ఇదే అమలు పరుస్తాము. ఈ రాష్ట్రములో సహకార రంగములో తీసుకున్న రుణాలకు వడ్డీ ఇస్తామని చెప్పాము, ఇస్తున్నాము, మళ్లీ కూడా ఇస్తాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట) ః ఎంత అమౌంట్ ఇచ్చారు? బడ్జెట్‌లో ఎంత పెట్టారు? అది చెప్పరా?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు ః అధ్యక్షా, ఎన్నికల ప్రణాళికలోని తొమ్మిదవ పేజీలోని ముప్పయి మూడవ లైనులో వ్యవసాయ రంగానికి ఇచ్చే రుణాలపై వడ్డీలో ఆరు శాతం సబ్సిడీ ఇవ్వడం ద్వారా రైతులకు మూడు శాతం ఎక్కువ వడ్డీ చెల్లించే అవసరం లేకుండా చేస్తామని చెప్పి వారు చెప్పారు. మీరు ఎన్ని లోన్‌లు ఇచ్చారని మేము అడుగుతున్నాము. 9,200 కోట్ల రూపాయలకు సుమారుగా మీరు ఇచ్చిన సబ్సిడీ ఎంత? ఈ సంవత్సరము ఎంత ఇచ్చారు? బడ్జెట్‌లో ఎంత కేటాయింపు చేశారు? ఎంత ఇచ్చారు? ఎంత మందికి ఇచ్చారు? రాబోయే సంవత్సరములో కూడా బడ్జెట్‌లో దీని కోసం ఎంత కేటాయింపు చేశారని అడిగితే సరిగా సమాధానం చెప్పడం లేదు.

మిస్టర్ స్పీకర్ ః ఈ రోజున వ్యవసాయ డిమాండ్స్ వున్నాయి. Demands are coming.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః ఈ సంవత్సరము బడ్జెట్‌లో అరవై అయిదు కోట్ల రూపాయలను సబ్సిడీగా పెట్టడం జరిగింది. ఈ సబ్సిడీ కూడా మార్చి చివరి వరకు కూడా ఫైనల్‌సెటిల్‌మెంట్‌లో వుంటే తప్ప ఫిగర్ రాదు. ఎందుకంటే ఈ స్కీం మార్చి 31 వరకు వుంది. ఈ మార్చి 31వ తేదీ లోపు కట్టిన వారికి ఈ స్కీం వర్తిస్తుంది. కరెంట్ డ్యూస్ మీద వర్తిస్తుంది గాని ఓవర్ డ్యూస్ పైన వర్తించదు. నేను ఒక్కటి చెబుతాను. వారు తొమ్మిది సంవత్సరములలో ఇంట్రస్ట్ రిబేటు పరంగా గాని......

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఇంట్రస్ట్ రిబేటు పరంగా గాని, రిలీఫ్ పరంగా గాని 378 కోట్ల రూపాయలను తొమ్మిది సంవత్సరములలో ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తొమ్మిది మాసాలలో ఈ శాఖకు ఇంట్రస్ట్ రిలీఫ్‌గా గాని లేక తొమ్మిది బ్యాంకులు ఏవైతే అండర్ సెక్షన్ 11 క్రింద వున్న వాటి షేర్ క్యాపిటల్ సపోర్టు గాని లేక వేరే రకంగా గాని 545 కోట్ల రూపాయలు ఇచ్చినటువంటి ఘనత రాజశేఖర్ రెడ్డి గారికే దక్కింది. ఇంకా కూడా సహకార రంగము మీద వారు మాట్లాడుతున్నారు అంటే చెప్పగలిగింది ఏమీ లేదు. ఇప్పుడు అయితే వాళ్లు ఇచ్చినటువంటి .........

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

378 కోట్ల రూపాయలు కూడా సహకార రంగములో తీసుకున్న రైతులకు తప్ప కమర్షియల్ బ్యాంకులలో తీసుకున్న రైతులకు ఏనాడూ ఇచ్చినటువంటి సమస్య లేదు. అలాగే ఈ ప్రభుత్వం కూడా సహకార రంగములో తీసుకున్న రైతులకు దగ్గర, దగ్గరగా ఈ సంవత్సరము 545 కోట్ల రూపాయలను ఇచ్చింది. ఎప్పుడూ కూడా వారు బడ్జెట్‌లో రూపాయి కూడా ఇవ్వలేదు, మార్కెట్ సెస్ తప్ప. ఈసారి ఈ ప్రభుత్వం బడ్జెట్ సపోర్టు చేసి బడ్జెట్‌లో పెట్టి, బడ్జెట్ నుండి ఇస్తుంది. ఇంకా మాట్లాడితే ఏ రోజునైనా ఒక్క రూపాయి అయినా బడ్జెట్‌లోపెట్టి ఇచ్చారేమో చెప్పమనండి. మొత్తం మార్కెటింగ్ సెస్ ఇచ్చారు. ఈసారి 545 కోట్ల రూపాయలకు తొమ్మిది మాసాలలో ఈ రంగానికి ప్రభుత్వం నుండి సపోర్టు చేస్తే ఇంకా అప్రిషియేట్ చేయవలసింది పోయి, ఇంకా మాట్లాడుతున్నారు అంటే ఏమి చెప్పాలి.

MR. SPEAKER: Q.No.2385. Please take your seats. I am sorry. I cannot allow more than this.

**ప్రైవేటు బస్సు ఆపరేటర్లు పన్ను ఎగవేయుట**

ప్రశ్న నెం. (49) 2385

శ్రీ జలగం వెంకటరావు (సత్తుపల్లి)- గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రయివేటు బస్సు ఆపరేటర్లు ఒకే రిజిస్ట్రేషను నెంబరుతో రెండు, మూడు బస్సులను నడుపుతూ కోట్లాది రూపాయల పన్నును ఎగవేస్తున్నారన్న విషయం వాస్తవమేనా?

(ఆ) ఈ ఆపరేటర్లతో అధికారులు చేతులు కలిపిన విషయం వాస్తవమేనా?

(ఇ) అయితే, ఇట్టి అవకతవకలను నివారించడానికి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలు ఏమిటి?

**రవాణా శాఖ మంత్రి ( శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి ):**

( అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : దయచేసి సహకరించండి. ఈ రోజున అగ్రికల్చర్ డిమాండ్స్ వున్నాయి. I have allowed you thrice. I cannot allow more than that. వారి దగ్గర వున్న సమాధానం వారు చెప్పారు. మీరు ఇక్కడ మ్యానిఫెస్టోలో చర్చల గురించి కాదు. I cannot allow. You have asked the question and they have replied. I cannot allow beyond that.

శ్రీ జలగం వెంకటరావు : అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు లేదండీ, రెండవ ప్రశ్నకు లేదండీ, మూడవ ప్రశ్నకు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని అన్నారు. మీద్వారా మంత్రిగారిని అడిగేదేమిటంటే ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్‌కు ఇప్పటివరకు ఈ విధంగా మిగతా ట్రాన్స్‌పోర్టర్స్ నడుపుతున్న దాఖలాలు వున్నాయా, లేవా? తప్పనిసరిగా ఈ శాఖ ఇటు రాయలసీమలో గాని, విజయవాడ ఏరియాలలో గాని, ఖమ్మం జిల్లాలోని మణుగూరు ఏరియాలలో గాని ఈ విధంగా నడుస్తుంది, వారికి ఇన్‌ఫర్‌మేషన్

వుంది. దానికి సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? దీనిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? దీని గురించి చెబితే మరలా వివరంగా అడగడానికి వీలుంటుంది.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి : అధ్యక్షా, ఒకే నెంబరు మీద రెండు వాహనాలు తిరిగినట్లు తెలియగానే సత్వర చర్యలు తీసుకొని వాటిని స్వాధీనం చేసుకొని వాహన యజమాని మీద క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రభుత్వానికి రావలసిన పన్ను మరియు అపరాధరుసుం వసూలు చేయడం జరుగుతుంది. ఇప్పటి వరకూ ఎనిమిది కేసులను నమోదు చేయడం జరిగింది. జూలై నెలలో మూడు కాంట్రాక్ట్ వాహనాలను నకిలీలుగా తేలినందున, వాటిని స్వాధీనం చేసుకొని, వాటి యజమానుల మీద పోలీసు కేసులు నమోదు చేయడమైనది. అదే విధంగా గౌరవ సభ్యులు వెంకటరావు గారు అడిగినట్లుగా వీటిని అరికట్టడానికి ఇంకా ఇలాంటి వాహనాలు నిబంధనలకు విరుద్ధముగా నడవకుండా వుండడానికి గాను హై సెక్యూరిటీ నెంబరు ప్లేట్స్ యొక్క పథకాన్ని కూడా మేము ప్రవేశ పెడుతున్నాము. సుప్రీం కోర్టు ఆదేశం మేరకు మే నెల తరువాత దానిని అమలులోకి తీసుకువస్తాము. కాబట్టి ఇలాంటివి భవిష్యత్తులో జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది.
ఉ.10.00

శ్రీ జలగం వెంకట్రావ్ : స్పీకర్ సార్, మంత్రిగారు సమాధానం చెబుతూ, హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ సిస్టం అమలు చేయబోతున్నామని చెప్పారు. దాని వల్ల ఏదైతే రెవెన్యూ లాస్ వుందో దాన్ని అరికట్టవచ్చు . చాలా సంవత్సరాల నుంచి ఈ విధంగా రెవెన్యూ లాసెస్ వస్తున్నాయి. కాబట్టి దీన్ని అరికట్టడానికి ఈ హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్‌ను ఎప్పటి వరకు అమలు చేయ బోతున్నారు? దీన్ని అమలు చేయడానికి ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నారు, ఈ నెంబర్ ప్లేట్ల తయారీలో ఎటువంటి నిబంధ నలు పాటిస్తున్నారు? ఎందుకంటే వీటిలో డూప్లికేట్స్ కూడా తయారుచేయడానికి అవకాశాలుంటాయి కాబట్టి అటువంటి వాటిని నిరోధించడానికి ఎలక్ట్రానిక్ స్కానర్స్‌ను పెట్టబోతున్నారా? ఆ విధమైన ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం దగ్గర వున్నాయా? దయ చేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి : అధ్యక్షా, నేను ఇప్పుడే మనవి చేశాను. హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్‌ను దేశమంతటా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని 01.06.2005 తేదీ నుంచి అమలు చేయుటకు నిబంధనలు రూపొం దించాం . మన రాష్ట్రంలో 56 లక్షల పాత వాహనాలున్నాయి, అదే విధంగా ప్రతి సంవత్సరమూ 6లక్షల కొత్త వాహనాలు రిజి స్టర్ అవుతున్నాయి. ఈ హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్‌ను ఉపయోగించడం వల్ల దొంగతనాలు జరగకుండా, ఏవిధమైన మోసాలు జరగకుండా వుండడానికి ఆస్కారం వుంటుంది . దీన్నిపుడు తప్పనిసరిగా అమలు చేయడానికి కృత నిశ్చయంతో వున్నాం .

శ్రీ జలగం వెంకట్రావ్ : అధ్యక్షా, మంత్రిగారు చెప్పినటువంటి ఈ హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ తయారీ విషయంలో స్టాండర్డ్స్ ఏవైనా రూపొందించారా? రూపొందిస్తే అవి నేషన్‌వైడ్ స్టాండర్డ్సా లేక రీజినల్ స్టాండర్డ్సా? ఈ నెంబర్ ప్లేట్స్‌కు సంబంధించి డూప్లికేట్ ప్లేట్స్ కూడా తయారుచేసే అవకాశం వుంది. ఇప్పటికే రాష్ట్రంలో 56 లక్షల పాత వాహనాలున్నాయని మంత్రిగారు చెప్పారు, ఇంతవరకు ప్రభుత్వానికి ఎంతో రెవెన్యూ లాస్ వచ్చింది. పాత వాహనాలను తీసేస్తే పొల్యూషన్ కంట్రోల్ చేయవచ్చు . ప్రభుత్వానికి రెవెన్యూ లాస్ లేకుండా మానీటర్ చేయడానికి ఏ సిస్టంను అవలంబిస్తున్నారో దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ : హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ విషయంలో పూర్తి సెక్యూరిటి ఏవిధంగా తీసుకుంటారని అడుగుతు న్నారు .

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి ః అధ్యక్షా, హైసెక్యూరిటీ అంటేనే పూర్తి సెక్యూరిటీ. ఇది మనం రూపొందించింది కాదు. దీన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాబట్టి దాని విష యంలో వేరే అభిప్రాయం పెట్టుకోనవసరం లేదు. సాంకేతికపరంగా ఈ సిస్టం చాలా సమర్థవంతంగా వుంటుందనే మాట చెప్పా రు. నాకు కూడా ఇది కొత్తే, దీన్ని నేను చూడలేదు. కేంద్ర ప్రభుత్వం చెప్పిన ప్రకారమే అమలు చేస్తాం .

## రాష్ట్రంలో సంచార పశువైద్యశాలలు

**ప్రశ్న నెం .50(2289)**

**శ్రీ టి. పద్మారావు (సికింద్రాబాద్)** - గౌరవనీయులైన పశు సంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో సంచార పశువుల ఆసుపత్రులను నెలకొల్పే ప్రతిపాదన ఏదైనా వుందా?

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

ఇ) రాష్ట్రంలో ఖాళీగా వున్న పశువుల డాక్టర్లు, అనుబంధ సిబ్బంది పదవులెన్ని?

ఈ) అయితే, వాటిని ఎప్పటిలోగా భర్తీ చేయడమవుతుంది?

**పశు సంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ జి. సూర్యారావు)ః**

అ) అవునండీ

ఆ) ప్రభుత్వం 17.1.2005 తేదీ గల పశు సంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ(ఎ.హెచ్.3)శాఖ, ఎంఎస్ సెం .4 జీ.ఓ . లో 2004-05 సంవత్సరంలో 26 సంచార పశువుల క్లినిక్కులను మంజూరు చేసింది. తదుపరి అవసరమున్నట్టి మారుమూల ప్రాంతాలలో 2005-06 సంవత్సరంలో మరో 17 సంచార పశువుల క్లినిక్‌లను మంజూరు చేయాలని ప్రతిపాదిం చడమైంది.

ఇ) 9.2.2005 తేదీ నాటికి 609 పశువుల డాక్టర్ల పదవులు,370 అటెండర్ పదవులు, 564 పారా సిబ్బంది పదవులు ఖాళీగా వున్నాయి.

ఈ) రాబోవు 2.3 నెలల్లో రెగ్యులర్ నియామకాలు లేదా తాత్కాలిక చర్యగా కాంట్రాక్ట్ పద్ధతిపై దశల వారీగా ఖాళీలను భర్తీ చేయడానికి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

శ్రీ టి. పద్మారావు ః అధ్యక్షా, మంత్రిగారు తన సమాధానంలో రాష్ట్రంలో 26 సంచార పశు వైద్యశాలలకు మంజూరీ ఇచ్చా మని చెప్పారు. కేవలం మంజూరీ మాత్రమే ఇచ్చారా? లేక వాటిని మొదలుపెట్టారా? మొదలుపెడితే మరికొన్ని వివ రాలు అడుగుతాను.

శ్రీ జి . సూర్యారావుః అధ్యక్షా, గత బడ్జెటు సెషన్‌లో 26 సంచార పశువైద్య శాలలను శాంక్షన్ చేశాం . మరికొన్నింటికి ఫిబ్రవరి ఫస్ట్ వీక్‌లో క్లియరెన్స్ కూడా ఇవ్వడం జరిగింది. వాటిని అమలు చేస్తున్నాం .

శ్రీ టి. పద్మారావు ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, 9.2.2005 నాటికి పశువుల డాక్టర్ల పోస్టులు 609, అటెండర్ పోస్టులు 370, ఇతర సిబ్బంది పోస్టులు 564 ఖాళీగా వున్నాయని చెప్పారు. రాబోయే రెండు, మూడు నెలల్లో రెగ్యు

లర్ గా గాని, టెంపొరరీగా కాంట్రాక్ట్ బేసిస్ మీద డాక్టర్స్, మరియు ఇతరత్రా పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని చెప్పారు. కాని పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ 23.1.2005 నాడు మాట్లాడుతూ, ఫిబ్రవరి 15 నాటికల్లా వెటర్నరీ అసిస్టెంట్స్ పోస్టులను భర్తీ చేస్తామని పత్రికా ముఖంగా చెప్పారు. కాని ఇంతవరకు అవి భర్తీ కాకపోవడం శోచనీయం . 2003 వ సంవత్సరంలో కొన్ని జిల్లాలలో దీనికి సంబంధించి నియామకాలు పూర్తయ్యాయి. వారిని ఇప్పటివరకు కనీసం శిక్షణకు కూడా పంపించలేదు. ఎప్పటిలోగా వీరిని శిక్షణకు పంపిస్తారో దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు : అధ్యక్షా, వెటర్నరీ అసిస్టెంట్స్ పోస్టులకు సంబంధించి మూడు జిల్లాల నుంచి నివేదికలు రావాలి, అవి వచ్చిన వెంటనే ఆ విద్యార్థులను ట్రెయినింగ్‌కు పంపిస్తాం . ఈరోజున్న 609 పట్టభద్రులైన పశువుల డాక్టర్ల పోస్టుల్లో 248 ఎస్‌సి, ఎస్‌టి వారికి కేటాయించిన ఉద్యోగాలు . ఇప్పటికే సుమారు 135 మంది విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. మార్చి 15 వరకు ఆఖరు తేదీ పెట్టి ఇప్పుడు నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ నెలాఖరుకు దాదాపు వంద ఉద్యోగాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం .

శ్రీ పి. శశిధర్‌రెడ్డి (మెదక్): అధ్యక్షా, పశువుల డాక్టర్స్ లేరు, కాంపౌండర్స్ లేరు, అటెండర్స్ లేరు. మంత్రిగారి సమాధానం సంతృప్తికరంగా లేదు సార్.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ఎక్కడెక్కడ ఈ సంచార పశువైద్య శాలలను ఇచ్చారో మంత్రిగారు చెప్పలేదు. మా మెట్‌పల్లిలో ఇచ్చారో లేదో చెప్పాలని కోరుతున్నాను. ఇవ్వకపోతే ఖచ్చితంగా మా మెట్‌పల్లిలో ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## కార్పోరేట్ ఆసుపత్రులకు రాయితీలు

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.50-ఎ(2732-ఎస్)**

**సర్వశ్రీ పి. సత్యనారాయణ (పెనుగొండ), జలగం వెంకట్రావ్, కె. సత్యనారాయణ (తాడేపల్లిగూడెం)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా:**

అ) పేదలకు ఉచిత వైద్య సేవలను సమకూరుస్తామని తెలియజేస్తూ, హైదరాబాదు నగరంలోని కొన్ని ప్రైవేటు కార్పోరేటు ఆసుపత్రులు ప్రభుత్వం నుండి రాయితీలు పొందిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, కార్పోరేటు ఆసుపత్రులు పేదలకు ఉచిత వైద్య సేవలు ఎంతమేరకు కల్పిస్తున్నాయి?

**ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి(ముఖ్యమంత్రి తరపున)(శ్రీ కె. రోశయ్య ):**

అ) అవునండీ
ఆ) అపోలో, మెడినోవా ఆసుపత్రులు తమ పడకల సంఖ్యను బట్టి 40శాతం అవుట్‌పేషంట్లకు, 10 శాతం ఇన్ పేషంట్లకు ఉచిత చికిత్సను అందజేస్తున్నాయి.

శ్రీ పి. సత్యనారాయణ : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ కార్పోరేటు ఆసుపత్రులు 40శాతం అవుట్ పేషంట్లకు, 10 శాతం ఇన్ పేషంట్లకు పేదలకు ఉచిత చికిత్సను అందజేస్తున్నాయన్నారు. కాని అవి ఏమాత్రం చేయడం లేదనే విష

యాన్ని సభాదృష్టికి తీసుకొస్తున్నాను. మంత్రిగారు చెప్పినట్లుగా అది అమలుజరుగుతోందా, లేదా అనే విషయం చెబితే మరికొన్ని వివరాలు అడుగుతాను.

శ్రీ కె. రోశయ్య : గౌరవ సభ్యులు చెప్పిన మాట వాస్తవం . నేను రెండు హాస్పిటల్స్‌కు సంబంధించిన పర్సంటేజీ మాత్రమే చెప్పాను. విషయమేమంటే, కస్టమ్స్ డ్యూటీ లేకుండా హాస్పిటల్స్‌కు కావలసిన కాస్ట్లీ ఈక్విప్‌మెంట్ దిగుమతి చేసుకోవడానికి రాష్ట్రప్రభుత్వం సర్టిఫికేట్ ఇస్తే, వారికి ఆ కస్టమ్స్ డ్యూటీ భారం లేకుండా హాస్పిటల్స్ కొనసాగుతాయి.
ఉ 10.10

అలా సౌకర్యం పొందినవి రాష్ట్రంలో 62 హాస్పిటల్స్ ఉన్నాయి. 62 కూడా ఒక యూనిఫారమ్‌గా 40 శాతం, 10 శాతం అని కానీ 30 శాతం లేక 15 శాతం అని కానీ లేదు. ఒక్కో కేస్‌వైజ్ చూసి మాకు ఎక్విప్‌మెంట్ కావాలి, మేము దిగుమతి చేసుకుంటాము అన్నప్పుడు ఆనాటి ప్రభుత్వం వారికి తోచిన రకంగా జి.ఓలు ఇస్తూ వచ్చింది. కానీ ఇంతవరకూ కూడా అపోలో, మెడినోవా వారు మాత్రం రిటర్న్స్ పంపిస్తున్నారు. మేము ఇంతమందికి ట్రీట్ చేస్తున్నాము అని. దానిని క్రాస్ చెక్ చేయడానికి లేదు. మిగిలిన రమారమి 62 హాస్పిటల్స్ నిబంధనలకు అనుగుణంగా ఉచిత వైద్యం జరుగుతున్నదా, లేదా అన్నదానిలో చూడడానికి మెకానిజమ్ కూడా లేదు. గతంలో 10 సంవత్సరాల నాడు కూడా కొంత ఆలోచన జరిగింది. కొంత మెషినరీ క్రియేట్ చేసి ఈ హాస్పిటల్స్ వారు ఇచ్చిన అండర్‌టేకింగ్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారా లేదా అని పరిశీలనచేయించాలని ఒక ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నం అలాగే ఉండిపోయింది. ఇప్పుడు ఇటీవల ఒక సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ గారు మిగిలిన అధికారులను కూర్చోబెట్టి మాట్లాడాము. ఇది ఒక లోపంగా కనపడుతోంది దానిని పూరించాలని అనుకున్నాము. లేటెస్ట్‌గా మరొకటి ఏమంటే కస్టమ్స్ డ్యూటీ. ఇది ఒకప్పుడు 150 శాతం ఉండేది. కేంద్ర ప్రభుత్వం క్రమక్రమంగా తగ్గించి దానిని 10 శాతానికి వచ్చింది. కనుక హాస్పిటల్స్ మన దగ్గరకు వచ్చి సర్టిఫికేట్ తీసుకోవలసిన అవసరం లేదు. అంతే కాకుండా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ను నియంత్రించడానికి వాటిమీద అజమాయిషీ చేయడానికి, వివరాలు తెలుసుకోవడానికి మన దగ్గర రిజిస్ట్రేషన్ పద్ధతి లేదు. వాటిని అన్నిటినీ సీరియస్‌గా ఆలోచన చేస్తున్నాము. త్వరలోనే కొన్ని మార్గదర్శక సూత్రాలు ఏర్పాటు చేసి వాటిని ఈ ప్రభుత్వం అమలు చేసే దానికి ప్రయత్నం చేస్తుంది.

శ్రీ పి. సత్యనారాయణ:- రోశయ్య గారు చెప్పిన దానిలో ఆరోగ్యశాఖకు అనారోగ్యం పట్టింది. పేదవారికి వైద్య సహాయం అందిస్తామని చెప్పి ఒక రకంగా ఇంపోర్ట్ డ్యూటీ ఎక్జంప్షన్ పొందడం జరిగింది. అలాగే అపోలో హాస్పిటల్‌కు ప్రత్యేకంగా కొంత భూమిని కూడా తక్కువ రేటుకు ఇవ్వడం జరిగింది. 62 హాస్పిటల్స్ ఈ రాష్ట్రంలో పేద వాడికి ఉచిత వైద్యం అందచేస్తామని ఆ విధంగా చేయకుండా మోసం చేస్తూ వచ్చారు. గతంలో ఈ చట్ట సభలో 1995 లోఒక హౌస్ కమిటీని నియమించింది. 1996 లో ఆ హౌస్ కమిటీ రిపోర్టు ఇచ్చింది. దానిని కూడా 10 వ చట్ట సభలో ఇచ్చిన కమిటీ రిపోర్టును గత ప్రభుత్వం బుట్టదాఖలు చేశారు. తెలుగు దేశం ప్రభుత్వం అధీనంలో చట్టసభకు విలువలేని పరిస్థితి. రాష్ట్ర ప్రజలనే కాకుండా చట్టసభను అవమానపరచిన పరిస్థితి. చట్ట సభలో కూర్చున్న ప్రతి వారు సిగ్గుపడే విధంగా హౌస్ కమిటీ రిపోర్టును బుట్టదాఖలు చేసిన పరిస్థితిని ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇది చాలా సిగ్గుచేటైన విషయం. ఈ తప్పుకు గత ప్రభుత్వ పాలకులను తప్పు పట్టాలా, లేదా ఈ సభను తప్పు పట్టాలా? ఆలోచన చేయవలసిన బాధ్యత మీ మీద ఉంది. దీని మీద ఆలోచన చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ రకంగా చట్ట సభలో చేసిన హౌస్ కమిటీ రిపోర్టు కూడా బుట్టదాఖలు అయిపోతే మన మీద నమ్మకంతో ప్రజలు ఓటు వేసి చట్ట సభకు పంపించిన పరిస్థితిలో ఏ రకమైన చర్యలు చేయాలో ఆలోచన చేయాలి. ఇవ్వాళ పేదవాడికి అన్యాయం జరుగుతుంటే చూసి ఇలాగే ఊరుకోవాలా? ఈ సభలో హౌస్ కమిటీకి విలువలేనప్పుడు --

మిస్టర్ స్పీకర్:- హౌస్ కమిటీ రిపోర్టు గురించి చెప్పారు. అది కాకుండా ఇంకా ఏదైనా ఉంటే అడగండి.

శ్రీ పి. సత్యనారాయణ:- ఇంకా ఉన్నాయి సర్. హౌస్ కమిటీ రిపోర్టు ప్రకారం కొన్ని విషయాలు బయటపడ్డాయి. పేదవాడికి ఈ హాస్పిటల్స్‌లో వైద్యం అందే విధంగా కంట్రోలింగ్ వ్యవస్థ కావాలని చెప్పారు. హౌస్ కమిటి రిపోర్టును పక్కన పెట్టి గత ప్రభుత్వం ఒక మెడికల్ చట్టాని చేశారు. వ్యవస్థను సూపర్‌వైజ్ చేయడానికి ఒక చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలుస్తున్నది. దానిని ఏ రకంగా నియంత్రణ చేయాలో ఆలోచన చేయవలసిన పరిస్థితి ఉంది. ఈ పేదవాడికి అందించే వైద్యం ఏ రకంగా చేయాలో ఈ చట్ట సభలో ఆలోచన చేయాలని, చర్చ చేయాలని ఒక ఆలోచన ఉంది. ఫ్యూచర్ లో దాని మీద హౌస్ కమిటీ వేస్తారా? లేకపోతే పేద వాడికి వైద్యం అందిస్తామని ఏదైనా ఆలోచన ఉందా? లేదా గత ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిన దానిని దుమ్ము దులిపి హౌస్ కమిటీ రిపోర్టును బయట పెట్టి పేద వాడికి న్యాయం చేస్తారా?

శ్రీ జలగం వెంకట్రావ్:- మంత్రి గారు చెప్పినట్లు 62 హాస్పిటల్స్ లబ్ధి పొందాయి. వారు ఆ రోజు ఏదైతే లబ్ధి పొందారో ఆ డబ్బు మేరకు ఏదైతే ఇంటరెస్ట్ ఉన్నదో కాలిక్యులేట్ చేసి ఎంత మొత్తం డబ్బు వచ్చిందో ఆ మొత్తం వరకూ పేద వారికి ఏ విధంగా సహాయం చేయడానికి ప్లాన్ చేస్తున్నారు? లేకపోతే ప్రభుత్వం నుంచీ ఏ విధంగా ఆ మేరకు మెడికల్ సర్వీసెస్ రాబట్టే దానికి ప్లాన్ ఉన్నదా?

శ్రీ కె. రోశయ్య:- అలాంటి ప్లాన్ లేదు కానీ ఈ సిస్టమ్‌ను స్ట్రీమ్‌లైన్ చేయాలని, ఓవరాల్ చేయాలని మాత్రం ప్రభుత్వం గుర్తించింది. ఒకదానికి ఒక దానికి సంబంధం లేదు. 1981లో 30 ఎకరాల భూమిని డెక్కన్ మెడికల్ సెంటర్ అన్న పేరుతో ఉంది. దానిని ఇప్పుడు అపోలో అని పిలుస్తున్నారు ఎకరం రు.8500 ల చొప్పున ఇవ్వడం జరిగింది. వారు కొన్ని కండిషన్స్ అంగీకరించారు. "Fifteen per cent of beds should be reserved for the poor free of charge. The land should be utilised for the purpose for which it has been allotted and should not be sold or alienated without prior permission of the Government. The project should be completed within a period of three years." 1989 లో శ్రీమతి నందమూరి బసవతారక రామారావు క్యాన్సర్ హాస్పిటల్‌కు ల్యాండ్ ఇచ్చింది. 25 శాతం బెడ్స్ ఇచ్చేలాగా పెట్టారు. అయితే లీజ్‌కు ఇచ్చారు. దానిని అమ్మకం చేయడం కాదు. ఎల్.వి. ప్రసాద్ ఛారిటీస్ అన్నదానికి ఐ హాస్పిటల్ పెట్టేదానికి ఏ రకమైన కండిషన్స్ లేకుండా ల్యాండ్ ఇచ్చారు. నేను మనవి చేసేది ఒకదానికి ఒక దానికి సంబంధం లేకుండా ఇండివిడ్యువల్‌గా కేస్ బై కేస్ చూసి ఆ రోజులలో ఇచ్చారు. ఇంతే కాకుండా మన గవర్నమెంట్ ఎంప్లాయీస్‌కు కాని ఇతర వారికి ప్రభుత్వం నుంచీ సదుపాయం ఉంటే వారికి రిఫరల్ హాస్పిటల్స్‌లో మరి కొన్ని కండిషన్స్ ఉన్నాయి. గౌరవ సభ్యులకు మనవి చేసేది Government is seized of the matter. చాలా సీరియస్‌గా చేస్తున్నాము. మొన్ననే మీటింగ్ పెట్టుకున్నాము. క్వశ్చన్ వచ్చిన తరువాత అని కాకుండా అంతకు ముందే దీనిని పర్స్యూ చేయడానికి దీనిని పరిశీలన చేసి స్ట్రీమ్‌లైన్ చేసి తప్పనసరిగా పేద వారికి వారు ఇదివరలో ఇచ్చిన కమిట్‌మెంట్స్ ప్రకారంగా వైద్య సౌకర్యం కల్పించేట్లు, కల్పిస్తున్నారా, లేదా అని ప్రాపర్‌గా చెక్ చేయడానికి ఒక మ్యాన్‌డేటరీ మెకానిజమ్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. మనం చాలా కాలం ఔదార్యంగా ఉండిపోయి ఇవ్వాళ మీరు ఏమీ చేసినట్లు లేదు అని నిర్ధారణ చేయలేము. నిర్ధారణ చేసే అవకాశం లేనిచోట మీరు డబ్బు కట్టాలని అడిగే అవకాశం లేదు. కొంత అలసత్వం ఉంది. ఆ పరిస్థితి మార్చి వారు ఏ హామీ ఇచ్చారో దానిని మెరుగుపరచేదానికి కావలసిన చర్యలు తీసుకుంటాము అని మాత్రం నేను ఈ సభకు మనవి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల):- ఇవ్వాళ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం పొందడం అంటే పేదవాడికి మృత్యువుతో సమానం అవుతోంది. సాధారణంగా నెలకొల్పిన కార్పొరేట్ హాస్పిటల్స్ కానీ ప్రభుత్వం నుంచి సహాయం పొందిన హాస్పిటల్స్ కానీ కస్టమ్స్ డ్యూటీ ఎక్జంప్షన్, సైట్ ఏలకేషన్ లాంటి రాయితీలు పొంది కూడా పేదవారికి ఏ విధంగా ఉపయోగంలోకి రాలేని హాస్పిటల్స్ పైన ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోబోతోంది? గౌరవ సభ్యులు మనవి చేసినట్లు 1995 లో హౌస్ కమిటీ వేశారు. ఆ హౌస్ కమిటీ రిపోర్టు లో ఏమి సూచనలు చేసింది?

ఉ.10.20

రాజ్యాంగపరంగా ఈనాడు పేదలకు ఉచితంగా వైద్యం అందించవలసిన అవసరం ఉంది. అది వారి హక్కు కూడా. ఉచితంగా వైద్యం పొందవలసిన హక్కు పేద వాడికి ఉండగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో తగినటువంటి సదుపాయాలు లేవనోగాని, అందుబాటులో లేవనే భావంతో కాని, పేదవాడు కార్పోరేట్ హాస్పిటల్స్‌ను ఆశ్రయించవలసి వస్తున్నది. ఆ విధంగా కార్పోరేట్ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకునే డిస్ ఛార్జ్ అయిన తరువాత అదృష్టవశాత్తు బతికి బయటపడితే, చనిపోయిన దాని కన్నా ఎక్కువగా బాధపడే పరిస్థితి ఉంది. అందుకే నేను ఏమంటున్నాను అంటే, గతంలో హౌజ్ కమిటీ ఇచ్చిన రిపోర్టును, సూచనలను మీరు సభ ముందు ఉంచండి. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రాయితీలు పొందుతున్న, పొందని కార్పోరేట్ హాస్పిటల్స్ వసూలు చేసే వైద్య సదుపాయాల ధరలపై ఒక నియంత్రణ ఉండేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. హార్ట్ ఆపరేషన్‌కు ఎంత ఛార్జ్ వసూలు చేయాలి, ఆర్థోపెడిక్‌కు ఎంత ఛార్జ్ చేయాలి, న్యూరోకు ఎంత ఛార్జ్ చేయాలో నిర్దేశిస్తూ ఒక నియంత్రణ ఉండే విధంగా చేయండి. ఈనాడు అటువంటి నియంత్రణ లేకపోవడం వల్ల పేదవాడు దోపిడీకి గురవుతున్నాడు. వైద్యం అనేది సోషల్ ఆబ్లిగేషన్‌గా ఉండాలి. అటువంటిది ఈనాడు కమర్షియల్ అయిపోయింది.

SRI AKBARUDDIN OWAISI: Sir, through you I would like to request for two things from the Government. One is that the corporate hospitals are not giving any free treatment to the poor patients at all. The records that they show are all tampered ones. What is actual free treatment that they give to them? The other is through you I would like to request the Government to agree for the constitution of a House Committee. Previously there was a House Committee. What happened to the recommendations of that House Committee? Sir, the stand of M.I.M. Party is that we should have a House Committee to look into the number of patients who have been treated free of charge and that there should be a monitoring body also because tariffs are too high in the corporate hospitals.

Sir, the Central Government Health Scheme has been cancelled in all the corporate hospitals. This itself shows what the corporate hospitals are doing. They are not treating the poor patients. There are malpractices also. So, a House Committee should be constituted.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ రాయితీలు పొంది ఈనాడు అనేక కార్పోరేట్ హాస్పిటల్స్ నెలకొల్పబడుతున్నాయి. వైద్య రంగంలో అవి సేవ చేస్తే మాకేమి అభ్యంతరం లేదు. కాని పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామని ప్రభుత్వానికి వాగ్దానం చేసిన కార్పోరేట్ హాస్పిటల్స్ ఆ విధంగా చేయడం లేదు. కార్పోరేట్ హాస్పిటల్స్‌ను చూసి ఈనాడు పేదలు భయపడే పరిస్థితి ఉంది. చివరకు ఎంత దుర్మార్గంగా తయారయ్యాయి అంటే, పేషెంట్ చనిపోతే మొత్తం డబ్బులు ఇవ్వందే శవాన్ని కూడా బంధువులకు అప్పజెప్పరు. కాబట్టి ఈ హాస్పిటల్స్ యొక్క వ్యవహారాలను అదుపు చేయవలసిన అవసరం ఉంది. గతంలో హౌజ్ కమిటీ వేసి ఉన్నారు. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు ఏమయిందో తెలియదు. దానిని ఇంతవరకు ఇంప్లిమెంట్ చేసిన దాఖలాలు లేవు. కాబట్టి తగిన మానిటరింగు మెకానిజం ఉండేటట్లు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ సెషన్ పూర్తయ్యే లోపల ఫ్లోర్ లీడర్స్‌తో ఒక మీటింగ్ పెట్టండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈనాడు పేదవాడు కార్పోరేట్ హాస్పిటల్‌కు పోతే, పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నాడు తప్ప, సరైనటువంటి పద్ధతిలో వైద్యం అందడం లేదు. ప్రభుత్వం నుండి అనేక రాయితీలు పొందుతున్నాయి కాని పేద వాళ్లకు మాత్రం ఉచిత వైద్యం అందించిన దాఖలాలు లేవు. మేము చాలా హాస్పిటల్స్ చూశాము. అనేక హాస్పిటల్స్ యాజమాన్యాలతో కూడా మాట్లాడటం జరిగింది. పేషెంట్ చనిపోతే, శవాన్ని కూడా ఇవ్వకుండా అనేక ఆటంకాలు, అడ్డంకులు పెడుతున్నారు. డబ్బులు ఇస్తే తప్ప, శవాన్ని ఇచ్చే పరిస్థితి లేదు. కాబట్టి కార్పోరేట్ హాస్పిటల్స్‌పైన ప్రభుత్వానికి నియంత్రణ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, దీని మీద పొద్దునే అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాను. ఈమధ్యనే ఛీఫ్ మినిస్టర్ ఉస్మానియా హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. అదే విధంగా ఈ కార్పోరేట్ హాస్పిటల్స్ మీద కూడా ఒక నియంత్రణను తీసుకొని వస్తారా అని అడుగుతున్నాను. ఆ విధంగా తీసుకుని వచ్చే దానికి మంత్రులు గాని, ప్రభుత్వ యంత్రాంగం గాని కంటిన్యూగా ఒక నిఘా పెట్టవలసిందిగా కోరుతున్నాను. నిమ్స్ హాస్పిటల్ కంటే 20 శాతం తక్కువకి ఆపరేషన్లు చేస్తామని ఈరోజు కార్పోరేట్ హాస్పిటల్స్ చెప్పుకుంటున్నాయి. కాని వాస్తవానికి అవి ఆ విధంగా చేస్తాయా అని అడుగుతున్నాను. ఎక్కడా చేయరు. కార్పోరేట్ హాస్పిటల్స్ వల్ల పేదవాడు దోపిడికి గురవుతున్నాడు. కాని ప్రభుత్వం నుండి రాయితీలు పొందాయి. కాబట్టి వెంటనే ఒక హౌజ్ కమిటీని వేయండి.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్): అధ్యక్షా, ఈనాడు కార్పోరేట్ స్థాయిలో అంతో ఇంతో పేదలకు సేవ చేస్తున్న హాస్పిటల్ నిమ్స్. అయితే అటువంటి హాస్పిటల్ వారు కేంద్ర ప్రభుత్వానికి అకౌంట్స్‌ను సబ్మిట్ చేయకపోవడం వల్ల, ప్రైమ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ నుండి వచ్చే సదుపాయాన్ని సక్రమంగా పొందలేకపోతున్నది. తక్షణమే, దాని మీద చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. రెండవది, పేషెంట్ చనిపోతాడని తెలిసినా కూడా కార్పోరేట్ హాస్పిటల్స్ వెంటిలేటర్స్ మీద ఉంచి, అనవసరమైన రకరకాల పరీక్షలు జరిపి, చనిపోయిన తరువాత శవాన్ని ఇచ్చేటప్పుడు డబ్బుల్ని బలవంతంగా గుంజుతున్నారు. దీనిని నివారించవలసిన అవసరం ఉంది.

శ్రీ పి.సత్యనారాయణ : అధ్యక్షా, కార్పోరేట్ హాస్పిటల్స్ మీద 5-6-1995న ఒక హౌజ్ కమిటీ వేయబడింది. ఆ కమిటీ 28-9-1996వ తేదీన రిపోర్టు సబ్మిట్ చేసింది. అసలు ఆ రిపోర్టు ఉందా లేదా? ప్రభుత్వం దగ్గర ఉందా? రిపోర్టు ఇచ్చి దాదాపు పది సంవత్సరాలైంది. ఒకటి కాదు, రెండు రోజులు కాదు, పది సంవత్సరాలైంది. హౌజ్ కమిటీ రిపోర్టు గురించి మంత్రిగారు వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, హౌజ్ కమిటీ రిపోర్టుకు సంబంధించి, స్పెసిఫిక్‌గా ఈ ఇష్యూ మీద కాదు కాని, రిపోర్టు మాత్రం ఉన్నది. దీనిపైన కూడా నిశితంగా పరిశీలన చేసి, చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం. గౌరవ సభ్యులందరూ మాట్లాడిన ప్రకారం, ప్రతి ఒక్కరు వెలిబుచ్చిన ఆందోళనతో ప్రభుత్వం కూడా ఏకీభవిస్తుందే తప్ప, అలా కాదు పరిస్థితులన్నీ బాగున్నాయి, చక్కగా ఉన్నాయని చెప్పే సాహసం నేను చేయడం లేదు. కనుక మరో హౌజ్ కమిటీతో పని లేదు అనుకుంటున్నాను. కాని ఒక మాటను సభకు మనవి చేయదలచుకున్నాను. 2002 సం.లో ప్రభుత్వం ప్రయివేట్ హాస్పిటల్స్‌ను రెగ్యులేట్ చేసే దానికి, మానిటర్ చేసే దానికి ఒక చట్టం చేయడం జరిగింది. ఆ చట్టానికి అనుగుణమైన నియమాలను అంటే రూల్స్‌ను ఇంకా ఫ్రేమ్ చేయలేదు. మేము ఈ మధ్యనే సమావేశమై, ఆ చట్టం అలాగే ఉండిపోయినందు వల్ల వాటి మీద ఏ మాత్రం అజమాయిషీ లేకుండా పోతున్నది, కనుక నియమావళి ఏర్పాటు చేయాలని నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. నేను ఒక మాటను మాత్రం స్పష్టంగా మనవి చేస్తున్నాను. ఇదివరలో మానిటరింగ్ ప్రాపర్‌గా లేనటువంటి మాట, ఇప్పుడు కాదు, పదేళ్లుగా ఉన్నది కాదు, అంతకు ముందు కూడా సరిగా మానిటరింగ్ లేని మాట వాస్తవము. డిపార్టుమెంటూ పట్టించుకోలేదూ, ఎవరు ఉన్నప్పటికీ కూడా, పట్టించుకోని వాతావరణం ఉంది. కార్పోరేట్ హాస్పిటల్స్ ఇచ్చినటువంటి హామీలు నెరవేరని సంఘటనలు ఉన్నాయి. ఆ హామీలు కూడా--ఇదిగో ఈ క్యాటగిరిలకు ఇవి వర్తిస్తాయి అని లేదు. నేను ఇందాకే మనవి చేసినట్లుగా, ఒక్కొక్క జి.ఓ. ఒక్కొక్క రకంగా ఉంది. అందుకనే వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుని, సాధ్యమైనంత త్వరలో వాటిని రిజిస్ట్రేషన్ చేసే దానికి గాని, అజమాయిషీ చేసే దానికి కాని, చట్ట ప్రకారం మనం ఏమేమి చర్యలు తీసుకోవాలి అనేది తప్పకుండా తీసుకునే దానికి ప్రయత్నం చేస్తాము అనే మాట మనవి చేస్తున్నాను.

## హైవేలపై ట్రాఫిక్ నియంత్రణ

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 50-బి (2733 ఎఫ్)

శ్రీమతి డి.కె.అరుణ (గద్వాల)- గౌ.హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ)రహదార్లపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి ఏవేని నియమ నిబంధనలు ఉన్నాయా?

(ఆ)అయితే, వాటిని ఏ విధంగా అమలు చేయడం జరుగుతున్నది?

(ఇ)రహదార్లపై రోజు రోజుకు ప్రమాదాలు పెరుగుతున్న విషయం వాస్తవమేనా?

(ఈ) అట్టి ప్రమాదాలలో సంవత్సరానికి ఎంత మంది ప్రాణాలను కోల్పోతున్నారు?

**హోంశాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి ):**

(అ) రహదార్లపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి ప్రత్యేకంగా నియమ నిబంధనలు ఏవీ లేవు. మోటారు వాహనాల చట్టం, కేంద్ర మోటారు వాహనాల నిబంధనలు, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల నిబంధనలలో ఉన్న నియమావళులు రహదార్లకు కూడా వర్తిస్తాయి.

(ఆ)ఈ చట్టాలు, నియమాలను రవాణా, పోలీసు శాఖల అధికారులు వారి, వారి పరిధిలలో అమలు చేస్తున్నారు.

(ఇ)అవునండీ. రహదార్లతో సహా అన్ని రోడ్లపైన ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న విషయం వాస్తవమే.

(ఈ) 2001 లో 8,248, 2002 లో 9,523, 2003 లో 9,679, 2004 లో 11,046 .

శ్రీమతి డి.కె.అరుణ : అధ్యక్షా, నేషనల్ హైవేస్ మీద రోడ్డు యాక్సిడెంటులు ప్రతి ఏడాదీ పెరిగిపోతున్నట్లుగా మంత్రిగారు ఇచ్చిన జవాబును బట్టి తెలుస్తున్నది. మోటారు వాహనాల చట్టం, కేంద్ర మోటారు వాహనాల నిబంధనలు, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల నిబంధనలలో ఉన్న నియమావళులు రహదార్లకు కూడా వర్తిస్తాయి అని మంత్రిగారు చెప్పారు. దీని ప్రకారం చూస్తే, ఆ నిబంధనలు ఎక్కడా అమలు జరగడం లేదు. మేము ప్రతిరోజు హైదరాబాద్--బెంగళూరు హైవే మీద ప్రయాణం చేస్తుంటాము.

ఉ. 10.30

ప్రతిరోజు ఆ రోడ్డు మీద ప్రయాణించడం జరుగుతోంది. అక్కడ ప్రయాణించే వారికి ప్రయాణం దినదినగండంగా మారుతోంది. ఈ హైవేస్ మీద ప్రయాణిస్తున్న లారీలు, హెవీ వెహికిల్స్, ప్రైవేట్ బస్సులు, ఆర్‌టిసి బస్సులు ఏవిధమైన ట్రాఫిక్ నిబంధనలను పాటించడంలేదు. హెవీ వెహికిల్స్ ఏ వైపు నుండి పోవాలి? వాటికి స్పీడ్ లిమిట్ వుందా? వీటన్నింటిని పరిశీలించడానికి, నియంత్రించడానికి ఏదయినా డిపార్ట్‌మెంట్ వుందా? స్పీడ్ చెక్ చేయడానికి చెక్ పోస్టులు వున్నాయా? రోడ్డు మీద, రోడ్ సైడ్ ఎక్కడపడితే అక్కడ లారీలను ఆపుతున్నారు. బస్సులు, లారీలను రిపెయిర్స్ కోసం రోడ్డు మధ్యన ఆపడం, రిపెయిర్ చేసిన తరువాత అక్కడ వుంచిన రాళ్లను తీసివేయకపోవడం వల్ల కూడా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. వాటిని నియంత్రించడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ యన్. సుబ్రహ్మణ్యం (సూళ్లూరుపేట): అధ్యక్షా, మద్రాస్, కోల్‌కత్తా నేషనల్ హైవే నంబర్ 5 నా నియోజకవర్గంలో 80 కిలోమీటర్ల రహదారి వుంది. ఈ రహదారిలో ఎక్కువగా వాహనాలు తిరుగుతూ వుంటాయి. గత నెల 25వ తేదీనాడు 8వ తరగతి విద్యార్థి బహిర్భూమికి వెళ్లి వస్తూ వుంటే ఒక కారు అతడిని గుద్దేసి వెళ్లిపోయింది. ఈ విధంగా నేషనల్ హై వే ప్రారంభించిన తరువాత 40 యాక్సిడెంట్స్ జరిగాయి. 20 యాక్సిడెంట్స్‌కు సంబంధించి ఏ వెహికిల్ గుద్దిందో కూడా తెలియడం లేదు. నేషనల్ హైవే మీద తిరిగే బస్సులకు, లారీలకు కెమెరాస్ వున్నాయి. చిన్న వెహికిల్స్‌కు కె మెరాస్ అరేంజ్ చేయకపోవడం వల్ల ఎవరు

యాక్సిడెంట్ చేసిందీ తెలియడం లేదు. చిన్న వెహికిల్స్‌ను కూడా ఐడెంటిఫై చేసే విధంగా కెమెరాస్ ఏర్పాటు చేసే ప్రతిపాదన నేషనల్ హైవేస్ మీద వుందా?

డాక్టర్ జి. కుతూహలమ్మ (వేపంజరి): అధ్యక్షా, వర్షాలు లేక కుంటల్లో , చెరువుల్లో నీరు రావడంలేదేమో గాని , రోడ్ల మీద రక్తపు మడుగులు ప్రవహిస్తున్నాయి. మా చిత్తూరు జిల్లాలో ఒకే పర్యాయం డజన్ల కొద్ది యాక్సిడెంట్స్ జరిగి మేధావులు, శాస్త్రజ్ఞులు, ప్రజలు అనేక మంది చనిపోయారు. కాణిపాకానికి, బెంగుళూరుకు వెళ్లే రహదారిలో యాక్సిడెంట్స్ జరిగి కుప్పలుకుప్పలుగా మనుషులు చనిపోతున్నారు. జిల్లా స్థాయిలో కాని, రాష్ట్ర స్థాయిలో కాని రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేస్తామని గతంలో చెప్పారు. కానీ యింతవరకు ఏ జిల్లాలో వేసిన దాఖలాలు కనపడవు. ఒక వేళ వేసి వుంటే పని ప్రారంభించలేదు. రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇమీడియేట్ మెడికల్ ఎయిడ్ వున్నట్లయితే రోడ్లపై యాక్సిడెంట్స్‌కు గురియైన వారికి అత్యవసర చికిత్స చేయడం ద్వారా చాలామంది ప్రాణాలు కాపాడే అవకాశం వుంది. మొబైల్ అంబులెన్స్, మొబైల్ మెడికల్ వ్యాన్ నేషనల్ హైవేస్‌పై తిరిగే ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్): అధ్యక్షా, రహదారులపై ట్రాఫిక్‌ను నియంత్రించడానికి నియమనిబంధనలేవీ లేవని అన్నారు. ఈనాడు నేషనల్ హైవేస్‌పై వేల కొలది ప్రమాదాలు జరుగుతున్నాయి. వేల ప్రమాదాలు జరుగుతున్నా నియంత్రణవైపు ప్రభుత్వం దృష్టి సారించకపోవడం విచారకరం . ఎందుకు ఈ విషయం గురించి ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించడం లేదు అనే దానికి నాకు జవాబు కావాలి. మోటర్ వాహనాల చట్టం, కేంద్ర వాహనాల చట్టం నియమనిబంధనలు, నియమావళి రహదార్లకు వర్తిస్తాయని అన్నారు. ఈ నియమావళిని టేబుల్ పైన పెడతారా? ఈ నియమావళి ద్వారా ప్రమాదాలను ఎంతవరకు అరికట్టగలుగుతున్నారు? ఎంతమందిపై కేసులను బుక్ చేశారు? ఎంతమందికి శిక్ష పడింది? ఈ చట్టం వల్ల లాభం ఏమిటి? ఈ విషయం చెప్పవలసిందిగా కోరుతున్నాను. పోలీసులు ప్రత్యేక వాహనాలలో ఈ రహదార్లపై పెట్రోలింగ్ చేస్తున్నారు. వారు ఏవిధంగా ఈ ప్రమాదాలను కంట్రోల్ చేస్తున్నారు? వారు చేస్తున్న పని ఏమయినా వుందా?

శ్రీ జి.యస్.యస్. శివాజీ (సోంపేట): అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రాష్ట్రంలో రోడ్స్ స్టాండర్డ్ ఎక్కువగా పెరిగింది. ఆ రోడ్లపై వాహనాలు నడిపే డ్రైవర్స్ తాలూకు స్టాండర్డ్ మాత్రం పెరగడం లేదు. గతంలో కూడా నేను యిదే సభలో మెన్షన్ చేశాను. అన్నిటి కంటే రాష్ట్రంలో సులువైన ఉద్యోగం డ్రైవర్ ఉద్యోగం . అటెండర్ ఉద్యోగం దొరకడం కూడా కష్టం . యాక్సిడెంట్స్ అయినప్పుడు వెరిఫై చేస్తే లైసెన్స్ లేకుండా నడిపే వారు ఎక్కువ యాక్సిడెంట్స్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అందువల్ల లైసెన్స్ విధానాన్ని కఠినతరం చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా? నూటికి నూరు పాళ్లు దాన్ని అమలుచేస్తే తప్ప ప్రమాదాల సంఖ్య తగ్గదు. రోజురోజుకు రోడ్స్ స్టాండర్డ్స్ పెరుగుతున్నాయి. ఇప్పటికైనా లైసెన్సింగ్ విధానానికి సంబంధించి సరియగు నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని డైరెక్ట్‌గా ప్రశ్నిస్తున్నాను. మనిషి ప్రాణాలు కాపాడడం ప్రభుత్వం యొక్క ప్రథమ కర్తవ్యం . మెదక్ జిల్లాలో నేషనల్ హైవే నంబర్ 7, 9 వున్నాయి. అక్కడ ప్రతి పది నిముషాలకు ఒక యాక్సిడెంట్ జరుగుతోంది. ప్రతి 20 కిలోమీటర్లకు ఒక చెక్ పాయింట్ ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా? రోడ్డు మీదకు వెళ్లాలంటేనే భయంగా వుంది. హెవీ వెహికిల్స్‌కు, లైట్ మోటర్ వెహికిల్స్‌కు, టు వీలర్స్‌కు , ఢిల్లీ మహానగరంలో ఏర్పాటు చేసిన విధంగా సపరేట్ ట్రాక్ ఏర్పాటు చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి వుందా?నిర్లక్ష్యంగా డ్రైవ్ చేసే వారి లైసెన్సులను పూర్తిగా క్యాన్సిల్ చేసి వారిని కఠినంగా శిక్షించాలని తమ ద్వారా కోరుతున్నాను. లైసెన్సు లేని వారు కూడా చాలామంది నేషనల్ హైవేస్‌పై నడుపుతున్నారు.

శ్రీ కె. జానారెడ్డి:  అధ్యక్షా, సభ్యులు చాలా సూచనలు చేశారు.  కొన్ని విషయాలకు సంబంధించి సమాచారం అడిగి వున్నారు.  ట్రాఫిక్ విషయమై ప్రత్యేకంగా నియమనిబంధనలు వున్నాయా అనేది వారి వుద్దేశమని నేను ఊహిస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు: యాక్సిడెంట్ పెరుగుతున్నాయి.  ట్రాఫిక్ రెగ్యులేట్ కావడం లేదు.

మిస్టర్ స్పీకర్: రాములుగారు, యాక్సిడెంట్స్ వివరాలు యియర్‌వైజ్ వున్నాయి, చూడండి.

శ్రీ కె. జానారెడ్డి:  మోటర్ వెహికిల్స్ యాక్ట్‌లో నిర్దేశించబడిన నియమాలు కొన్ని వున్నాయి.  దాని ప్రకారం మేము అమలు చేస్తున్నాము.  ప్రత్యేకంగా వేరే నియమాలు వ్రాయబడి లేవని మేము తెలియజేశాము.
ఉ. 10.40

ఆ నియమాలు ఏమిటని గౌరవ సభ్యులు అడిగేరు.  నియమావళి చాలా ఉంది.  మోటార్ వెహికిల్స్  చాప్టర్ 8లో ఉంది.  అందులో ముఖ్యంగా స్పీడ్ గురించి అడిగేరు.  Limits of the Speed, limits of  weight,  limitation of use, parking places, traffic signals, safety measures, wearing protected gear etc.,ఇలామీరు అడిగినవి చాలా ఉన్నాయి.  If you ask me to read it I will read it.  But I do not think it is necessary.

అధ్యక్షా, ప్రతి 20 కిలోమీటరుకు చెక్‌పోస్టులేవైనా ఉన్నాయా; డ్రైవింగ్ నిర్లక్ష్యం; లైసెన్సు విధానంలో కఠినమైన చర్యలు తీసుకోవడం, పోలీస్ పెట్రోలింగ్, రోడ్ సేఫ్టీ కమిటీ, మొబైల్ అంబులెన్సు గురించి సభ్యులు తెలియజేశారు.  ఇప్పుడున్న హైవే మీద పెట్రోలింగ్ చేస్తున్న వెహికిల్సు పార్కింగ్ చేయడంలో మొత్తం వెహికిల్సు జాం అయిపోయి, వాటిని పక్కకు తీయడం గాని, యాక్సిడెంట్సు జరిగినపుడు వెంటనే హాస్పిటల్సుకు చేరవెయ్యడం గాని, లేక ఎక్కడైనా డ్రైవర్సు కొట్టుకోవడం గాని, పార్కింగ్ తప్పుగా చేస్తే పక్కకు పెట్టడం గాని చేస్తుంది.  ఇప్పుడు మోటారు వెహికిల్సు ఇన్‌స్పెక్టర్సు స్థాయి నుంచి వాళ్లకు వాళ్లే తమ పరిధిలో వెహికిల్సు చెక్ చేయడం, నిబంధనలు ఉల్లంఘించిన వారి మీద కేసులు పెట్టడం జరుగుతోంది.  కాని మోటారు ఇన్‌స్పెక్టరు పరిధిలో ఎక్కువ డ్యూటీలు ఉండటం వల్ల  అన్నిటికీ అందుకోకపోవడం జరుగుతోంది.  అందుకని ఒక ప్రతిపాదన నా వద్ద వచ్చింది.  సాధ్యమైనంత త్వరలో దానిని ఆమోదించడానికి  చూస్తున్నాం. సుమారు అన్ని పోలీసు స్టేషన్లలోని ఎస్ఐ లకు అధికారాలు ఇచ్చి వాటిని అమలు చేయడానికి, చెక్ చేయడానికి ప్రభుత్వ పరిశీలనలో ఉంది.  సాధ్యమైనంత త్వరలో 3 వేల మంది ఎస్ఐ లకు ఈ అధికారాన్ని అందిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే డ్రైవింగు విషయంలో కఠినంగా ఉండి, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వాళ్లను ఉన్న యాక్టు ప్రకారం శిక్షించడం, రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయడం గురించి సభ్యులు ప్రస్తావించారు.  ఉన్న యాక్టు ప్రకారం కఠినంగా వ్యవహరిస్తూ, మార్పులు, చేర్పులు చేస్తూ, సేఫ్టీ కమిటీలను వేసి వారి సలహాలను, సూచనలను తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. వంశీకృష్ణ (అచ్చంపేట) :  అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది, నేషనల్ హైవేల పక్కన చాలా మద్యం షాపులు ఉన్నాయి.  వాటికి లైసెన్సులు రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?  అదే విధంగా యాక్సిడెంట్సు సర్వసాధారణంగా రాత్రి 2 నుంచి ఉదయం 6 గంటల లోపు అవుతున్నాయి.  ఎందుకంటే డ్రైవర్లు నిద్రావస్థలో ఉండటం, డ్రంకెన్ స్టేట్‌లో ఉండటం, స్పీడుతో ఓవర్‌టేక్ చేయడం వంటివి కారణాలు.  మద్యం షాపుల లైసెన్సులను రద్దు చేయాలి.  ప్రతి 50 కిలోమీటర్లకు బండి కండిషను చూసి, డ్రైవరు కండిషను చెక్ చేసే పాయింట్లు ఉండాలి.

డా. కె. నాగేష్ (ఆలేరు): అధ్యక్షా, ఈ రోడ్డు యాక్సిడెంట్సు వల్ల చాలా కుటుంబాలు అగమ్య గోచరంగా తయారవుతున్నాయి. దీనికి కారణాలను ఇన్వెస్టిగేట్ చేసి రిపోర్టు ఏదైనా తయారు చేస్తున్నారా? చాలా వరకూ ఈ యాక్సిడెంట్ ప్రోన్ విలేజీలలో హైవేల మీద గాని, గ్రామాలు ప్రవేశించే చోట గానీ జీబ్రా క్రాసింగ్స్ లేవు. కాబట్టి వాటిని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. రోడ్డు వైడెనింగ్ చేసేటపుడు 'టి' క్రాస్‌లు, చౌరస్తాల కోసం ఏర్పాట్లు చేయడం లేదు. అందువల్ల యాక్సిడెంట్సు అవుతున్నాయి. టర్నింగ్సులో యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలలో ఒకసైడే పెడుతున్నారు, రెండవ సైడు పెట్టడం లేదు. రెండువైపులా అక్కడా ఇక్కడా పెడితే ప్రయాణీకులకు ఈజీగా ఉంటుంది. అలాగే పెట్రోలు ట్యాంకుల వద్ద దాభాలు ఉంటున్నాయి. వాటి కోసం వెహికిల్సును రోడ్డు మీద పెట్టడం వల్ల యాక్సిడెంట్సు అవుతున్నాయి . ప్రతి 25 కిలో మీటర్లకు పెట్రోలు బంకులు పెట్టి, 10 ఎకరాలు కేటాయించి, రెస్ట్‌హౌసులను ఏర్పాటు చేస్తే యాక్సిడెంట్సును ఆపగలుగుతాము. అదే విధంగా హైవేల మీద స్పీడ్ కంట్రోల్ కోసం చీఫ్ ఇంజనీర్ అధ్యక్షతన ఏ జిల్లాలో హై వేలు పోతున్నాయో, ఆ జిల్లా కలెక్టరు లేక ఎస్‌పిని, ఆర్‌డిఓలను కమిటీలో వేసి, ప్రతి 3 నెలల కొకసారి రెవ్యూ చేసే అవకాశం ఉండాలి.

వరంగల్‌లో రీసెర్చి చేసిన పాయింట్సు చెబుతున్నాను అధ్యక్షా. పోలీసు పెట్రోలింగ్ కొరకు క్వాలిస్ వాహనాలను ఇస్తున్నారు. అవి ప్రతి 50 కిలోమీటర్ల పరిధిలో తిరుగుతున్నాయి. ప్రతి 25 కిలోమీటర్లకు ఒక క్వాలిస్ వాహనాన్ని పెట్టి, పోలీసులకు ఫైను వేసే అధికారాన్ని ఇస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. వారికి ఇచ్చిన వాహనంలో ఫస్ట్ ఎయిడ్ సౌకర్యం లేదు. ఆక్సిజన్ సిలిండరు లేదు. అవేం లేకుండా యాక్సిడెంట్ జరిగిన ప్రదేశానికి వెడితే, వాళ్లు ' జరగండి, జరగండి ' అని అనడం తప్ప చేయగలిగిందేమీ ఉండటం లేదు. అదే విధంగా హై వేల మీద క్రేన్సును పెట్టమని సజెస్టు చేస్తున్నాను. మనకు ఇనిస్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాఫిక్ ఎడ్యుకేషన్ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా ఏ గ్రామంలోనూ ఇప్పటి వరకూ ట్రైనింగ్ క్యాంపు పెట్టలేదు. ట్రైనింగ్ క్యాంప్సు పెట్టి, ఆ గ్రామాలలో అవేర్‌నెస్ తీసుకురావాలి. రోడ్డు ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి రెగ్యులర్‌గా బడ్జెట్ కేటాయించాలి. ఏదో ఉడతా భక్తిగా ఒకసారి ఇచ్చి వదిలేస్తే కాదు. ప్రతి సంవత్సరం బడ్జెటు కేటాయించాలి. ప్రతి హైవే మీద 50 కిలో మీటర్లకు ఒక చోట ట్రామా సెంటర్లను ఏర్పాటు చేయాలి. ఈ ట్రామా సెంటర్లు లేకపోవడం వల్ల యాక్సిడెంట్సు అయిన పొజిషన్‌లోనే పేషంట్సు చనిపోతున్నారు. వీటిని నేషనల్ హైవేలు అన్నిట్లో ఏర్పాటు చేయాలి.

శ్రీ డి. రమేష్ (మదనపల్లి): అధ్యక్షా, మా మదనపల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంది. మా నియోజకవర్గంలో మెయిన్ రోడ్డులో 1 లక్షా 20 వేల జనాభా ఉంది. అక్కడ ఎక్కువ యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. నియోజకవర్గం హెడ్ క్వార్టర్సులో అంబులెన్సు లేదు. ట్రాఫిక్ ఎక్కువగా ఉంది. బైపాస్ రోడ్డు ఏర్పాటు లేదు. అందువల్ల బైపాస్ రోడ్డును ఏర్పాటు చేయాలని, మదనపల్లి నియోజకవర్గంలో అంబులెన్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి (నర్సాపూర్): అధ్యక్షా, వెహికిల్సుకి రాత్రిపూట లైటింగ్ ఫోకస్ ఎక్కువగా ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు అర్థం కాని పరిస్థితులలో యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. గతంలో చూస్తే వాహనాల లైట్లకు సగం నలుపు రంగు వేసేవారు. ఇప్పుడు వేయడం లేదు. ఈ నిబంధనను స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయాల్సిన అవసరం ఉంది. స్టేట్ హైవేలను నేషనల్ హైవేల స్టాండర్డుకు పెంచినపుడే ఈ యాక్సిడెంట్సు తగ్గే అవకాశం ఉంటుంది. నర్సాపూర్, మెదక్, హైదరాబాద్, బోధన్ రూటు స్టాడర్డును పెంచాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రికాషనల్ బోర్డులను పెట్టాలి. అలా పెట్టకపోవడం వల్ల యాక్సిడెంట్సు అవుతున్నాయి. ఫారెస్టు ఏరియాలో టర్నింగ్సు చాలా ఉంటున్నాయి. ప్రికాషనల్ బోర్డులు పెట్టాలి.

శ్రీ డి.సి. గోవింద రెడ్డి (బద్వేల్) : అధ్యక్షా, ఈనాడు యాక్సిడెంట్సుకి ముఖ్య కారణం చూడాలి. ఎన్‌ఫోర్సుమెంట్, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ అనే 3 కారణాలున్నాయి. కాని ఇప్పుడు ముఖ్యంగా ఎన్‌ఫోర్సుమెంటులో ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు ఎక్కువగా రెవెన్యూ ఎర్నింగ్స్‌కి ఇంపార్టెన్సు ఇస్తోంది. వెహికిల్సు కండిషన్సు గాని, డ్రైవర్సు యొక్క స్థితిగతులు గాని

గమనించకపోవడం వల్ల యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. డ్రైవరు ఎన్ని గంటలు పని చేశాడన్నది ముఖ్యం. వెహికిల్సు కండిషనులో లేకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఉ 10 . 50

అది కాక రోడ్ కండిషన్స్‌కూడా చాలా ప్రధానకారణంగా ఉంది . కాబట్టి అన్ని యాంగిల్స్‌లో కూడా పరిశీలించాలని కోరుతున్నాను . ఎన్‌ఫోర్స్‌మెంట్ కేవలం ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కే కాకుండా పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఉండే అధికారులకు కూడా పర్మిషన్ ఇవ్వగలిగినపుడు యాక్సిడెంట్స్ నివారించడం సుగమం అవుతుంది .

శ్రీ పి కేశవ్ (ఉరవకొండ) ః స్పీకర్ సర్, యాక్సిడెంట్స్ చూస్తుంటే రోడ్స్ హెడ్ కౌంట్‌లాగా రోడ్ టెర్రర్ అని కాలం పెట్టి ఎంతమంది ఈరోజు చనిపోయారు అనే పరిస్థితికి వచ్చింది . ఈ పరిస్థితి బ్రాడ్‌గా చూస్తే డిపార్ట్‌మెంట్‌లో ఉన్న లిమిటెడ్ మ్యాన్ పవర్, రెండవది manifold increase of traffic over the last few years, time barred act etc. Sir, మ్యాన్‌పవర్ పెరగలేదు . టైం బార్డ్ యాక్ట్ రూల్స్ ఎక్కువగా ఉంది . ఈ నేపథ్యంలో కంట్రోల్ చేయాలంటే ఎడ్వాన్స్ టెక్నాలజీ యుటిలైజ్ చేసుకోవాలి . రాత్రివేళల్లో జరుగుతున్న యాక్సిడెంట్స్ చాలావరకు హై బీమ్డ్ లైట్లు కారణం . మెంబరుగారు హాఫ్ పెయింట్ అన్నారు . అది కాకుండా ఆటోమ్యాటిక్ డిప్పర్స్ యూజ్ చేయాలనేది గతంలో చర్చకు వచ్చింది . అది ఇంట్రడ్యూస్ చేస్తే ఎదురుగా లైట్ పడగానే ఆటోమ్యాటిక్‌గా డిప్పర్ పనిచేస్తుంది కాబట్టి రోడ్ క్లారిటీ ఉంటుంది . డ్రైవర్స్‌కు 20 సంవత్సరాలు రెన్యువల్ పెట్టేప్పటికి వాళ్లు రావడంలేదు . రిఫ్రెషర్ కోర్సు రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి మ్యాన్‌డేటరీ చేయాలి . యాక్సిడెంట్స్ అన్నీ కూడా నిలబడిన వెహికల్స్‌కు జరుగుతున్నాయి కాబట్టి వాటికి పార్కింగ్ లైసెన్స్ గానీ రెడ్ రిఫ్లెక్టరీ లైట్స్ గానీ ఉండాలి . ఇంకొకటి హెవీ వెహికల్స్ రెడ్ లైట్ పొజీషన్ మీద మ్యాన్‌డేటరీ రూల్స్ ఉన్నాయి కానీ అవి ఇంప్లిమెంట్ కావడంలేదు . కార్లు నడిపేవాళ్ల కండ్ల మీద పడే పరిస్థితి ఉంది . ఇంకొకటి మొబైల్ ట్రాఫికింగ్ వచ్చింది . ఉదాహరణకు మా అనంతపూర్ నుండి బయలుదేరి హైదరాబాద్ వచ్చే వరకు మనందరం సెల్‌ఫోన్ కాంటాక్ట్‌లో ఉంటున్నాము . అక్కడనుండి సేమ్ ఇన్‌స్ట్రుమెంట్ ....... అక్కడనుండి వచ్చేప్పుడు మధ్యలో ఏ యాక్సిడెంట్ జరిగినా, రన్ ఎవే ట్రాక్‌డౌన్ చేయడం చాలా సులభం . మనం విదేశాలకు వెళ్లినపుడు కూడా చూస్తున్నాము . టోల్‌గేట్ల దగ్గర ఆటోమ్యాటిక్ రికార్డింగ్ ఉంటుంది . ఆ టెక్నాలజీ ఇంప్లిమెంట్ చేసుకుంటే లిమిటెడ్ మ్యాన్ పవర్‌తో కూడా మనం ఎఫెక్టివ్‌గా చేయగలుగుతాము . యాక్సిడెంట్స్‌కు ప్రతి 50 కిలోమీటర్లకు ఒక సెల్‌ఫోన్ ఇస్తున్నారు . ఈ కిలోమీటర్లో యాక్సిడెంట్ అవుతుందని రాసుకుని పోలేరు . అలా కాకుండా స్టేట్‌వైడ్‌గా ఒకటే కామన్ సెల్ టోల్‌ఫ్రీ నెంబరు వెంటనే రీ కలక్షన్ ఉండే విధంగా ఒక నెంబరు ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది .

శ్రీమతి డి కె అరుణ ః అధ్యక్షా, ఈ హెవీ వెహికల్స్ హైవే మీద పోతున్నపుడు జనరల్‌గా లెఫ్ట్‌సైడ్ ఉండాలి . కానీ ఆ విధంగా ఎప్పుడూ ఉండదు, వారి ఇష్టం వచ్చిన విధంగా, ఇష్టం వచ్చినదారిలో పోవడం, రైట్‌సైడ్‌లో పోవడం జరుగుతున్నది . దీనిని నియంత్రించడానికి ప్రతి 50 కిలోమీటర్లకు కాకుండా ప్రతి 25 కిలోమీటర్లకు ఒక స్పెషల్ చెక్‌పోస్ట్, రూల్స్ పాటిస్తున్నారా లేదా అని పోలీసు పెట్రోలింగ్ తప్పకుండా పెట్టాలి . హైవే మీద విలేజిస్ వచ్చినపుడు స్పీడ్ బ్రేకర్స్ చాలా ఎత్తుగా వేయడం వలన వాహనాలు యాక్సిడెంట్స్‌కు గురవుతున్నాయి . అటువంటి చోట జీబ్రా లైన్స్ వేయడం వలన దగ్గరగా వస్తే గానీ తెలియని పరిస్థితి ఉంది . అది కూడా గమనించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఎవరయితే నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తారో , ఎవరయితే నియమాలను ఉల్లంఘిస్తారో అటువంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలనీ, డ్రైవింగ్ లైసెన్సులు క్యాన్సిల్ చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ కె జానారెడ్డి : అధ్యక్షా, ప్రస్తుతం ఉన్న చట్టాలను అనుసరించి నియంత్రణ జరుగుతోంది . కానీ పరిధి ఎక్కువగా ఉండడం మూలాన , అధికారులు చేరుకోవడంలో కొంత జాప్యం జరుగుతున్నది . అందుకని ఇప్పు మూడు వేల మంది పైన, ఎస్ ఐ, సబ్ ఇనస్పెక్టర్ లెవెల్ వారికి అధికారాలను డెలిగేట్ చేస్తూ, నియంత్రణ సక్రమంగా ఉండడానికి ఏర్పాటు చేస్తున్నాము . ఇది కేవలం పోలీసు డిపార్ట్‌మెంట్ ద్వారానే కాదు . అమలుచేయడానికి మోటార్ వెహికల్స్ యాక్ట్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ , పోలీసు డిపార్ట్‌మెంట్ ఈ మూడు శాఖల సమన్వయంతో అమలుచేయాల్సిన అవసరం ఉంది . ఆ విధంగానే అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది . అదేవిధంగా సభ్యులు చెప్పిన రూల్స్‌కు అనుగుణంగా, కొంత మార్పులు, రిఫ్రెషర్ కోర్సు విషయం, ట్రైనింగ్ విషయం, క్రాసింగ్ లెవెల్స్ పెట్టడానికి, రెస్ట్ హౌసెస్ ఏర్పాటుచేయడానికి , 50 కిలోమీటర్లు, 20 కిలోమీటర్లు చెక్‌పోస్టులు పెట్టడానికి, లైటింగ్ , హై లైటింగ్ వస్తున్న పరిస్థితులను గురించి ఈ క్షుణ్ణంగా పరిశీలించి సభ్యుల సూచనలు దృష్టిలో పెట్టుకుని కొన్ని విధానాలు ఏర్పాటుచేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాము . ఈ మూడు డిపార్ట్‌మెంట్స్ సమన్వయంతో చర్చించడానికి ఏర్పాటుచేస్తాము, దానితోపాటు కమిటీ లు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలలో ఏర్పాటుచేసి ఉన్న సభ్యులను పిలిచి, వారి సూచనలు తీసుకుని వారి అనుభవాలు దృష్టిలో ఉంచుకుని తగినవిధానం రూపొందించడం జరుగుతుంది .

## జీరో అవర్

శ్రీమతి పడాల అరుణ (గజపతినగరం) : 5 . 3 . 2005 న నా నియోజకవర్గంలో దొండపల్లి వద్ద ఇద్దరు అమ్మాయిలు చెరువులో పడి చనిపోయారు . పెద్ది రత్నవేణి, రౌతు పైడమ్మ అని ఎస్‌సి, ఎస్‌టి అమ్మాయిలు, ఇద్దరూ కూడా 9వ తరగతి చదువుతున్నారు . స్కూలుకు వెళ్లి వెనక్కు వచ్చి నీటి సదుపాయం హాస్టలులో లేనందున, బట్టలు పుతుక్కోడానికి చెరువుకు వెళ్లి కాలుజారి పడిపోతే, రెండవ అమ్మాయి చేయి అందించాలని అందించి తను కూడా జారి పడిపోయింది . ఇద్దరూ కూడా స్పాట్‌లో చనిపోయారు . వీరు చాలా నిరుపేద కుటుంబాలకు చెందినవారు . ఇది కాకుండా ఎస్‌సి అమ్మాయి రత్నవేణి చాలా పేద కుటుంబం, పైడమ్మ అనే అమ్మాయి తల్లిదండ్రులు గ్రామం వదిలి పైన మండలాలకు వెళ్లి బుట్టలు అల్లుకునే పరిస్థితిలో నిరుపేద స్థితిలో ఉండి, ఈ అమ్మాయిన చదివించుకుంటున్నారు . ఈ రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రు 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను . మా జిల్లాలో హాస్టల్స్‌లో నీటి సదుపాయం లేక బయటకు వెళ్లే పరిస్థితిలో ఉన్నారు . కాబట్టి ఈ ఎస్‌సి, ఎస్‌టి, బిసి హాస్టల్స్ కాంపోండ్ వాల్స్, నీటి సదుపాయం, బోర్లు వాటర్ ట్యాంకులు పెట్టాంచాల్సిన అవసరం ఉంది. మీద్వారా గౌరవ మంత్రివర్యులను, ముఖ్యమంత్రిగారిని I am requesting in this regard.

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ : స్పీకర్ సర్, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయం తప్పకుండా పరిశీలిస్తాను .

శ్రీమతి పి అరుణ : నేను ఇంకా పూర్తి చేయలేదు సర్ . దయచేసి గౌరవ మంత్రివర్యులను కోరేది ప్రతి హాస్టలుకు కాంపోండ్ వాల్స్, డ్రింకింగ్ వాటర్ తప్పకుండా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ డి. ఎస్ రెడ్యానాయక్ : నోట్ చేసుకున్నాను . పరిశీలిస్తాము .

శ్రీ కె అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): స్పీకర్ సర్, మేము చెప్పిన రెండుపేర్లు మంత్రిగారిని చెప్పమనండి .

మిస్టర్ స్పీకర్ : సంబంధిత మంత్రిగారికి పంపుతారు . కూర్చోండి .

**ఉ.11.00**

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా నేను ప్రస్తావించబోయే అంశం రెవిన్యూ మంత్రిగారు, పోలీసు మంత్రిగారూ, ఇద్దరూ చూడవలసిన అంశం. పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం రూరల్ మండలం లోని గొల్లవాని తిప్ప గ్రామానికి సంబంధించింది. ఈ రోజు పత్రికలలో కూడా వచ్చింది. ' పైశాచికం – భూములు పంచమన్న పేదలపై పోలీసుల జులుం ', ' మహిళల జుట్టు పట్టుకుని ఈడ్చిన కిరాతకం, 500 మంది అరెస్ట్ '. ఇది 1500 ఎకరాల భూమికి సంబంధించిన అంశం.

అగ్రికల్చర్ కార్పొరేషన్‌కు 1921లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆ భూమిని ఇచ్చింది. దానికి సంబంధించి, నిబంధనలను ఉల్లంఘించారని, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని హైకోర్టు చెప్పింది. కొంతమంది భూస్వాములు హైకోర్టుకు వెళ్లారు. ' మీరు డీవియేట్ అయ్యారు, మీకు హక్కు లేదు, ప్రభుత్వానికి ఆ భూమిని స్వాధీనం చేయాలని ' హైకోర్టు తేల్చి చెప్పింది. ఎం.ఆర్.ఓ. గారు పేపర్ల మీద ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారు. పేదలు వెళ్లి, మాకు ఆ భూమిని పంచమని అడిగితే, లాఠీలతో కొట్టారు, తలలు పట్టుకుని ఈడ్చారు. మరి మీరేమో 'ఇందిర ప్రభ' పథకం ద్వారా ఆ భూములు పంచుతామని చెప్పారు. ఆ ప్రకారంగా ఇవ్వండి. అన్న వస్త్రాల కోసం వెళితే, ఉన్న వస్త్రాలు కూడా పోయినట్లుగా వుంది వారి పరిస్థితి.

మీరు చేస్తామన్న పనే చెయ్యమని అంటున్నాము. మీరు ఈ రకంగా మహిళలని కూడా చూడకుండా వారిని జుట్టు పట్టుకుని ఈడ్చి కొట్టడం న్యాయం కాదు. అక్కడ వున్న వారందరూ దళితులు, పేదలు. అటువంటి దళితులు, పేదలు భూములను ఇవ్వమంటే మీరు వారికి ఇస్తున్నారా లేక ఇంకా భూస్వాముల దగ్గరే వుంచుతారా ? అది 1500 ఎకరాల భూమి. ఒకసారి మా హోమ్ మినిస్టర్ గారు జిల్లా సమీక్షా సమావేశంలో చెప్పారు, ' మీరు జెండాలు పాతవద్దు, మీరు భూమిని చూపిస్తే ఇస్తామని అన్నారు. హైకోర్టు చెప్పింది, భూములను చూపించింది. భూస్వాములు అందులో రొయ్యలు పెంచుతున్నారు. దానిని పొలాలు కూడా చేసుకున్నారు. మీరు ఇందిరా ప్రభ అని, మరొకటని అంటున్నారు. మీరు పేదలకు ఆ భూమిని పంచుతారా లేదా ? పేదలని దెబ్బలు కొట్టడం ఎట్లా కరెక్ట్ ? జుట్టు పట్టుకుని ఈడ్చడం ఎట్లా కరెక్ట్ ? ఈ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, ఇందిరా ప్రభ మీద మీకు చిత్తశుద్ధి వుంటే, ఖచ్చితంగా ఏ పద్ధతులలో దీనిని పరిష్కరిస్తారో చెప్పాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వ భూమి, భూమి పంపిణీ, ఇంకా ఇతర విషయాలను గురించి చెప్పారు, నేను వాటిని గురించి తెలుసుకుంటాను. అక్కడ పోలీసుల చర్యల గురించి చెప్పారు, దాని గురించి కూడా తెలుసుకుని, తప్పకుండా న్యాయం జరిగేటట్లు చూస్తాను.

శ్రీ రవీంద్ర కుమార్ రమావత్ (దేవరకొండ): అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ వ్యవస్థలో గల జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూళ్లలో కాని, గ్రామ పంచాయతీలలో కాని పనిచేసే పార్ట్ టైమ్ కంటింజెంట్ ఉద్యోగస్తులకు సంబంధించిన విషయం. 25 సంవత్సరాల క్రితం అందరికీ విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయుడు, ఒక పార్ట్ టైమ్ అటెండర్ చొప్పున నియమించింది. ఈ రోజు వరకూ వారు అనేక రకాలైన కష్టాలు పడుతూ, ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అక్కడే వుండి, వెట్టి చాకిరీ చేస్తూ, ఇప్పటి వరకూ కూడా నెలకు చాలీచాలకుండా ప్రభుత్వం చెల్లించే కేవలం రు.780/– జీతంతో సరిపెట్టుకుని అనేక అవస్థలు పడుతున్నారు.

వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయమని చాలా కమిటీలు సిఫార్సు చేసాయి కూడా. 1974వ సంవత్సరంలో పే కమిషన్ ఏర్పాటు చేస్తే, ప్రసాద్ కమిటీ, నరసింహం కమిటీలు వీరి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని సిఫార్సులు చేయడం కూడా

జరిగింది. 1994వ సంవత్సరంలో పార్ట్ టైమ్ అటెండర్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని 11 రోజుల పాటు సమ్మె చేసిన సందర్భంలో ఎ.వి.ఎస్. రెడ్డి గారి ఆధ్వర్యంలో హై పవర్ కమిటీని ఏర్పాటు చేసారు. వారు కూడా పార్ట్ టైమ్ అటెండర్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసారు. కాని ఇంత వరకూ రెగ్యులరైజ్ చేయలేదు. అందువల్ల, ఇప్పటి వరకూ చాలీ చాలని జీతాలతో వెట్టి చాకిరీ చేస్తున్న వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి ః అధ్యక్షా, ఈ మధ్యనే ఈ సంఘాల వారు ముఖ్యమంత్రి గారిని కలసి వినతి పత్రాలను ఇవ్వడం కూడా జరిగింది, వాటిని పరిశీలన చేయడం జరుగుతోంది.

**SRI AKBARUDDIN OWAISI :** Sir, I want to say a few words with regard to traffic jam in the city of Hyderabad.

Sir, Hyderabad city has became a capital for vehicular traffic. Sir, in the city we have traffic jams throughout the day and especially in peak hours the frequency of such traffic jams found to be more. The reasons for traffic jams are found to be more, such as, lack of planning on the roads, lack of fly-overs at required places, narrow roads, insufficient signaling systems and insufficient traffic police personnel etc.

Sir, it is surprising that Hyderabad city has got only 6% of the space earmarked for roads. Any city should have 14% of its space earmarked for roads, so as to have a smooth flow of traffic, but it is unfortunate we have got only 6% of space earmarked for roads. Sir, apart from that, the number of vehicles in Hyderabad city were found to be 18.15 lakhs. In addition to this, every year 2.5 lakh new vehicles are being registered, with the result, we are roughly adding 10% more vehicles every year. Sir, with regard to vehicle population per Kilometere, Hyderabad city stands in the country. It is 2300 vehicles per kilometre.

Sir, the total traffic junctions in Hyderabad city are 400 and out of these 400 we have got traffic signals only at 85 places. It is unfortunate that even out of these 85 traffic signals, 60% are not working and only 40% are found to be operational. Sir, the main reason for the traffic jam is, 70% of the people of Hyderabad city use private vehicles for transport and only 30% are dependent on Government transport. This 70% means nearly 30 lakh people and to provide transport to them another 2700 buses are needed and APSRTC is not in a position to provide such a huge number of buses.

Sir, with regard to pollution, I have information with me that every year in the Hyderabad city 1600 tonnes of pollution has been emitted into the atmosphere. Sir, in Hyderabad city, we have one crore of population and 18 lakhs of vehicles, but there are only 1400 police officials to monitor and regulate traffic in the city. Sir, out of that, 10 police officials are getting retired every month and no recruitment is being carried out to fill-up such vacancies, which in turn, further worsens the situation. Sir, the deaths due to road accidents in Hyderabad city from first January to 8th March are 184.

Sir, the responsibility of traffic police is to regulate the traffic, but somehow they are not doing that job. But they are more interested in issuing challans. Sir, it is surprising to know that last year, i.e., during 2004, the money collected in Hyderabad city by way of challans was Rs.16.00 crores. Sir, we have 400 junctions but only 85 traffic signals, out of which only 60% are not working, but we have collected Rs.16 crores by way of challans. Sir, why not this money be spent on repairing the signals? But some how it was not spent like that.

Sir, regulating traffic is a collective responsibility of four departments, namely, Municipal Administration, RTA, Traffic Polic and APSRTC. It is unfortunate that co-ordination is laking among these four departments. Sir, we can witness traffic jams everywhere in Hyderabad city. Panjagutta, Ameerpet, Musheerabad, Himayathnagar, Chikkadapalli, Charminar, Begum Bazar, Afzalgunj etc.,... in every place we can witness these traffic jams. Sir, a few months ago, the Hon'ble Home Minister had called meeting of all the officials regarding traffic jam. Through you, I would like to know from him as to what decisions were taken at that meeting ? Sir, we are having 2.5 lakh old vehicles and out of that 70% are the Government vehicles. Sir, in Japan, the Government has come up with a novel idea. They made a rule stating that every car should be out of the streets for one day. Every car should be rested for one day. Then only registration is being done. Sir, through you, I would like to request the Government to come up with such ideas, so as to reduce the extent of pollution. The Government should think of both long term and short-term measures in this regard.

ఉ.11.10

Shiva Rathri

پولیس غریب بنڈی والوں کو اور چھوٹے' چھوٹے کاروبار کرنے والے لوگوں کو چالانات کرتی ہے -

Look at the guts of those police officials. I will really admire them. MLAs' Colony Road is there. Ministers' Colony Road is there. Oris is occupying parking on both sides of these Roads. Ministers go from there.

چالانات غریب لوگوں کو کیا جاتا ہے- شیو راتری کے دن ہمارے ہندو بھائی روزہ رہتے ہیں اس دن میوہ فروش اور غریب لوگ ٹھیلا بنڈیوں پر میوہ رکھکر فروخت کرتے ہیں ان غریب لوگوں کو پولیس چالانات کرتی ہے- یہ فوٹو معظم جاہی مارکٹ کے پاس کی ہے دیکھیے پولیس کس طریقہ سے غریب لوگوں کے ساتھ برتاؤ کر رہی ہے- ان تمام چیزوں کو حکومت دیکھ کر اس پر فوری کاروائی کرے-

MR. SPEAKER: Do you want to convene a meeting?

SRI AKBARUDDIN OWAISI: My request is that regulation of traffic is the responsibility of the Traffic Police. RTA should be given the responsibility of chalan and not to the Traffic Police. The Traffic Police only regulate traffic. Just for the sake of money the traffic police is harassing the public and it is leading to corruption.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, ఒవైసీగారు నలుగురు మంత్రులకు సంబంధించింది తెలియజేశారు. ఏ మంత్రి గారు చెప్పాలి? అయినా కలెక్టివ్ రెస్పాన్సిబిలిటి కాబట్టి మేము అన్ని డిపార్ట్‌మెంట్లనూ కోఆర్డినేట్ చేసి వారిచ్చిన సూచనలు, సలహాలు దృష్టిలో పెట్టుకొని వారు చెప్పిన అభియోగాలు దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీస్ ఫోర్స్ పెంచి సిగ్నల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా ఉండే విధంగా ప్రభుత్వం ఆలోచించి పరిశీలించి ఏర్పాటు చేస్తుంది. ఒక సమావేశం కూడా ఏర్పాటు చేసి వారిని పిలిచి వారి సలహాలు కూడా తీసుకుంటాము.

SRI AKBARUDDIN OWAISI: Chief Minister should call for a meeting.

MR. SPEAKER: The Government have agreed for the same. This is Zero Hour.

శ్రీ ఇ.రాజేందర్ః అధ్యక్షా, గోరుచుట్టు మీద రోకలి పోటులా నిన్న కురిసిన వడగండ్ల వాన రంగారెడ్డి జిల్లాలోని షామీర్‌పేట, మేడ్చల్, కీసర మండలాలలోనే కాకుండా మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్తపేట మండలంలో మొత్తం ఈ నాలుగు మండలాల్లో ద్రాక్ష తోటలు వడగండ్ల వానకు సర్వనాశనమయ్యాయి. ఒక్కో ఎకరం మీద రెండు నుండి మూడు లక్షల రూపాయల వరకూ కొనడానికి తయారుగా ఉన్నారు. వారంతా యు.కె. కి ఎక్స్‌పోర్ట్ చేయడం కోసం ఎంతో ఆశతో ఉన్నారు. అయితే గ్రామంలో నిన్నటి వడగండ్ల వాన వల్ల వారి ఆశలన్నీ అడిఆసలయ్యాయి. గతంలో తెలంగాణాలో ఆదిలాబాద్‌లో ఈ విధంగా జరిగిన నష్టానికి ప్రభుత్వం స్పందించి రు.9 కోట్లు సహాయం చేసింది. అదే విధంగా, నిన్న కురిసిన వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతాంగానికి ప్రత్యేకంగా సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాము. సంబంధిత రిపోర్ట్ వచ్చిన తరువాత ప్రభుత్వం ప్రాపర్‌గా యాక్ట్ చేస్తుంది.

మిస్టర్ స్పీకర్ః రిలీఫ్ త్వరగా కావాలని అడిగారు.

Sri Dharmana Prasada Rao : Yes

శ్రీ జి. కిషన్ రెడ్డిః విశాఖ స్టీల్ ప్లాంట్‌లో నిర్వాసితులకు ఉద్యోగాల విషయంలో అవకతవకలు జరిగాయి. అనేక వందల ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో ఎదురు చూశారు. ఈ పరిస్థితిలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రక్కన నిర్మాణానికి ఉద్దేశించిన గంగవరం పోర్ట్ దగ్గర, అక్కడ దిబ్బపాలెం, కర్లపాలెం రెండు గ్రామాల్లో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. పరిసర ప్రాంతాలలో కొంత మంది రాజకీయ నాయకులు ప్రభుత్వ భూమిని ఆక్యుపై చేసుకొని చిన్న చిన్న ఇళ్లు కట్టి, వీరంతా పేద ప్రజలకు రు.40,000, రు.50,000లకు ఆ ఇళ్లు అమ్మారు. వారితో మీరు ఇళ్లు కొనండి, తరువాత ఈ భూమిని ప్రభుత్వం అక్వైర్ చేసుకోబోతుంది. పోర్ట్ కట్టబోతుంది. అప్పుడు మీ అందరికి ఉద్యోగాలు వస్తాయని చెప్పి ఈనాడు వందలాది ఇళ్లు అలా అమ్మి దాదాపు రు.1.60 కోట్లు వసూలు చేశారు. అక్కడ 144 సెక్షన్ కూడా పెట్టారు. రెండు గ్రామాల మధ్య ఘర్షణ జరిగింది. ఆడవారికి దెబ్బలు కూడా తగిలాయి. పత్రికలలో చూస్తే ఒక పేజీ ఫుల్ స్టోరీ వేశారు. అధికార పార్టీకి చెందిన నాయకులు కొందరు అక్కడ ప్రభుత్వ భూములను ఆక్రమణ చేసుకొని కాలనీలు కట్టారు. చిన్న చిన్న ఇళ్లు కట్టి పేద ప్రజలకు అమ్ముకొని ఈ విధంగా చేశారు. ప్రభుత్వం వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకొని నిజంగా అవసరమయితే, పేద ప్రజలకు పంపిణీ చేయాలి. భూమి ఆక్రమణ విషయంలో యం.ఆర్.ఓ, మిగతా అధికారులు కుమ్మక్కయినారు. ఆ విధంగా కలెక్టర్ స్టేట్‌మెంట్ కూడా ఉంది. సదరు పేపర్స్ అన్నీ కూడా తమ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తాను. దయచేసి ఈ గంగవరం పోర్ట్ దగ్గర ఉన్న పేద ప్రజల భూమిని ప్రభుత్వం కాపాడి పేదలకు అన్యాయం జరగకుండా చూడాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జె. రాంమోహన్‌రావుః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. సరైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. రాములుః ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా తెలియచేసేదేమంటే, ఇది చిన్న విషయమే. అయినా ముఖ్యమయిన విషయం. పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన విషయం. ఎలక్ట్రిసిటిలో పోల్ టాక్స్ పెట్టారు. కంబా టాక్స్ అంటారు. కేబుల్ టి.వి. ఆపరేటర్స్ వైర్లను తీసుకుపోతున్నారు. దానికి టాక్స్ పెట్టారు. కట్టలేదన్న నెపంతోవారి కనెక్షన్స్ కట్ చేస్తున్నారు. దీని ఇంపార్టెన్స్ ఏమంటే, మనకు ఏ ప్రొసీడింగ్స్ జరుగుతున్నాయో, న్యూస్ ఛానల్స్ ఉన్నాయో, అవన్నీ కూడా రూరల్ ఆంధ్ర ప్రదేశ్‌లో కట్ అవుతున్నాయి. ఒక్క రూపాయి, రెండు రూపాయల టాక్స్ కోసం పోల్స్‌మీద వైర్లు కట్ చేసి ఈ న్యూస్ ఛానల్స్, ఎంటర్‌టైన్‌మెంట్ ఛానల్స్ వారి కార్యక్రమాలు కొనసాగించడం కోసం, ఇప్పుడు ఇక్కడ విచారిస్తామని అనకుండా టాక్స్ ఎత్తివేసున్నామనీ, పోల్ టాక్స్, ఎలక్ట్రిసిటి కంబా టాక్స్ తీసివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారు నోట్ చేసుకున్నామని అనకుండా దీనికి సంబంధించి అనౌన్స్ చేయమనండి. ఒక్క మెట్‌పల్లిలోనే కాదు. మొత్తం రాష్ట్రం అంతా పోల్ టాక్స్ వల్ల కేబుల్ టి.వి. ఆపరేటర్స్ ఈ సమాచారాలను, ముఖ్యంగా అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌ని రూరల్ ఆంధ్రప్రదేశ్‌లో టెలికాస్ట్ చేయడం లేదు. ఏ మంత్రిగారూ వ్రాసుకోలేదు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః నేను నోట్ చేసుకున్నాను. పోల్ టాక్స్ కట్టాలి. వారు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాము.

డా. సిహెచ్. వంశీకృష్ణః ఎన్నికల ముందు గత ప్రభుత్వం అచ్చంపేట నియోజకవర్గంలో హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న సివిల్ హాస్పిటల్‌ని కొత్తగా శాంక్షన్ చేసామని, ఉన్న పాత బిల్డింగ్‌ని కూలగొట్టడం జరిగింది. దీనికి ఒక సామెత ఉంది కొండ నాలుకకి మందు పెడితే ఉన్న నాలుక ఊసిపోయినట్లుగా కొత్త బిల్డింగ్ శాంక్షన్ చేయమంటే, పాత బిల్డింగ్ కూలగొట్టడం ఏమిటి? శాంక్షన్ చేస్తున్నామని చెప్పి తరువాత బడ్జెట్ లేదన్నారు. ఉన్న బిల్డింగ్ కూలగొట్టారు. ఒక హాలులో ఆసుపత్రిని నిర్వహిస్తున్నారు. సింగిల్ హాలులోనే అవుట్ పేషంట్స్, ఇన్ పేషంట్స్ అంతా అక్కడే జరుగుతోంది. లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ సౌకర్యం ఏమీ లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్త బిల్డింగ్ శాంక్షన్‌కి బడ్జెట్ రిలీజు చేసి వెంటనే అక్కడ ఉన్న ఏజెన్సీ, నోటిఫైడ్ ఏజెన్సీ ఏరియాని, బ్యాక్‌వర్డ్ రిమోట్ ఏరియాని, గత ప్రభుత్వం నెగ్లెక్ట్ చేసిన ఏరియాని కాపాడాలి. ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఉన్న

వారంతా ఎస్.సి., ఎస్.టి, బి.సి., ఇ.బి.సి., ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్, వారికంతా ఎంతో ఇబ్బంది ఉంది. రక్తహీనత, మలేరియా, టైఫాయిడ్ వారున్నారు. చాలా మంది గర్భిణీ స్త్రీలు రక్తహీనతవారు డెలివరీ కాక , సిజేరియన్ అయితే బ్లడ్ దొరకని పరిస్థితి ఉంది. హైదరాబాదు, మహబూబ్‌నగర్ వెళ్లాలంటే, దాదాపు 150 కి.మీ. ప్రయాణం చేయాలి. దీనికితోడుగా, అక్కడున్న బిల్డింగ్‌ని అప్‌గ్రేడ్ చేసి ఏరియా హాస్పటల్ క్రింద కన్‌వర్ట్ చేసి ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తులో తీసుకువచ్చే విధంగా, బ్లడ్ బ్యాంక్ శాంక్షన్ చేసి త్వరలో బిల్డింగ్ పూర్తి చేస్తే అక్కడ ప్రాంత ప్రజలకు న్యాయం చేసిన వారవుతారని, ఈ విషయాన్ని తమద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ఆ ఏరియా అందరికి తెలిసిందే.
ఉ.11.20

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొన్నాను. సంబంధిత శాఖకు ఆదేశాలు ఇస్తాను.

శ్రీ కె. కోనప్ప (సిర్పూరు) :- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని పేపర్ మిల్‌లోని కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన సమస్య గురించి ప్రస్తావిస్తాను. ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని ఆదేశిస్తూ, 13.6.2000న, 263 నెం. జి.ఓ.ను, 26.11.2002న524 నెం. జి.ఓ.ను, జారీచేసింది. వీటిపై యాజమాన్యాలు కోర్టుకి వెళ్లి స్టే ఆర్డర్లను తెచ్చుకొని, ఈ జీ.ఓ.లను అమలు చేయకుండా రకరకాల సాకు చూపిస్తున్నారు. దీని వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతోంది. 27.1.2005న 40 నెం. జి.ఓ. ప్రకారం మళ్లీ వేతనాలు పెంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. యాజమాన్యాలు స్టే పొంది వేతనాలు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వాధికారులు ఈ జి.ఓ.ల అమలు నిమిత్తం ఎందుకు పనిచేయడంలేదు. కోర్టులో స్టే ఉంటే, ఆ స్టే ని వెకేట్ చేయించడానికి అధికారులు ఎందుకు ప్రయత్నించడంలేదని అడుగుతున్నాను. ఇప్పటికైనా ఈ జి.ఓ.లు అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నాలుగు సంవత్సరాల నుండి జి.ఓ.లు జారీ అవుతున్నా, వీరికి కనీస వేతనాలు రావడం లేదు.

శ్రీ జె.రామ్మోహనరావు :- అధ్యక్షా, నోట్ చేసుకొన్నాను. తగిన చర్యలు తీసుకొంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, ఇది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేసే 4500మంది కాంట్రాక్టు లెక్చరర్లకు సంబంధించిన సమస్య. కమీషనర్ గారు ఎస్.వి.ఆర్.1234/2130/2004 నెంబరుతో ఆదేశాలు జారీ చేశారు. దాని ప్రకారంగా..........

మిస్టర్ స్పీకర్ :- పిటీషన్ పంపించండి.

(సభ్యులు పిటీషన్‌ని గౌరవ సభాపతికి అందజేశారు)

MR.SPEAKER : All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy of the Annual Report and Accounts of Northern Power Distribution Company of Andhra Pradesh Limited in compliance with Sections 617, 619(A) and 619(B) of the Companies Act, 1956.

## 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **XXXV** **(35)** – గృహ నిర్మాణం

అభ్యర్థన నెం. **XXXIII** **(33)** – గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం. **XXXIV** **(34)** – మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం

అభ్యర్థన నెం. **XI (11)** – అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం

(ప్రతిపాదించబడినవి)

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS) (DEPUTISING THE CHIEF MINISTER) : Sir, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.2191,31,94,000/- under Demand No.XXXV (35) - Energy".

SRI PONNALA LAKSHMAIAH (MINISTER FOR MAJOR IRRIGATION): Sir, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.7847,30,90,000/- under Demand No.XXXIII (33) - Major and Medium Irrigation".

DR. A. CHANDRA SEKHAR (MINISTER FOR MINOR IRRIGATION): Sir, I beg to move:

"that the Government be granted a sum not exceeding 622,10,48,000/- under Demand No. XXXIV 934) - Minor Irrigation".

SRI JAKKAMPUDI RAMAMOHAN RAO (MINISTER FOR ROADS AND BUILDINGS): Sir, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.1362,79,29,000/- under Demand No.XI(11) - Roads, Buildings and Ports".

MR. SPEAKER: Demands moved. Cut Motions 299 to 663 are deemed to have been moved.

## ప్రకటనలు

**1. 2005, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన, పరిశోధనల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు**

**మరియు**

**2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు**

**(సవరణల స్వీకరణకు సంబంధించి)**

**2. 19వ శాసన సభ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సము గురించి**

1) I am to announce to the House that the following Bills will be taken up for consideration by the Assembly in the Evening Sitting tomorrow the 11th March, 2005. The amendments to the Bills will be received upto 05.00 PM today ie., 10.03.2005.

i) The National Academy of Legal Status and Research University (Amendment) Bill, 2005.

ii) The Andhra Pradesh Value Added Tax ie., VAT Bill, 2005.

## 2. 19వ శాసన సభ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవము గురించి

2) I am also to announce to the House that all the Hon'ble Members of the Legislative Assembly are informed that 19th Legislature's Sports Meet, 2005 will be inaugurated by the Hon'ble Chief Minister at 04.15 PM today ie., 10th March, 2005 at Lal Bahadur Stadium, Hyderabad. All the Members are requested to attend and participate in the inaugural function.

Now Tea break for ten minutes.

(The House then adjourned at 11.25 AM for Tea)

**AFTER THE TEA BREAK THE HOUSE REASSEMBLED AT11.44 A.M. WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR**

## లఘు చర్చ

## రాజోలిబండ మళ్లింపు పథకం ఉన్న ప్రదేశంలో మినీ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్ట్ నిర్మాణం గురించి

MR.SPEAKER: Now, let us take up short discussion. As assured in the meeting, we are taking up short discussion. Short Discussions have to be very specific. టైం schedule ఉంది. చాలా మంది సభ్యులు మాట్లాడతాం అంటున్నారు. Tentatively, I have fixed up time. తెలుగు దేశం 20 మినిట్స్, కాంగ్రెస్ 20 మినిట్స్, టిఆర్ఎస్ 10 మినిట్స్, సిపిఎమ్. 10 మినిట్స్, CPI 10 minutes, బిజెపి 10 మినిట్స్, ఎస్.పి 10 మినిట్స్, Independents 10 minutes, and followed by the reply by the Minister. 20 నిమిషాలు మాత్రమే ఇవ్వడం జరిగింది.

(INTERRUPTIONS FROM DR.N.JANARDHANA REDDY, TDP)

Unless I maintain the time schedule, it will not be possible. I am telling you Janardhana Reddy Garu. I have given you 20 minutes time. First bell, second bell and third bell. After that, the mike will be withdrawn. You please start now.

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు): అధ్యక్షా, ఇదే హౌస్‌లో ఇదే ఆర్‌డిఎస్ అంశం మీద దినాల కొలదీ చర్చించడం జరిగింది. శాసన సభా కమిటీలు, హౌస్ కమిటీలు వేశారు. పాలమూరు ప్రాజెక్టు వెనుకబడిన జిల్లాలకు చెందిన ప్రాజెక్టు. దీని గురించి సరైన సమాధానం రాబట్టుకోవలసిన అవసరం ఉంది. గౌరవ సభ్యులను నేను మీ ద్వారా వేడుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇది షార్ట్ డిస్కషన్ . ఆ రోజు మీరు అడ్జోర్న్‌మెంట్ మోషన్ మీద రిక్వెస్టు చేశారు. కాబట్టి ఎజెండాను పక్కన పెట్టి దీనిని టేకప్ చేశాం . అందరు సభ్యులూ మాట్లాడాలి. నేను 20 నిమిషాలు మాత్రమే టైం ఇస్తాను. మూడు సార్లు బెల్ కొట్టడం జరుగుతుంది వెంటనే స్టాప్ చేయాల్సి ఉంటుంది.

•డా ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, రాజోలిబండ డైవర్షన్ స్కీం ఇది. ఎర్త్ వైల్ హైదరాబాద్ స్టేట్‌లో ఆ నాడు నిజాం నవాబు 1347 ఫసలీ 1938 వ సంవత్సరంలో దీని నిర్మాణం చేపట్టడం జరిగింది. "The Government of Madras have agreed to our construction. Constructing an anicut across the river Tungabhadra near Rajolibanda village, 80 miles below the site of Mallapuram Reservoir and for canal on the left bank therefrom for irrigation in Hyderabad territory and to treat this diversion scheme on equal status with Madras-Kurnool-Kadapa Canal" Sir. దీనిలో ఇక్కడ స్పష్టంగా పేర్కొన్నారు. "As the Madras Government have now agreed to our construction of this anicut, it is very important to start the work immediately in order to establish our rights in the waters of the river". మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. The crest of the anicut is fixed at 1090.5 and 4 ½ feet fall in Shutters sectors are proposed to be installed with their top at 1095. దీనిని దృష్టిలో ఉంచుకోవాలని వారికి మనవి చేస్తు న్నాను. రాజోలు బండ వద్ద స్కీమ్‌ను ఈ విధంగా రూపొందించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇది ఆర్‌డిఎస్ . దీని కెపాసిటీ 850 క్యూసెక్స్ వాటర్ వచ్చే విధంగా తుంగభద్ర రివర్ మీద 143 కి.మీ కెనాల్‌ను నిర్మించడం జరిగింది. 15 విలేజ్‌లు కర్ణాటకలో , 75 ovillages మహబూబ్ నగర్‌లో, 4 విలేజ్‌లు కర్నూలు జిల్లాలో పారే విధంగా ఇది ఉంది. కర్ణాటకలో 420 కి.మీ ఇది పోతుంది. కర్ణాటకలో 5,879 ఎకరాలు నీరు పారాలి. ఆంధ్రలో 4300 నుండి 143 కి.మీ వరకు ఇది పోతుంది. ఇది 87,500 ఎకరాలు పారాలి. ఖరీఫ్‌లో 35 వేలు, రాబీలో 47 వేలు రెండు సీజన్లలో 4560 ఎకరాలకు నీరు రావాలని ఆ రోజు నిర్ణయించడం జరిగిందని మనవి చేస్తున్నాను. వాటర్ ఎలకేషన్ యాజ్‌పర్ కెడబ్ల్యుడిటి బచావత్ అవార్డ్ ప్రకారం 17.10 టిఎమ్‌సి, ఎపి, కర్ణాటకులు కలసి ఆర్‌డిఎస్‌కి ఇవ్వడం జరిగింది. ఎపి కి 15.9 టిఎమ్‌సి, కర్ణాటక ఏమో 1.2 టిఎమ్‌సి అని ఇవ్వడం జరిగింది. దీనిలో రివర్ ఫ్లోస్‌కు 10.10 టిఎమ్‌సి రివర్ ఫ్లోస్ తీసుకోవాలి. దీనిలో ఎపి 9.39 టిఎమ్‌సి కర్ణాటకకు పాయింట్ 71 టిఎమ్‌సి తుంగభద్ర డ్యాం 7 టి ఎమ్‌సి డ్రాస్ నుంచి తీసుకోవలసిన అవసరం ఉంది. ఇది చూస్తే 1990-91 నుంచి 2001-02 వరకూ కేవలం ఆర్‌డిఎస్‌కు 6.59 averageగా టిఎమ్‌సి వాటర్ మాత్రమే రావడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం 1999లో ఈ ఆర్‌డిఎస్ చివరి భూములలో నీరు రాక ఇబ్బంది పడుతున్న భూములకు 30 వేల ఎకరాలకు నీరు అందించడానికి రూ. 22 కోట్లు వెచ్చించడం జరిగింది. లింక్ కెనాల్ ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. దురదృష్టం ఇదే సభలో చాలా సార్లు ఈ విషయమై చర్చించాము. దీనిపై ఎన్నో కమిటీలు, టెక్నికల్ కమిటీలు, ఎమ్ఎల్ఏల కమిటీలు వేశారు.

ఉ.11.50

---

• an asterisk before the indicates confirmation by the Member.

కన్‌స్ట్రక్షన్ స్లూయిస్ 10 ఉన్నాయి, 1986లో ఆరోజు ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏడింటిని మూయడం జరిగింది. ఇంకా ఉన్న మూడింటిని కూడా ఆ రోజు మూసి వేస్తే కొన్ని కారణాలవల్ల అక్కడ తీసివేయడం జరిగింది. అవే మాకు అడ్డంకు అవుతున్నాయి. ఆర్‌డిఎస్‌కి నీరు రావడంలేదు. 850 క్యూసెక్కు ఆర్‌డిఎస్ మొదట్లో తీసుకొని కర్నాటక దాటిన తరువాత 771 క్యూసెక్కులు నీరు రావలసి ఉన్నా ఎన్నడు కూడా ఈ యొక్క ఫాలెన్ షట్టర్సు పెట్టనందుకు 1090.5 ఫీట్ ఫ్లో ఉన్నప్పుడు కొంత నీరు వచ్చింది. మన బార్డర్‌లో ఎప్పుడు కూడా 350, 400 క్యూసెక్కు మించి నీరు రాలేదు. రైతులు ఎన్నోసార్లు ఆందోళన చేపట్టడం జరిగింది. ఈసభ లోపల సభ్యులు ఆంధోళన వెలుబుచ్చడం జరిగింది. గతంలో పాద యాత్రలు, హంగర్ స్ట్రైక్‌లు చేశారు. ఈ యొక్క ఆర్‌డిఎస్ గురించి ఆంధోళన చేపట్టడం జరిగింది. ఈనాటి కెపాసిటి 850 ఉంటే 15.9 టిఎంసి నీరు మనకు రాకున్న పరిస్థితుల్లో, దురదృష్టవశాత్తు ఇప్పుడు కర్నాటక ప్రభుత్వం యూనిలేటరల్‌గా Mini Hydel ప్రాజెక్ట్ నిర్మించడం, నీరు RDSకు రాదని మనవి చేస్తున్నాను. వ్యవహరిస్తోంది. గతంలో ఎంఎల్ఏ కమిటి రిపోర్టు కూడా వున్నది. ఈ యొక్క ఆర్‌డిఎస్ ఇంత ఏరియా పారాల్సి వుంటే ఎన్నడు కూడా టేలేండ్సు వరకు పారనటువంటిది ఉన్నది . నేను ముఖ్యమంత్రిగారు, మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. దీనాతి దీనంగా అక్కడ రైతుల పరిస్థితి వుందని చెప్పి మనవిచేస్తున్నాను. ఎక్స్‌పర్టు కమిటి రిపోర్టు అవసరం అనిపిస్తే నేను మంత్రిగారికి పంపిస్తాను. కొద్దిగా వారిని పరిశీలించవలసిందిగ మనవిచేస్తున్నాను. ఇది అంతర్ రాష్ట్ర ప్రాజెక్టు కావడంవల్ల ఈ ప్రాజెక్టు ఎగువ, దిగువ భాగాల్లో జరిగే నిర్మాణాల్లో ఇతర నీటిపారుదల పథకాలకు సంబంధించి వివరాలు రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకోవాలి, అనుమతులు తీసుకోవాలి, పరస్పరం సంప్రదింపులు చేసుకోవాలి తదనుగుణంగా నీరు తీసుకోవాలి లోయర్ రేపేరియన్ స్టేట్‌గా దీని మీద వాళ్లు ఏమి చేపట్టాలన్నా మనం దీని విషయంలో ప్రత్యేకంగా యూనిలేటరల్‌గా వాళ్లు నిర్ణయాలు తీసుకొనే అవకాశం లేదు. ఈ ఆర్‌డిఎస్‌కు ప్రత్యేకత వున్నది. 1956లో రాష్ట్రాలు విభజన జరిగినప్పుడు మానవి తాలుకాలో ఇది ఉన్నది. ఆ నాటి ప్రభుత్వం ఆలోచించకుండా ఈ ప్రాజక్టును కర్నాటకకు అప్పచెప్పింది. గద్వాల్, అలంపూర్ ఈ రెండు నియోజకవర్గాలలో సంబంధించిన 87500 ఎకరాలకు వాటికి వస్తున్నది కేవలం 1.2 టిఎంసి మాత్రమే మానవి తాలుకాలో రైతులకు వస్తున్నది. ఈ రోజు జీతభత్యాలు మనమే భరిస్తున్నాము. ఈయొక్క ప్రాజెక్టు మెయిన్‌టెనెన్సు దాదాపుగా 93 శాతం మనమే భరిస్తున్నాము, కేవలం 7 శాతం మాత్రమే కర్నాటక ప్రభుత్వం భరిస్తున్నది. ఈనాడు మినీ హైడల్ ప్రాజెక్టు రిపోర్టు ఒకసారి కర్నాటక, వాళ్లకి ఇచ్చిన అనుమతులు చూస్తూ వుంటే యూనిలేటర్లగా ఇవ్వడం మన ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరాకపోవడం ఇది చాలా ఘోరమైన విషయం . మా నోట్లో మట్టి కొట్టవద్దు,. దీనిని తీవ్రంగా మనందరం కూడా వ్యతిరేకించవలసిన అవసరం వున్నది. శ్రీ స్వర్ణ ఎనర్జీ లిమిటెడ్ ప్రాజెక్టు యాజమాన్యం వై.వి.సుబ్బారెడ్డి, జూన్ 4, 2002 లో 2 మెగావాట్సుకు అనుమతి తీసుకున్నారు. సెప్టెంబరు 18,2002రికి 3 మెగావాట్సుకు చేశారు, ఏప్రియల్ 7, 2003లో 4 1/2మెగావాట్సు చేశారు. ఏ స్థాయిలో కూడా మన ప్రభుత్వ దృష్టికి, ఇరిగేషన్ శాఖ దృష్టికి, ఇంజనీర్సు దృష్టికి తీసుకొని రాలేదు. ఉత్పాదక సామర్ధ్యాన్ని పెంచుతూ దశల వారిగా అనుమతులు తెచ్చుకున్నారు. 3 టర్బయిన్‌లు నిర్మాణంలో దీంట్లో 4,765 క్యూసెక్కు నీటిని దీని ద్వారా వినియోగించుకుంటున్నారు. అనుమతులు ప్రారంభించి దాదాపు 3 సంవత్సరాలు కావస్తున్నా నిర్మాణాలు మాత్రం మొన్న నవంబరులో ప్రారంభం చేశారు. ఆర్‌డిఎస్ తూములకు 30, 40 గజాల దూరంలో ఈ నిర్మాణాన్ని తీసుకొచ్చారు. అదే విధంగా ఆర్‌డిఎస్ అంతర్ భాగంలో 100 గజాలు లోపలకు తీసుకొనిపోయి ప్రాజెక్టులో నీరు తీసుకొనిపోయే విధంగా ఇవాళ పర్మిషన్ తీసుకున్నారు.

(ప్రాజెక్టుకు చెందిన మ్యాప్‌ను సభలో ప్రదర్శించారు)

దయచేసి అందరు సహకరించండి, మన రాష్ట్రానికి జరుగుతున్న నష్టం ఇది. మా రైతుల కడుపులు కాల్చవద్దు, మా రైతులకు అన్యాయం చేయవద్దు, ప్రతి కాంగ్రెస్ సభ్యుడిని రైతుల తరుపున వేడుకుంటున్నాను. అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి రాజకీయం చేయవద్దు, ఇది రాజకీయం చేసేందుకు కాదు. 2003లోప్రభుత్వం చేసినట్టు మనకుఏమైనా సమాచారం ఇచ్చి వుంటే చెప్పమని చెప్పండి, ఇప్పుడు ఎందుకు అడ్డుపడుతారు, మా కడుపులు కాలి మేము మా ఆవేదన వ్యక్తం చేసుకొనే అవకాశన్ని కూడా ఈ సభలో మాకు ఇవ్వరా? (మ్యాప్ చూపిస్తూ) ఆర్‌డిఎస్ బ్లాకలర్‌ల్లో వున్నది. ఆర్‌డిఎస్ తూములలోకి నీరు

పోకుండా (' పింక్‌కలర్) లోపలకి పోయి ఎనర్జీ తీసుకొని ఆర్‌డిఎస్ కాలువును దాటుతూ క్రింద ఔట్‌లెట్ పెట్టినారు. ఆర్‌డిఎస్ అంటేనే ఒక డైవర్షన్ స్కీమ్, దీనికే డైవర్షన్ చేశారు, ఈ స్కీమ్‌ని డైవర్షన్ చేశారు. ఎవరు ఈ వై.వి. సుబ్బారెడ్డి ? స్వర్ణా ఎనర్జీ లిమిటెడ్ ఎవరిది?

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఈ విధంగా అడ్డుపడడం మంచిది కాదు. తీవ్రంగా అబ్జక్షన్ తెలియచేస్తున్నాను. మా కడుపు మండి మాట్లడతావుంటే మా ఆవేదన వ్యక్తం చేస్తావుంటే, ఈ విధంగా డిస్ట్రబెన్సు వుంటే, డిస్ట్రబెన్సు చేస్తే మాట్లాడే శక్తి నాకు లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి అవసరాలు తీవ్ర విఘాతం కల్గిస్తుంది. ఆర్‌డిఎస్ క్రింద మన రాష్ట్రంలో ఉన్న మొత్తం ఆయకట్టుకు ప్రమాదం ఏర్పడుతుందని నేను మనవిచేస్తున్నాను. దీనిని రాజకీయం చేయవద్దు చెప్పి ప్రతి ఒక్కరికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER: You have to understand. I made it very clear. We have taken it up and I have distributed the time equally. and the rest 10 to 10 minutes for other parties. Please complete.

మ.12.00

డా. ఎన్. జనార్ధనరెడ్డి : సర్, మీరు ఇచ్చిన 10 నిమిషాల్లో 5 నిమిషాలు ఊరికేపోయింది. మొత్తం ఆనకట్టను కూలగొట్టి ఇంకేమైనా చేసుకున్నా మాకేమీ అభ్యంతరం లేదు. అరుణగారు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఉన్నాయి. అవి చదివి విన్పిస్తాను. ఇక్కడ ఒక స్టాండ్ బయట ఒక స్టాండ్ తీసుకున్నారు. సంబంధిత ఎస్.ఇ.గారు క్లియర్‌గా వ్రాశారు. In this connection it is observed that though the RDS is an inter-State project no concurrence of the Government of Andhra Pradesh was obtained for the newly proposed hydel scheme being taken up in the vicinity of anicut side. This is on 24-02-2005. 2003లో ఏమి చేశారంటున్నారు. మాకు తెలియకుండా ఆనాడు ఎవరెవరు తెచ్చారో తరువాత చెబుతాము, సమయం రానీయండి. ఈనాడు ఆర్.డి.ఎస్. కెనాల్ స్టేట్‌లో 100 కిమీ గజాల దూరంపోవాలి. మొత్తం 143 కిలోమీటర్లు పోవాలి, Mini Hydel Project జనరేషన్ కోసం 40 ఫీట్లు ఇమ్మీడియెట్‌గా డౌన్‌ఫాల్‌లోకి దూకాలి. ఇది 30 మీటర్లు వెడల్పు ఉన్నది. RDS ఒక్కొక్కటి మీటరువి మొత్తం 5 తూములు ఉన్నాయి. 30 మీటర్స్‌తో ఉన్నప్పుడు అక్కడ నీరు కూడా తీసుకువచ్చి సక్షన్‌ద్వారా కేవలం హైడల్ ప్రాజెక్ట్‌కు వాటర్‌పంపిస్తే మా ఆర్.డి.ఎస్.కు చుక్కనీరు వస్తుందా సర్? మొత్తం ఎండిపోతుందని అక్కడ ఉండే పశువులకాపరులు కూడా చెబుతున్నారు. అటువంటి పరిస్థితులు నెలకొని ఉంటే ఈనాడు ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుంది? ఎస్.ఇ., ఇ.ఇ., ఎ.ఇ.ల రిపోర్ట్‌లు ఉన్నాయి. రిపోర్ట్స్ అన్నీ గవర్నమెంట్‌కు క్లియర్‌గా తెలియచేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకున్నారు? ఈనాడు మంత్రిగారు ఒక లెటర్ వ్రాశామని అంటున్నారు. ఏమని వ్రాశారు సర్? Reports indicate that Karnataka has taken up construct ion of a mini hydel scheme from the pondage of the RDS anicut which alters the flow into canals and affects RDS anicut in Mahabubnagar district. 'report indicate' ఏమిటి సర్? ఇది ప్రభుత్వం వ్రాయవలసిన లెటరా? As per KWDT award the benefit of utilization under RDS share between the States of Karnataka and Andhra Pradesh as mentioned herein…అని చెప్పారు. జరుగుతుందా సర్? When this is the position, planning and execution of a mini hydel project unilaterally by Karnataka is not by line with the provisions of the award. It is learnt that digging work by Karnataka Government .ఇది కర్ణాటక గవర్నమెంట్‌ది కాదు సర్. మన వై.వి. సుబ్బారెడ్డిగారిది, మా సుబ్బారెడ్డిగారిది సర్. ఇది మా సుబ్బారెడ్డిగారు నిర్మిస్తున్నారు. ప్రైవేట్ ఏజన్సీ చేస్తూ ఉంటే మంత్రిగారు లెటర్ వ్రాసేప్పుడు కర్ణాటక గవర్నమెంట్ చేస్తుందని వ్రాయటం ఎంత శోచనీయమో అర్ధంచేసుకోవాలి. మీరు తక్కువ టైమ్ ఇచ్చారు కాబట్టి క్రింది లైన్‌లోకి వెళుతున్నాను. I am sure Karnataka government will not naturally go against the spirit of the award. .ఇదేమిటి సర్? ఎక్కడకు పోవటం సర్? If he is sure, why the work is not stopped? However, to ally the apprehensions of the farmers of RDS ayacut of Mahabubnagar district అని ఎందుకు

అంటున్నారు సర్? ఆర్.డి.ఎస్. రైతుల ఆవేదనను చూసిన తరువాతైనా ప్రభుత్వం ఒక స్టాండ్ తీసుకోలేకపోయిందా? ప్రభుత్వం ఒక స్టాండ్ తీసుకోకుండా ఏదో అప్రెహెన్షన్ అనే విధంగా ఈ లెటర్ వ్రాయటం ఎంతవరకు సమంజసమని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. మంత్రిగారు ఆరోజు to stop the work immediately అని అన్నారు. మరలా ఈరోజు కమిటి వేశారు. ఆరోజు వర్క్ స్టాప్‌చేయమని చెప్పిన తరువాత మరల కమిటి వేయటంలో ఉద్దేశ్యం ఏమిటి? కాలయాపన చేయాలనా? పని బంద్ చేసింది కూడా చెబుతాను.

ఈరోజు మంత్రిగారు మాట్లాడుతున్నారు. వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారి స్టేట్‌మెంట్‌లో అన్నీ బాగానే చెప్పారు. 4,765 క్యూసెక్కులు పోతుందని చెప్పారు. ఒకటేమని చెప్పారంటే "850 క్యూసెక్కుల త్రాగునీటి కాలువకుగాను 4,765 క్యూసెక్కుల మేరకు అధిక డిస్‌ఛార్జ్ రూపొందించే సామర్ధ్యాన్ని పవర్ కెనాల్ కలిగి ఉంది. ఈవిధంగా 850 క్యూసెక్కుల ప్రవాహం ఉండేట్లు చేస్తేనే తప్ప సాగునీటి కాలువలోని ప్రవాహానికి సంబంధించి ఇది ఆందోళన కలిగించే విషయంగా ఉండవచ్చు." Why he has no clear-cut opinion? వారు ఎందుకు ఒక క్లియర్‌కట్ అభిప్రాయానికి రాలేకపోతున్నారు? ఇటువంటి సమాధానాలు హౌస్‌లో పెట్టవచ్చా? What is the stand of the government regarding this power project? ప్రజలలో అనుమానం కలిగించేవిధంగా ఇటువంటి స్టేట్‌మెంట్స్ ఇవ్వటం ఎంతవరకు సమంజసం? ఈరోజు ప్రపోజల్ ఇలా ఉండగా రాజోలుబండ మళ్లింపు పథకంవంటి ఉమ్మడిరంగ ప్రాజెక్ట్‌లకు ఏకపక్షంగా పూనుకోవటమని వీరే చెబుతున్నారు సర్. అదేవిధంగా మరలా లెటర్ వ్రాశామని చెప్పారు. ఇప్పుడే ఆ లెటర్ ఎంత స్ట్రాంగ్‌గా ఉన్నదో చదివి విన్పించాను. ప్రాజెక్ట్ రిపోర్ట్ చూశారా? నేను ఇప్పుడు తమకు పంపిన ప్రాజెక్ట్ రిపోర్ట్ మనది కాదు. సుబ్బారెడ్డిగారు రూపొందించిన ప్రాజెక్ట్ నమూనా ఇప్పుడు మీకు పంపించాను. 1083లో వారు డ్రాచేస్తే 1089కు, మా ఆర్.డి.ఎస్.కు నీరు ఎట్లా ఎక్కుతాయి? లెటర్ వ్రాసేప్పుడు ఈ మంత్రిగారికి అది కూడా అవగాహన లేకపోతే ఎట్లా? ఈనాడు రైతుల ప్రయోజనం కాపాడే ప్రయత్నం ఎందుకు ప్రభుత్వం చేయదనేదే మా ఆవేదన. దయచేసి రైతుల ప్రయోజనాలను కాపాడమని నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

(అంతరాయం)

చాలా తీవ్రమైన విషయం. ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. వారి సభ్యులను ఈవిధంగా అడ్డుపడమని సూచనలు ఇచ్చారేమో నాకు తెలియదు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలంటే దయచేసి ముఖ్యమంత్రిగారు వెంటనే దీనిపై స్పందించాలి. కొంచెం మీ వాళ్లకు చెప్పండి.

MR. SPEAKER: I have to regulate the House. మీరు మాట్లాడండి, పూర్తిచేయండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఇది కొంచెం విచిత్రంగా ఉన్నది. "కర్ణాటక రాష్ట్రం పాల్పడిన ఉల్లంఘనలను ఆంధ్రప్రదేశ్ సమర్ధవంతంగా అరికట్టలేకపోవటం తీవ్రమైన విషయంగా పరిగణించటం అవుతున్నది" అని చివరి పేజీలో ఇచ్చారు. సర్ ప్రభుత్వం ఎవరిది? "ఆంధ్రప్రదేశ్ నివాసులందరికీ ఇది తీవ్రమైన విషయంగా ఉన్నందున మనందరం ఒకటిగా ఉంటూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడదాము." సర్, ఈనాడు ఎవరికి వ్యతిరేకంగా మనం పోవాలి? వై.వి. సుబ్బారెడ్డిగారికి వ్యతిరేకంగా, అంటే ఇన్‌డైరెక్ట్‌గా ఎవరికి వ్యతిరేకంగా మనం పోరాడాలి? వీరు చెప్పేదేమంటే మాజీ సి.ఎల్.పి. నాయకునికి వ్యతిరేకంగా పోరాడాలని చెబుతున్నారా? ఇదెట్లా అర్ధంచేసుకోవాలి? సి.ఎమ్.గారికి వ్యతిరేకంగా పోరాడాలనేవిధంగా ఈనాడు మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఉన్నది. ఈనాడు 2003, 2003 అని వీరు అంటున్నారు. ఆనాడు మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక్క తట్టి మట్టి తీశారా? ఒకటి స్పష్టంచేయమని కోరుతున్నాను. 2003లో వారు పర్మిషన్ తీసుకున్నప్పటికీ పనులు ఎందుకు ప్రారంభించలేదు? ఆనాడు తెలుగుదేశం అధికారంలో ఉన్నదనే కదా? తెలుగుదేశం అధికారంలో ఉంది కాబట్టి, ముఖ్యమంత్రిగారి తోడల్లునిది కాబట్టి అడ్డుకుంటారనే ఉద్దేశ్యంతో వారు పనులు ప్రారంభించలేదు. దీనికి వీరు, ఈ కాంగ్రెస్‌వారు ఏ సమాధానం చెబుతారు సర్? ఇది మంచి విషయం కాదు.

శ్రీ ఎన్. దివాకరరావు: స్పీకర్ సర్, .........(అంతరాయం )

మిస్టర్ స్పీకర్: వన్ మినిట్, మీరు కూర్చోండి. జనార్దనరెడ్డిగారూ, మీరు కంప్లీట్ చేయండి. Janardhana Reddygaru, please complete. I have to call the next speaker.

డా. ఎన్. జనార్దనరెడ్డి: సర్, 10 నిమిషాలు ఇవ్వండి. దీంట్లో లాజిక్ ఏముంది? మాకు రాజకీయంవద్దు. అందరు శాసనసభ్యులకు విజ్ఞప్తిచేస్తున్నాను. ముఖ్యంగా మా జిల్లా శాసనసభ్యులకు విజ్ఞప్తిచేస్తున్నాను. మా జిల్లాల్లో నేను ఒక్కడినే తప్ప మిగిలిన వారంతా ముఖ్యమంత్రిగారికి సంబంధించినవారే ఉన్నారు. ఈ ప్రాజెక్ట్లను మనం ఒప్పుకుందామా? ఈరోజు స్వర్ణ పనులను నిలుపుదలచేయించాలి. ఈ ప్రాజెక్ట్ కర్ణాటక ప్రాంతంలో ఉన్నది. కర్ణాటక ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వీటిని నిలుపుదలచేసే హక్కు మాకు ఏముందని ప్రభుత్వం అనవచ్చు. ఈ ప్రాజెక్ట్లను అప్పటి ప్రతిపక్ష నాయకుడు రాజశేఖరరెడ్డిగారు, అప్పటి కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎస్.ఎమ్. కృష్ణకు సిఫారసుచేసి తన బంధువుకు లైసెన్స్ ఇప్పించారు. ప్రతిపక్ష నాయకునిగా అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లే కదా? మహబూబ్నగర్ జిల్లా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది సర్. ప్రభుత్వంపరంగా కాకపోయినా ముఖ్యమంత్రిగారికి నైతిక బాధ్యత ఉన్నది. కాబట్టి వీరి బంధువుకు అయినా చెప్పి పనులు నిలుపుదలచేయించాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Janardhana Reddygaru, please conclude. What is your demand? Please put forward your demand?

డా. ఎన్. జనార్దనరెడ్డి: ఒక్క పది నిమిషాలు ఇవ్వండి సర్.
మ.12.10

సార్, గతంలో ఆర్ డి ఎస్ పై ఎన్నో సార్లు ఈ సభలో చర్చించాము. ఇప్పుడు మాట్లాడుతుంటే మా గొంతులు నొక్కకండి. మాట్లాడే స్వేచ్ఛ మాకుండాలి. సార్, 47 వేల రైతుల కుటుంబాలకు సంబంధించిన అంశం సార్ ఇది. ఇది కేవలం ఒక కుటుంబానికి ప్రయోజనం కలిగించే విషయం కాకూడదు. సార్ నన్ను మాట్లాడనివ్వండి.

మిస్టర్ స్పీకర్ః జనార్థన రెడ్డి గారూ, మిమ్మల్ని మాట్లాడనివ్వకుండా ఎవరుఆపుతున్నారు?

డా. ఎన్.జనార్థన రెడ్డిః సార్, ఒక్క కుటుంబం యొక్క ప్రయోజనం కోసంరాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన మహబూబ్ నగర్ జిల్లాలోని 47 వేల మంది రైతు కుటుంబాల నోట్లో మట్టి కొట్ట కూడదు సార్. కేవలం ఒక్క కుటుంబ ప్రయోజనం కోసం కాకుండా 47 వేల రైతు కుటుంబాలను పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నది సార్. గతంలో ఈ ప్రాజెక్టు గురించి ఎన్నో కమిటీలు వేశారు....... హంగర్ స్ట్రైక్స్ కూడా చేశారు.

మిస్టర్ స్పీకర్ః ఇప్పటికే దాదాపు అరగంట అయ్యింది. త్వరగా పూర్తి చేయండి.

డా. ఎన్.జనార్థన రెడ్డిః ఈ ప్రాజెక్టు గురించి పాదయాత్రలు చేసిన వారు ఎక్కడికి పోయారు సార్? ఆ రోజుచంద్రబాబు నాయుడు అధికారంలో వున్నప్పుడు హెలికాప్టర్ పంపిస్తాము. వచ్చి చూడమని ఎవరైతే టి ఆర్ ఎస్ నాయకులు అన్నారో ఆ నాయకులు ఎక్కడికి పోయారని అడుగుతున్నాను సార్.

(టి ఆర్ ఎస్ సభ్యుల నుండి అభ్యంతరాలు)

డా. ఎన్.జనార్ధన రెడ్డిః సార్ ఇటువంటివి ఎవరూ రాజకీయం చేయకూడదు.

మిస్టర్ స్పీకర్ః త్వరగా కంక్లూడ్ చేయండి. మీ డిమాండ్ ఏమిటో చెప్పి క్లోజ్ చేసి కూర్చోండి.

(టి ఆర్ ఎస్ సభ్యుల నుండి అభ్యంతరాలు)

డా. ఎన్.జనార్ధన రెడ్డిః సార్, శాసనసభ్యులు డి. కె. అరుణ, చల్లా వెంకట రామిరెడ్డి ఇద్దరూ వెళ్లి ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లి వెంటనే ఆ ప్రాజెక్టునుఆపాలని చెప్పారు. దానికి ముఖ్యమంత్రి గారు ఏం చేశారు సార్? ముఖ్యమంత్రి గారు దానిపై వెంటనే తగిన చర్య ఎందుకు తీసుకోలేదు సార్?వెంటనే ముఖ్యమంత్రి గారు తన తోడల్లుడిని ఏర్‌పోర్టుకు పిలిపించుకొని దానిని ఆపమని చెప్పవచ్చు కదా సార్? ఎందుకు చెప్పలేదు? మేము ఆపమని చెబితే మా పైన కేసులు పెడతారా సార్? ఈ విషయాలన్నీ ఆలోచించాల్సిన అవసరముంది. ఇది చాలా తీవ్రమైన విషయం. సార్ ఇది మహబూబ్ నగర్ జిల్లాలో మొట్టమొదటి ప్రాజక్టు. అనాటి నిజాం కాలంలో కట్టిన ఈ ప్రాజెక్టుకు గండి కొట్టవద్దని నేను ముఖ్యమంత్రి గారికి సవినయంగా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః జనార్ధన రెడ్డి గారూ, కంక్లూడ్ చేయండి.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః సార్ నా డిమాండ్ గురించి చెప్పనే లేదు.

MR.SPEAKER: I am sorry. No more please. Please conclude now.

డా. ఎన్.జనార్ధన రెడ్డిః సార్ కనీసం మా డిమాండ్ అయినా చెప్పనివ్వండి......

మిస్టర్ స్పీకర్ః జనార్ధన రెడ్డి గారూ, మిమ్మల్ని ఎవరూ ఆపడం లేదు. మీరు మాట్లాడండి. Nobody is stopping you. Put forward your demand.

డా. ఎన్.జనార్ధన రెడ్డిః సార్, ఆర్ డీ ఎస్ రైతులకు నష్టం కలిగించే ఈ ప్రాజెక్టును వెంటనే ఆపాలని మా డిమాండ్. దానికి గాను ఒకవేళ మీరు...... అక్కడ కూడా కాంగ్రెస్ గవర్నమెంటే వుంది, ఇక్కడ కూడా కాంగ్రెస్ గవర్నమెంటే వుంది కాబట్టి మీరు కర్నాటక గవర్నమెంట్‌ను ఒప్పిస్తారో...... ఒకవేళ కేంద్రంలో కూడా కాంగ్రెస్ గవర్నమెంటే వుంది కాబట్టి కేంద్రాన్ని ఒప్పిస్తారో...... లేకపోతే కర్నాటక హైకోర్టుకు పోతారా, లేక మన హైకోర్టుకు పోతారా లేక సుప్రీం కోర్టుకు పోతారా లేక ఇది వాళ్ల ఫ్యామిలీకి సంబంధించిన విషయం కాబట్టి ఫ్యామిలీ కోర్టుకు పోతారా? ఎలాగైనా సరే దీనిని ఆపుచేయాలని కొరుతున్నాను.

డా. జి.విజయరామారావుః సార్, ఆయన మా పార్టీ గురించి రెయిజ్ చేశారు. He has made remarks against our party. కాబట్టి మాకు మాట్లాడడానికి అవకాశమివ్వాలి.

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు)ః అధ్యక్షా, కర్నాటకలోని.........

మిస్టర్ స్పీకర్ః విజయరామారావు గారూ మీరు కూర్చోండి. I will give you opportunity. After him, I will give to you. What is that you want to clarify?

డా. జి.విజయరామారావుః వారు మా పార్టీ గురించి రెయిజ్ చేశారు. కాబట్టి దానికి వెంటనే సమాధానం చెప్పుకోవడానికి అవకాశమివ్వకపోతే ఆ విషయం మరుగున పడిపోయే అవకాశముంది. సార్, ఆర్ డి ఎస్ పైన గౌరవ సభ్యులు వారి ఆవేదనను, వారి బాధను, వారి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వారి బాధతో ఏకీభవిస్తున్నాను. కాని గతంలో ఆర్ డి ఎస్ ప్రాజెక్టు క్రింద మహబూబ్ నగర్ జిల్లాకు రావలసిన నీటిని తరలించుకుపోతున్నారని మా పార్టీ అధ్యక్షుల వారు పాదయాత్రలు చేసిన సదర్భంలో కాని అజిటేషన్ చేసిన సందర్భంలో కాని వారు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. వారి పార్టీ వారైతే ఆర్ డి ఎస్ తూములను బాంబులతో పగలగొట్టి నీటిని తరలించుకుపోయారు. మరి అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అడుగుతున్నాను.

MR.SPEAKER: No more debate. I am not allowing. You made your point clear.

(తెలుగుదేశం మరియు టి ఆర్ ఎస్ సభ్యులచే అంతరాయం)

When your opportunity comes, you make your point. I cannot allow. Please take your seats. Nothing is going on record. Janardhan Reddy Garu, you made certain allegations. They have responded to them. They have not made any allegations on you.

డా. ఎన్.జనార్ధన రెడ్డిః సార్, టి ఆర్ ఎస్ వాళ్లకు రాజకీయాలు కావాలి. ఆర్ డి ఎస్ 1956-57లో ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టు క్రింద చివరి భూములకు నీరు అందనప్పుడు మేము 1999లో 30 వేల ఎకరాలకు నీరిప్పించాము. ఇప్పుడు ఆ ప్రాంతమంతా పచ్చని పంటలతో సస్యశ్యామలంగా వుంది. కావాలంటే టి ఆర్ ఎస్ వాళ్లను వెళ్లి చూడమనండి.

(టి ఆర్ ఎస్ సభ్యులచే అంతరాయం )

Yes, that is enough. When you get your opportunity, I will call you. This House cannot go between both of you. When your party gets opportunity, you can give your explanation on this. Please take your seats.

డా. ఎన్.జనార్ధన రెడ్డిః సార్, 1957లో ఏ పార్టీ అధికారంలో వుంది సార్? అప్పుడు మా పార్టీ కూడా లేదు. అప్పుడు కంస్ట్రక్షన్ స్లూయిస్ మూయని బాధ్యత ఈ కాంగ్రెస్ పార్టీకి లేదా సార్? ఆ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇప్పుడు వీరు భాగస్వాములు కాదా సార్? ఆ స్లూయిస్‌ను మూయించింది తెలుగుదేశమే సార్.

డా. జి. విజయరామా రావుః సార్........

మిస్టర్ స్పీకర్ః మీ పార్టీకి అవకాశమిచ్చినప్పుడు మాట్లాడండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, రాజోలిబండ వద్ద ఒక మినీ హైడల్ ప్లాంట్ పెట్టాలని శ్రీ స్వర్ణ ఎనర్జీ లిమిటెడ్ అనే కంపెనీ వారు కర్నాటక రాష్ట్రంలోని రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ లిమిటెడ్ వారి పర్మిషన్ కొసం 2002 జనవరిలో అప్లై చేస్తే 4.5 మెగావాట్ల మినీ హైడల్ ప్రాజక్టును పెట్టడానికి వారికి 23వ తేది సెప్టెంబర్ నెల, 2002న పర్మిషన్ ఇచ్చారు. దాని కోసం వారు 26వ తేది సెప్టెంబర్, 2003న అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. దాని తరువాత Sri Swarna Energy Limited got technical clearance from Karnataka Renewable Energy Development Limited vide letter, dated 6.1.2004.

మ.12.20

ఫైనల్‌గా వాళ్లు జూలై 7, 2004 నాడు ఆ ఇ.ఇ. తో అగ్రిమెంటు చేసుకోవడం, దాని తర్వాతే ఆ ప్రాజెక్టును 2004లో టేకప్ చేయడం జరిగింది. ఈ రోజు మీకు కూడా తెలుసు, ఈ రాష్ట్రంలో కూడా దాదాపు 70 నుంచి 100 వరకు మినీ హైడల్ పవర్ ప్రాజెక్టులకు గత ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఎక్కడైనా పర్మిషన్ ఇస్తే ఆ నీళ్లు వేస్ట్‌గాకుండా ఆ కోర్సులోకే వచ్చి రైతులకు గాని, తాగడానికి గాని ఉపయోగపడే విధంగా చేస్తారే తప్ప వేస్ట్‌గా పోవడానికి ఏ ప్రభుత్వం కూడా అనుమతించదు. హైడల్ పవర్ ప్రాజెక్టుల యొక్క కాన్‌సెప్టే అది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గాని, రాష్ట్ర ప్రభుత్వం గాని ఆ కాన్‌సెప్ట్‌లో డెవలప్ చేస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా కూడా వాటర్‌ను వేస్ట్ చేయాలని అనుకోరు. ఒక్క మహారాష్ట్రలో మాత్రం **కోయా పవర్ ప్రాజెక్టులో** కృష్ణా నది నీటిని వాడుకుని తర్వాత అరేబియా సముద్రంలోకి పంపిస్తున్నారు. కాని శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను తీసుకుని కె.సి కెనాల్‌కుఆ ఇవ్వాలనే ఉద్దేశ్యం ఉండగా, నిప్పుల వాగు దగ్గర 4.5 మెగావాట్ల ప్లాంటును అనుమతిచ్చి ఆ వాటర్ అంతా కూడా వాగులోకి పోయే పరిస్థితి కల్పించింది గత చంద్రబాబు నాయుడిగారి ప్రభుత్వంలో కాదా అని ఈ సభా ముఖంగా ప్రశ్నిస్తున్నాను. వాళ్ల ఎంపి కి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఆవిధంగా చేశారు ఆనాడు .

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

కాని ఇక్కడ కర్ణాటక ప్రభుత్వం వీళ్ల మీద ప్రేమ వుండి ఇవ్వలేదు. అప్లై చేసుకున్న తర్వాత, అంత స్టడీ చేసిన తర్వాత, అక్కడ అన్ని విషయాలను చూసిన తర్వాతే వారికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అక్కడ వున్న ఇంజినీరింగ్ డిపార్టుమెంటు వాళ్లు గాని, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు గాని, గవర్నమెంటు గాని అగ్రిమెంటు చేసుకున్నపుడు అన్ని కండీషన్స్ పెట్టారు. ఆర్‌డిఎస్ కెనాల్ లోతు 1082 ఫీట్‌లో వుంటుంది, వీళ్లకు 1083లో పర్మిషన్ ఇచ్చారు ఆర్‌డిఎస్ హైట్ 1090, వీళ్లకు పర్మిషన్ ఇచ్చింది 1090.5 దగ్గర, అంటే వాటర్ అంతా కూడా ఫ్లో అయి అది తుంగభద్రా నదికి పోయి అక్కడి నుంచి జూరాల ప్రాజెక్టుకు, సుంకేసుల ప్రాజెక్టుకు గాని, శ్రీశైలం ప్రాజెక్టుకు గాని, దాని తర్వాత నాగార్జున సాగర్‌కు గాని, ప్రకాశం బ్యారేజుకు గాని పోతుంది, కోర్స్ పవర్ ఇది. మనకు పది టిఎంసి ల నీరు రావాలి. ఇక్కడ ఓవర్‌ఫ్లో అయిపోతున్న వాటర్‌ను 1090.5 లెవెల్ దగ్గర వీళ్లు డైవర్ట్ చేసుకోవాలని క్లియర్‌గా వాళ్లు ఇచ్చిన ఆర్డర్స్‌లోనే చెప్పారు. మీకు తెలుసు, ఈ వాటర్ ఆర్‌డిఎస్ ను దాటుకుని వస్తే వచ్చేది ఆంధ్రకే . కర్ణాటకకు వచ్చే లాభమేమీ లేదు. దీని వల్ల కర్ణాటకకు నీటి పారుదల సౌకర్యం ఏమీ లేదు. వస్తే సుంకేశుల బ్యారేజీకి గాని, శ్రీశైలం కు గాని వస్తుందే గాని కర్ణాటకకు ఎటువంటి ప్రయోజనం చేకూరదు. సుబ్బారెడ్డికి పర్మిషన్ ఇచ్చారని అంటున్నారు, ఆరోజు ముఖ్యమంత్రిగా ఎవరున్నారు? ఆరోజు రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నారా? ఆనాడు ముఖ్య మంత్రిగా వున్నది చంద్రబాబు నాయుడు గారే కదా, మరి ఎందుకు అపోజ్ చేయలేదు? ఆలమట్టి డ్యామును కడుతున్నపుడు మీరేమి చేశారు? అప్పర్ తుంగ కడుతున్నపుడు మీరేమి చేశారు? నిద్రబోయారా? ఈరోజు కృష్ణా నదిలో నీరు లేకుండా వున్నటువంటి పరిస్థితికి మీరు, మీ ప్రభుత్వమే కారణమని చెబుతున్నాను. గతంలో దేవెగౌడ గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఆలమట్టి డ్యాము ఎత్తును పెంచాలని ఆయన కృష్ణా జల నిగం ను ఏర్పాటు చేసి, రైతుల నుంచి రూ. 600 కోట్లు డబ్బులు కలెక్ట్ చేసుకుని ఆ ప్రాజెక్టు యొక్క ఎత్తును పెంచాలని ప్రయత్నం చేస్తే, ఇదే శాసనసభలో గతంలో ముఖ్య మంత్రిగా వున్న చంద్రబాబునాయుడు ఒక రెజల్యూషన్ పెట్టారు. ఆ రెజల్యూషన్ ఏమంటే, కర్ణాటక వాళ్ల ఆలమట్టి ఎత్తు పెంచేస్తున్నారు,దాని వల్ల ఆంధ్ర ప్రదేశ్‌కు నష్టం వస్తుంది, దాన్ని అపోజ్ చేయాలని చెప్పారు. ఆ రెజల్యూషన్‌ను 1996లో యునానిమస్‌గా పాస్ చేస్తే, ఆరోజు జరిగిన ఎలక్షన్స్ తర్వాత దేవెగౌడ ను ప్రధాన మంత్రిని చేస్తే, ఆయనగారు ప్రధానమంత్రి అయిన తర్వాత ఆలమట్టికి అన్ని అనుమతులిచ్చి, కృష్ణా నదిలో నీరు లేకుండా చేయడం వల్ల ఇటు మహబూబ్‌నగర్, అటు కర్నూలు , కడప, కృష్ణా, ప్రకాశం, నల్గొండ, ఖమ్మం జిల్లాల ప్రజలు అలమటించిపోతున్నారు, దీనికి ఎవరు బాధ్యులని ఈ సభాముఖంగా అడుగుతున్నాను. అప్పర్ తుంగను కడుతున్నపుడు ఎవరు అపోజ్ చేశారు?

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఆర్‌డిఎస్ కు నీళ్లు లేకపోవడం వల్ల మా జిల్లాలో 47వేల రైతు కుటుంబాలు నష్టపోతున్నాయని మేము మా ఆవేదనను వ్యక్తం చేస్తూ నిన్న అడ్జోర్న్‌మెంటు మోషన్‌ను ఇచ్చాం . ఆర్‌డిఎస్ ను రక్షించమని మేము కోరి

తే, 1082 కు ఇచ్చారు, 1083 అంటున్నారు , 1089 వరకు వాటర్ వస్తుంది, సార్, ఆయనకేమీ తెలియదు, ఒకసారి మా జిల్లాకు వెళ్లి చూసి రమ్మనండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : సార్, నేను ఎం .ఎల్. చదివాను, లాయర్‌గా, లెక్చరర్‌గా పని చేశాను. We are expected to know all the subjects. మనం నేర్చుకుంటాం . ఇరిగేషన్ సబ్జెక్ట్ కూడా మనకు కొంతవరకు తెలుసు . ఆయన చెప్పినంత బ్లైండుగా మేమేమీ లేము. మాకేమి తెలియదని అనుకోవద్దు మీరు. అక్కడ 1090.5 వచ్చిన తర్వాత ఏవైతే మూడు గేట్లు వుంటాయో వాటిని ఆపేస్తారు. పవర్ జనరేషన్ కూడా చేయరు. ఆర్‌డిఎస్ కెనాలు మీద ఎటువంటి ఇబ్బంది వుండకూడదు, 1090.5 లోనే వాళ్లు వాటర్ డ్రా చేయాలని క్లియర్‌గా వుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

"In the event of power generation the inflow into the turbine in the power house shall be controlled by the Irrigation Department and K.P.C.L., to the extent of flows required for the irrigation." ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఆర్‌డిఎస్ కు నష్టం లేకుండా వుండాలని ఎంతో క్లియర్‌గా చెబుతూ కర్ణాటక వాళ్లు ఆ పవర్ ప్రాజెక్టుకు పర్మిషన్ ఇచ్చారు. వీళ్లకు కావలసింది 4700 క్యూసెక్కుల వాటర్. ఆర్‌డిఎస్ క్యారీయింగ్ కెపాసిటీ 850 క్యూసెక్స్ . మీకు తెలుసు కర్ణాటక వాళ్లు 1.22 టిఎంసిలు వాడుకోవలసి వుంటే, గత తొమ్మిదేళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కర్ణాటక వాళ్లు 5.6 టిఎంసిలు వాడుకుని 5789 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించుకుంటే, ఒక క్రాప్ మాత్రమే పండించుకోవలసి వుంటే రెండు పంటలు పండించుకుంటుంటే, వాళ్లు 470 శాతం ఎక్సెస్ వాటర్ వాడుకుంటె ఆనాడున్న ప్రభుత్వం ఏమి చేసింది? ఆర్‌డిఎస్‌కు సంబంధించి ఏమి ఖర్చు చేశారు? దానికేమైనా లైనింగ్ చేశారా? ఏమి చేశారని అడుగుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: As a member he is expressing his view. The Government will reply. After that clarifications can be sought. That is the view of his party or his expression. If it is wrong or if it is misled, the Government will clarify.

SRI CH.RAJESWARA RAO (Siricilla): Sir, point of order.

MR.SPEAKER: What is your point of order?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : స్పీకర్ సార్, ఈరోజు ఆర్‌డిఎస్ కెనాల్‌కు సంబంధించిన షార్ట్ డిస్‌కషన్ మన ముందు వుంది. మంత్రిగారు కూడా ఒక స్టేటుమెంటు ఇచ్చారు. ఆర్‌డిఎస్ కెనాల్ ద్వారా ఎన్ని క్యూసెక్కుల నీరిచ్చి, ఎన్ని వేల ఎకరాలకు మహబూబ్‌నగర్ జిల్లాలో నీరు ఇవ్వాలో అది జరగడం లేదని మంత్రిగారే స్వయంగా చెప్పారు. మంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటుపై నా పాయింట్ ఆఫ్ ఎక్స్‌ప్రెస్ చేయాలి కదా ! "They have excavated a canal, adjacent to the irrigation canal. The power canal has a higher designed discharge capacity of 4765 cusecs as against 850 cusecs of irrigation canal."

మ.12.30

చాలా క్లియర్‌గా ఈ ఇరిగేషన్ కెనాల్‌కు పూర్తిగా నష్టాన్ని వచ్చేట్టు చేసి, నీళ్లు ఆపు చేసి ఏ మాత్రం ప్రయోజనం లేకుండా చేశారు.

MR. SPEAKER: He is entitled to express his opinion. వారు మాట్లాడే దానిలో if you found any thing objectionable then you will be permitted. వారి అభిప్రాయం చెబుతున్నారు. The Government will reply to it and after that you can seek clarification. I advise all the Members not to indulge in allegations and deviations. The Members are requested to stick to the subject. మినిస్టరుగారు సమాధానం చెబుతారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడుః ఈ దేశంలో ముఖ్యమంత్రులుగా ఉన్న వాళ్ల బంధువులు ఏమి పనిచేసుకోకూడదా? ఇది 2002, జనవరిలో లో చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్లై చేశారు. ఎస్ఎల్ఎస్‌కు సంబంధించి చంద్రమోహన్ రెడ్డికి, వెంకయ్య నాయుడుకు మీరు పర్మిషన్ ఇవ్వలేదా? తుంగభద్రకు కృష్ణతో మాట్లాడి ఇప్పించలేదు? తుంగభద్ర మీద రెండు మినీ హైడల్ ప్రాజెక్ట్స్ కడితే మీరు ఏమి చేశారు? మీ ప్రభుత్వ హయాంలో కట్టారు. స్వర్ణ ఎనర్జీ ద్వారా వచ్చే నష్టం ఏమి లేదు. వాటర్ క్యారీయింగ్ కెపాసిటీ వచ్చి ఆర్‌డిఎస్ కెనాల్‌లో 870 క్యూసెక్స్. వీళ్లకు కావలసింది 4500 క్యూసెక్స్ . ఆ విధంగా ఉంటేనే విద్యుచ్ఛక్తి మినీ హైడల్ ప్రాజెక్ట్స్ నడుస్తాయి. సంవత్సరంలో 2, 3 నెలలు ఫ్లడ్ వస్తుంది. అప్పుడు తప్ప ఈ హైడల్ ప్రాజెక్ట్ వాడుకోరు. ఆటోమేటిక్‌గా ఫ్లడ్ వచ్చినప్పుడు ఆ వాటర్ తీసుకుంటారు. తుంగభద్రకు ఖచ్చితంగా నీళ్లు వెళ్లవలసిందే. తుంగభద్ర నుండి సుంకేశులకు పోవలసిందే. సుంకేశులకు, కృష్ణ వాటర్.......

/అంతరాయం/

మిస్టర్ స్పీకర్ః అది గవర్నమెంట్ వ్యూ కాదు. అది పార్టీ వ్యూ.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడుః వాటర్ డిస్ప్యూట్‌లో కెసి కెనాల్, సుంకేశులకు, గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు, నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు అదంతా అస్యూర్డ్ వాటర్. ఆ ఏరియాకు పోలేదు. ఇటు పోవాలి. కర్నూలు, కడప, మహబూబ్ నగర్ వారే నీళ్లు పంచుకోవలసిన అవసరం ఉంది. దీనికి ప్రాంతీయ వైషమ్యాలు కావు. మనం ఏ విధంగా కర్నాటక నుండి నీళ్లు తెచ్చుకోవాలనే దానికి ప్రయత్నం చేయాలి. కాని ఈ విధంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం పద్ధతి కాదు. ఆ రోజు చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏమి చేశారు? ఆర్‌డిఎస్‌లో కర్నాటక వాళ్లు ఎక్కువగా నీళ్లు వాడుకుంటుంటే ఏమైనా కంట్రోల్ చేశారా? ఏమి చర్య తీసుకున్నారు? కేంద్ర ప్రభుత్వంలో యునైటెడ్ ఫ్రంట్ పెట్టారు. ఎన్‌డిఎ పెట్టారు. మొత్తం 6, 7 సంవత్సరాలుగా కేంద్రంలో చక్రం తిప్పారు. వాజ్‌పేయి, దేవెగౌడ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఈ వాటర్ డిస్ప్యూట్ గురించి మీరు ఏమైనా పట్టించుకున్నారా? ఈ రోజు ముఖ్యమంత్రిగారి తోడల్లుడు అని పేపర్స్‌లో వ్రాయడం . ఎస్ఎల్ఎస్ చెబితే జనార్థన్ రెడ్డిగారి సంబంధం అని చెప్పడం ఎంత సత్యదూరం ? ఆ ప్రాజెక్ట్ ఎస్ఎల్ఎస్ వేమూరి చెంచయ్య, సర్వేపల్లి నియోజక వర్గంలో బయో మాస్ హైడల్ ప్రాజెక్ట్ పెడితే దానిని ఓపెన్ చేసింది వెంకయ్యనాయుడు, చంద్రబాబు నాయుడు గారు. భద్ర నది మీద చంద్రమోహన్ రెడ్డి, చెంచయ్య కలిసి మినీ హైడల్ ప్రాజెక్ట్ పెడుతున్నారు. మీ తెలుగుదేశం పార్టీలో మినీ హైడల్ ప్రాజెక్ట్ తీసుకొని మీరు చేసుకోలేదా? ★★[**]

MR. SPEAKER: Please get into the subject. త్వరగా కంక్లూడ్ చేయండి. It is already twenty minutes now.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, ★★

/అంతరాయం/

[**] Expunged as ordered by the Chair.

రెండు మెగావాట్లు పర్మిషన్ ఇచ్చారని అన్నారు. తరువాత మూడు మెగావాట్లు అని, తరువాత నాలుగున్నర మెగావాట్లుకు పర్మిషన్ ఇచ్చామన్నారు. చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు షార్ట్ జెస్టేషన్ ప్రాజెక్ట్సు ఆరు ఇచ్చారు. వాటిని 24 నెలల్లో పూర్తి చేయాలని , నాఫ్తా బేస్డ్ అని అన్నారు. వాటిని 150 మెగావాట్లు అని అన్నారు. వాటిని 350 మెగావాట్లు చేశారు. కోనసీమ పవర్ ప్లాంట్ ఎవరిది? దానిని 450 మెగావాట్లు చేశారు. ప్లాంట్‌లో ఎంత కెపాసిటీ ఉంటే అంత కెపాసిటి ..........

/అంతరాయం/

మిస్టర్ స్పీకర్ః మీరు కూర్చోండి. You have to conclude now. I have called Lakshma Reddy.

/అంతరాయం/

/తెలుగుదేశం సభ్యులు శ్రీ పి.కేశవ్, శ్రీ వి.నరేందర్ రెడ్డి, శ్రీ ఇ.దయాకర్‌రావు, శ్రీ ఎ.శ్రీదేవి, శ్రీ డి.నరేంద్రకుమార్,శ్రీ బి.సి. గోవిందప్ప, శ్రీమతి పడాల అరుణ, కుమారి పి. సుజాత మొదలైనవారు పోడియం దగ్గరకు వెళ్లి అంతరాయం కలిగించసాగారు./

MR. SPEAKER: Please take your seats. I have stopped his mike. మీరు కూర్చోండి నేను చెబుతాను. I will show as to how he started. Please take your seats.
మ.12.40

(" ఈ హౌస్‌లో వ్యక్తిగతమైన ఆరోపణలు చేస్తున్నారు "
" హౌస్‌ను తప్పుదారి పట్టిస్తున్నారు "
ఈ విధంగా మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లి మాట్లాడసాగారు. స్పీకర్ గారి అభ్యర్థన మేరకు తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు వారి స్థానాలలో వెళ్లి కూర్చున్నారు. )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) ః స్పీకర్ సర్, ఒక విషయం మీద డిబేట్‌ను ఫర్‌దర్‌గా తీసుకొనే ముందు ఇక్కడ మినిష్టరు గారు షార్ట్ డిస్కషన్‌కు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ముద్దు కృష్ణమనాయుడు గారు ఇంతసేపూ మాట్లాడారు. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఆంధ్ర ప్రదేశ్ నష్టపోతుంది, ఆ విషయంను నేను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామని ఇందులో స్పష్టంగా చెప్పారు. కర్నాటక ప్రభుత్వం రైతాంగానికి పూర్తిగా అన్యాయం చేస్తుంది. అన్యాయం అనేది స్పష్టం. ఎందుకంటే I want to bring to the notice of the House only one single technical point. 1083 లోపల ఇచ్చారు గనుక ప్రాబ్లం లేదు అనే ధోరణిలో మాట్లాడుతున్నారు. ఇక్కడ 1089 ఫీట్స్ వుంటే తప్ప టోటల్‌గా వాటర్ push up కాదు అనేది వాళ్లే చెబుతున్నారు. ఇది వాస్తవం. 850 క్యూసెక్కుల వాటర్ పుష్ కావాలంటే 1089 ఫీట్స్ వుంటే తప్ప కాదు. ప్రాజెక్టు 1083 ఫీట్స్ లెవల్స్‌లో పెట్టారు. కనుక ఇది ౩ుజూడొప్పు మీటర్ మాత్రమే వన్ ఫీట్ మాత్రమే బెడ్ లెవల్ వచ్చి 82 ఫీట్స్ వుంది అక్కడ. కనుక ఎట్టి పరిస్థితులలో ఈ ప్రాజెక్టు కంప్లీట్ అయిపోతేగాని ఆర్‌డియస్.,కు నీళ్లు వచ్చే ప్రసక్తి లేదు. కాకపోతే ముద్దు కృష్ణమనాయుడు గారు అన్నట్లుగా కెనాల్ ఏదో ఒక రాష్ట్రానికి, ఏదో ఒక ప్రాంతానికి పోతుంది కదా అంటే అది వేరే విషయం. అంటే ఆర్‌డియస్., పోయినా ఫరవాలేదని ప్రభుత్వం స్టాండ్ తీసుకుంటే దాని మీద క్లారిఫై చేయమని చెబుతున్నాను. కనుక ఈ రోజున వారి ఆర్గుమెంట్ ఏమిటంటే ఎట్టి పరిస్థితులలో ఈ ప్రాజెక్టు కంప్లీట్ కావాలని. దానికి మేము సపోర్టు చేస్తున్నామన్న ధోరణిలోముద్దు కృష్ణమనాయుడు గారు మాట్లాడుతున్నారు. మంత్రి గారు మాత్రం మేము అబ్జెక్ట్ చేసినట్లు చెబుతున్నారు. గవర్నమెంట్ దేనికి స్టాండ్ అన్నది ముఖ్యమంత్రి గారు చెప్పాలి. ఈ విషయం పైన గవర్నమెంట్ స్టాండ్ ఏమిటి? మీ సభ్యులు చెప్పినట్లుగా ఈ

ప్రాజెక్టు కట్టినా ఫరవాలేదా, లేకపోయినట్లయితే ఆర్‌డియస్., కట్టడం మూలంగా ఖచ్చితంగా ఇప్పటికే మహబూబ్ నగర్ జిల్లాలో ఆకలి చావులతో చస్తున్నారు. ఏ మాత్రం నీళ్లు రాకున్నా ఫరవాలేదు, నాశనం అయినా ఫరవాలేదు. మాకు, మా బంధువులకు రావాల్సిందేనని చెప్పి ముఖ్యమంత్రి గారు భావిస్తున్నారా? ఆ విషయం క్లారిఫై చేయాలని చెప్పి ఫర్దర్ డిబేట్‌కు ముందు ఇదేదో వ్యక్తిగత విమర్శకు సంబంధించిన సమస్య కాదు ఇది. ఇది ముఖ్యమంత్రి గారిది కాని, చంద్రబాబు నాయుడు గారిది కాని లేకపోతే జనార్ధన రెడ్డి గారికి సంబంధించిన సమస్య కాదు ఇది. ఇది క్లియర్ కట్‌గా ఆర్‌డియస్., పైన ఈనాడు పవర్ ప్రాజెక్టులు కట్టడం మీరు జస్టిఫై చేస్తున్నారా? లేకపోతే దానిని ఆపడానికి చిత్తశుద్ధిగా ప్రయత్నం చేస్తారా? ఈ విషయం చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, చర్చలు దారితప్పుతున్నట్లుగా కనబడుతున్నాయి. అసలు వాళ్లకు బొత్తిగా వినే ఓపిక గాని, మంచి మాట వినడానికి వారు తయారుగా లేరండి. దురదృష్టమండీ ఇదీ. మంచి మాట చెబితే వినే అవకాశం లేదు. ప్రతి దానికీ పోడియం దగ్గరకు పరిగెత్తుకు రావడం, ఎవరైనా మాట్లాడుతూ వుంటే మీకు ఇష్టం లేని మాటను ముందే ఊహించుకొని గయ్యిన, గయ్యాళితనంతో మీద పడతారు ఎందుకండీ? ఏముందని, నేను ఏమి మాట్లాడానని. ఏం, వినే ఓపిక లేదా?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఇప్పుడు రాష్ట్ర ప్రయోజనాలు ప్రధానం. ప్రతి పక్షంలో వున్న పార్టీ గాని, పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ గాని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన అవసరం వుంది. దానికి ఏదైనా ప్రశాంతముగా మాట్లాడుకోవచ్చు, సూచనలు ఇవ్వవచ్చు. లక్ష్మయ్య గారి స్టేట్‌మెంట్‌లో రాష్ట్రంలో నష్టం జరుగుతుందనే మాట చెప్పారు. ఆ మాట చెప్పవద్దంటారా ఎవరైనా?అది అంగీకరిస్తున్నాము. ప్రభుత్వం తరపున, ప్రభుత్వంలో ఆ శాఖను చేస్తున్న మంత్రిగా, ప్రభుత్వానికి వున్న ఆలోచన తెలియపరచారు. ముద్దు కృష్ణమనాయుడు గారు కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడిగా వారికి వున్న అవగాహనతో మీరు గాని, ప్రభుత్వం గాని, ఎవరైనా అపోహ పడతారేమో, అలా కాదు అని వారు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. వారికి ఆ హక్కు లేదా? మీరు మాట్లాడినప్పుడు సమస్యను సమస్యగా చూచి ఈ రాజోలు బండ డైవర్షన్ స్కీం చర్చలో మహబూబ్ నగర్ జిల్లాలోని రైతాంగానికి చాలా అన్యాయం జరుగుతుంది అనే ఆలోచన, అపోహ లేకపోతే బాధ ......

( అంతరాయం )

ఆ మాటేనండీ, చెబుతుంది. మీరు చెప్పినప్పుడు మేము మెదలకుండా కూర్చొని విన్నామండి. ఆ భావన వున్నప్పుడు వారు ఆ విషయం వరకు వ్యక్తం చేస్తే అసలు వివాదం వుండదు. వారు దానిలో మామూలుగా మసాలాలు చొప్పించి ఆ కట్టినాయన రాజశేఖర్ రెడ్డి గారికి బంధువని, ఆనాడు ఈయనకు ఫోన్ చేశారని, యస్.యం. కృష్ణకు చెప్పాడని ఏవేవో మాట్లాడుతూ వుంటే దీనిని ప్రక్కదారి పట్టించినట్లు అవుతుంది. మీరు ఒక మాట అన్న తరువాత ముద్దు కృష్ణమ నాయుడు ఇక్కడ వున్న వారికి సమాచారం చెబుతున్నారు. న్యాయమా, కాదా? రాజోలు బండ పైన కర్నాటక ఏరియాలో ఒక మినీ హైడల్ ప్రాజెక్టు కట్టడానికి మా ప్రభుత్వం 2002లో అనుమతిస్తే, ఆనాడు మీరు ఏ రకమైన అభ్యంతరం పెట్టారో మీరు గాని, ఎవరైనా వివరిస్తే మంచిది. వినడానికి మేము తయారుగా వున్నాము. ఒక్క మహబూబ్ నగర్ జిల్లాలోనే కాదు, కృష్ణా ఎగువన కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా ప్రాజెక్టులు కట్టుకున్నందు వలన కృష్ణ క్రింద వరకు కూడా, సముద్రంలో కలిసేంత వరకు కూడా నష్టం కలుగుతుంది. అంటే మీరు చెప్పిన మాటే సబ్జెక్ట్. అధ్యక్షా, క్రింది వరకూ నష్టం కలుగుతుంది అని వివరించే దానికి ఆయన ప్రయత్నం చేశారు. మా మిత్రులను గాని, వారిని గాని, సభను గాని నేను కోరేది ఒక్కటే. విషయానికి పరిమితమై మాట్లాడుదాము. మనం ఏమి చేయాలో ఆలోచించి చేద్దాము. మీరు ఏవైనా మంచి సూచనలు వుంటే చేయండి. గతంలో కర్నాటక ప్రభుత్వం వారు ఏవైనా ప్రాజెక్టులు కడితే ఆపాము. మా అనుభవం తీసుకోండి. ఆ విధంగా మీరు కూడా చేయండి అని మాకు సూచన చేస్తే ఆ సూచన మేరకు మేముకూడా నడిచే దానికి తయారుగా వున్నాము. అంతేగాని కేవలం దీనిని రాజకీయం చేసి, బురద చల్లే దానికి ప్రయత్నం చేస్తే ఎంత దారుణం. చీఫ్ సెక్రటరీ గాని, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇరిగేషన్ గాని సభలో డిఫెండ్ చేసుకొనే దానికి వీలు లేదు. వారే కాదు,

అనేక మంది ఇతర ఆఫీసర్స్ కూడా. కనీసం వారిని కూడా స్పేర్ చేయకుండా, రాజకీయాలలో వున్నాము కాబట్టి మంత్రులు గాని, ముఖ్యమంత్రులు గాని మీరు ఏ ఆరోపణ చేసినా తిరిగి మేము జవాబు చెప్పుకునే దానికి అవకాశం వుంది. మీరు వింటారా, వినరా? కన్విన్స్ అవుతారా, లేదా అనేది వేరే విషయం. కాని డిఫెండ్ చేసుకోడానికి వీలులేని వారిని మనం ఇట్లా మాట్లాడడం సవ్యం కాదు. నా రిక్వెస్ట్‌ను దయచేసి ఆలోచించండి. ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న ప్రజానీకానికి న్యాయం కలుగడానికి ఏమి చేయాలో కన్‌స్ట్రక్టివ్‌గా సూచన చేయండి. ఈ ప్రభుత్వం తయారుగా వుంది. ఈ ప్రభుత్వం ఇక్కడ వున్న ప్రజల పరిరక్షణ, ఇక్కడ వున్న పంట పొలాలకు నీళ్లు రావల్సింది రాకుండా పోతూ వుంటే, కళ్లప్పగించి కూర్చోడానికి మేము తయారుగా లేము. మీకు తెలుసు, మీరు కూడా శాసనసభలో వున్నారు. పి. జనార్థన రెడ్డి ఆ రోజులలో ఆల్మట్టి వ్యవహారం వెలికి తీసుకువచ్చే వరకు కూడా ప్రభుత్వం ఇంకా కదలకుండా వుంది. మిమ్ములను గుర్తు చేసి, తట్టి లేపి, ఇదిగో మనకు నష్టం జరుగుతుంది అని చెప్పారు. అలా మనకు నష్టం కన్‌స్ట్రక్టివ్‌గా వుంటే చెప్పండి. మీరు కూడా ఏదైనా చెప్పండి. దయచేసి ఈ సమస్యను మనం సమస్యగా చూచి ఎట్లా మన హక్కులు పరిరక్షించుకుందాము అనే దాని మీద పరిమితం అయితే బాగుంటుందని నా విజ్ఞాపనను చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ) ః అధ్యక్షా, ఆర్‌డియస్., గురించి రోశయ్య గారు మాట్లాడేటప్పుడు నేను అన్నీ విన్నాను. వారు కూడా వినవలసిన అవసరం వుంది.
మ.12.50

అధ్యక్షా, ఈ ప్రాజెక్టు ఈరోజుది కాదు. ఇండిపెండెన్స్ కంటే ముందు ఆ రోజు నిజాం కట్టినటువంటిది ఈ ఆర్.డి.ఎస్. అదే విధంగా 45 వేల ...

(అంతరాయం)

I am talking about only RDS. వారు ఆరోపణలు చాలా చేసారు. దాని గురించి మాట్లాడడం లేదు. ఈ హౌస్‌లో వారికి ఆరోపణలు చెయ్యడం అలవాటైపోయింది. ప్రజా సమస్యలు ఏవైనా వస్తే ఎదురు దాడి చెయ్యడం. ఎదురు దాడి చేస్తే ప్రజలు వాళ్లని అభినందిస్తారని అనుకుంటున్నారు. ప్రతి విషయంలోకూడా మీరు చూస్తునే ఉన్నారు. ఈనాడు ఆర్.డి.ఎస్ విషయం మీ దృష్టికి తీసుకొస్తే వారు మా మీద ఆరోపణలు, బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు. అయినా మేము బాధ పడడం లేదు. ఎంత బురద జల్లినా మేము ప్రజల కోసమే మాట్లాడుతున్నాము. వాళ్లు అరచినా నేను బాధ పడను.

అధ్యక్షా, ఈ విషయంలో, ఈ హౌస్‌లో అందరూ అన్ రీజనబుల్‌గా ఉంటారని నేను అనుకోవడం లేదు. ఆర్‌డిఎస్ విషయంలో చాలా సంవత్సరాలుగా ఆందోళన జరిగింది. 87 వేల ఎకరాలలో పూర్తిగా ఆయకట్టుకు నీళ్లు రాలేదు. ఆర్‌డిఎస్ ఆనకట్ట దగ్గర కొన్ని స్లూయిస్ ఉన్నాయని, ఈ హౌస్‌లో, బయట ఆందోళన జరిగిన మాట వాస్తవం. అలాంటప్పుడు ఈనాడు 100 యార్డ్స్‌లో ఈనాడు పవర్ ప్రాజెక్టు కడుతున్నారు, పైన కంపేర్ చేస్తున్నారు. పైన కూడా తెలిస్తే మనం అపోజ్ చెయ్యాలి. మన హక్కులను మనం కాపాడాలి. 100 యార్డ్స్‌లో చూస్తే 850 క్యూసెక్కుల నీరు ఆర్‌డిఎస్‌లో ఫ్లో కావాలి మొత్తం ఆయకట్టు కావాలంటే. 850 క్యూసెక్కులు 143 కి.మి పోవాలి. ఈరోజు 100 యార్డ్స్‌లో సుమారు నలభై అడుగుల డీప్ పెట్టి మొత్తం 1083 హైట్ లెవల్ పెట్టి ..... 1089 హైట్ ఉంటే తప్ప 850 క్యూసెక్కుల నీళ్లు పోయే పరిస్థితి లేదు. అలాంటప్పుడు ఒక్క చుక్క కూడా ఆర్‌డిఎస్‌కి రాదు. ఆర్‌డిఎస్‌కి పోయే నీళ్లు కూడా రివర్స్ ఫ్లో వచ్చి మొత్తం ఈ పవర్ ప్రాజెక్ట్ మీద పడే పరిస్థితి వస్తుంది. ఆ విషయం ఆలోచించకుండా ఎంతసేపు వ్యాపారం చేసుకోకుడదా అంటారు. ఆ విషయం ఇక్కడ నేను మాట్లాడడం లేదు. వాళ్లని వ్యాపారం చేసుకోమనండి. ఆర్‌డిఎస్ రైతులు ఎన్నో సంవత్సరాల నుండి బాధ పడుతున్నారు. ఈనాడు లింక్ కెనాల్ తీసుకొచ్చి ముప్పై వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చాము. దీని వల్ల యాభై వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలి. ఎట్టి పరిస్థితులలో అయినా ఇది వస్తే ఒక్క ఎకరాకు కూడా నీళ్లు రావు. అదే మా ఆవేదన. అది మేము చెబుతుంటే వినే పరిస్థితిలో లేరు. మంత్రి గారు సమాధానం చెప్పారు. 850 క్యూ సెక్కుల సాగు నీటి కాలువకు గాను 4765 క్యూ సెక్కుల మేరకు ..

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారు మినిస్టర్ గారిని క్లారిఫై చెయ్యనివ్వండి. మినిస్టర్ గారు క్లారిఫై చేసిన తరువాత మీరు అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరు అర్థం చేసుకోవాలి. రోశయ్య గారు చెప్పిన దానికి నేను చెబుతున్నాను. సబ్జెక్ట్‌ను డీవియేట్ చెయ్యాలని ప్రయత్నం చేస్తున్నారు. రోశయ్య గారు కూడా మాట్లాడారు, మా మంత్రి గారు వేరే సమాధానం చెబుతున్నారు, మా మెంబర్ వేరే చెబుతున్నారని. అంటే వారి ఉద్దేశ్యం, వారి పార్టీ వ్యూ ఒకటి, మంత్రి గారి వ్యూ ఒకటి. ఇద్దరికీ ఒక వ్యూ లేదు. ఒకసారి రికార్డ్స్ చూడండి. ముద్దుకృష్ణను నాయుడు గారు ఏమి మాట్లాడారు, మంత్రి గారు ఏమి సమాధానమిచ్చారో ఒక సారి చూడండి. రెండింటికి సంబంధం లేదు. నేను అందుకే ముఖ్యమంత్రి గారిని స్పష్టంగా అడుగుతున్నాను. ఆర్‌డిఎస్ నీళ్లు ఇవ్వాలని అనుకుంటున్నారా, ఈ పవర్ ప్రాజెక్టు ద్వారా నష్టం ఉంటుందా, కర్నాటక గవర్నమెంట్ మిమ్మల్ని అడిగి చేశారా, మీకు ఈ ఇన్‌ఫర్మేషన్ వచ్చిందా, ఇనఫర్మేషన్ వచ్చినప్పుడు మీరు ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ముఖ్యమంత్రి గారి తోడల్లుడు ఈ ప్రాజెక్టు కట్టారని కాదు కట్టుకోకూడదనే పరిస్థితి వస్తే ఇది చాలా దారుణమని మనవి చేస్తున్నాను. రోశయ్య గారు! మీరు వ్యాపారం చేసుకోండి. ఈ ప్రాంత ప్రజలని దెబ్బతీసే పరిస్థితి తేవొద్దని మిమ్మల్నందరినీ కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణను నాయుడు: అధ్యక్షా, నేను ఆర్‌డిఎస్‌కి నీళ్లు ఇవ్వకూడదని చెప్పడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా వాళ్ల బాధలు తగ్గించవలసిందే, ఆ కరువు ప్రాంతాలను కాపాడడం కోసం మా ముఖ్యమంత్రి గారు అందరి కంటే ముందే ఉంటారు. మంత్రి గారు జనవరిలో లెటర్ రాసారు. దాని తరువాత అరుణ గారు, చిన్నారెడ్డి గారు, వెంకటరామి రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్లు చెప్పిన తరువాతే జనార్థన రెడ్డి గారు వెళ్లి రాజకీయంగా ఇష్యూ చేశారు తప్ప దీనిని ఏ విధంగా ఇద్దరం కలిసి ఫైట్ చెయ్యాలి అనే దృష్టి లేకుండా, ముఖ్యమంత్రి గారి తోడల్లుడు .... ముఖ్యమంత్రి గారి నోట్లో బంగారం, ప్రజల నోట్లు మట్టి అంటే what is this non sense ? ఈ విధంగా మాట్లాడడమా? ఒక ముఖ్యమంత్రి గారి మీద ఏ విధమైన ఆధారంతో ఈ విధంగా మాట్లాడుతున్నారు? రాజశేఖర రెడ్డి గారు ఫోన్ చేశారన్నారు what is the record they got? ఈ విధంగా అలిగేషన్స్ తరువాత what happened? మా పార్టీ తరపున మేము చెప్పుకునే హక్కు మాకు లేదా? మేము చెప్పింది మీరు వినండి అంటే ఎలా జరుగుతుంది? మనకన్నా ఎక్కువ కలమల ఎం.ఎల్.ఏ he is Janata Dal (S) మునియప్ప ముద్దప్ప . ఆయన ఇరిగేషన్ మంత్రిగా పనిచేశారు, దేవగౌడ ప్రభుత్వంలో. ఆ ఏరియా అతను, లోకల్ ఎం.ఎల్.ఏ ఆయన కూడా నీళ్లు రావన్న అప్రహెన్షన్‌తో జనవరిలో పోయి ఆపాడు. ఆపితే, గవర్నమెంట్ అఫ్ కర్నాటక సి.ఇని, ఎస్.ఇని, రాయచూర్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న అందరి ఎం.ఎల్.ఏలని తీసుకెళ్లి ఆ తరువాత అన్ని పొలిటికల్ పార్టీస్‌ని పిలిచి అక్కడ మీటింగ్ పెట్టుకొని ... అక్కడ ఆ సి.ఇ ఆపించారు. ఇక్కడ దీనికి ఎటువంటి అవాంతరం జరగదు. 1090.5 అంటే 1090 దగ్గర! ఆ హైట్ లెవల్ సార్. 1095 కి ఎంత దాటి వచ్చినా అది తుంగభద్రకు వెళ్లిపోతుంది. 1090.5 అనే వాటర్ లెవల్ ఎప్పుడు ఉంటుందో అప్పుడే ఆ టర్బన్స్ నడపాలి. అది తగ్గిందనుకోండి ఆటోమ్యాటిక్‌గా gates will be closed by the Karnataka Engineers. వాళ్లు ఒక ఇంజన్ వేస్తారు, వాళ్లు వేసిన ఇంజన్ మీద మనకు నమ్మకం లేకపోతే మనం ఒక ఇంజన్ వేసుకుందాము. We will see that 1090.5 . 1090.5కి తగ్గితే నీళ్లు తుంగభద్రకు వెళ్తాయి. నీళ్లు రావు. కాబట్టి ...

(అంతరాయం)

ఈ విధంగా వక్రీకరించి మాట్లాడడం మంచి పద్ధతి కాదు. కాలువ లోపల తవ్వుతారని జనార్థన రెడ్డి గారు చెప్పారు. డైవర్షన్ కెనాల్ తవ్వాలని, ఆర్‌డిఎస్ కెనాల్‌కి ఎటువంటి ఇబ్బంది రాకుండదని వాళ్లు ఇచ్చిన ఆర్డర్‌లో క్లియర్ కట్‌గా ఉంది. ఇంత

క్లారిటీ ఉంటే ఫడ్ వాటర్‌నే వాటుకోవాలని ఉంటే ... ఆర్.డి.ఎస్‌కి ఎంత నష్టం వస్తుందండి? కర్నాటక కూడా ఇందులో 6 టి.యం.సిలు వాడుకుంటుంది. దాదాపు ఆరు వేల ఎకరాలకి వాళ్లకు హక్కు ఉంది. నీళ్లంతా వెళ్లిపోతే భూభాగం ఏమవుతుంది? వాళ్లకు నష్టం ఇంకా ఎక్కువ అవుతుంది. కర్నాటక ప్రజలు ఊరుకుంటారా? Moreover, ఈ నీళ్లు వదిలితే ఆంధ్రాకు వస్తుంది కాని కర్నాటకకు వెళ్లదు. ఒకవేళ మిస్చిఫ్ చెయ్యాలని కర్నాటక ప్రభుత్వం అనుకుంటే వదిలే నీళ్లు ఆంధ్రాకు వస్తాయి కాని కర్నాటకు పోదు. వాళ్లు కూడా తగిన చర్యలు తీసుకొని , ఫ్లడ్ వాటర్‌ని వాడుకోవాలి, టర్బైన్స్ నడపాలని అన్నీ కూడా పకడ్బందీగా జి.ఒలు ఇచ్చి వాళ్లు మానిటర్ చేసి లాక్ అండ్ కీ కూడా ఆ ఇంజనీరు దగ్గర పెట్టుకొని చేసుకుంటున్నారు. మామూలుగా మనం ఎవరైనా నమ్మాలి. ఈనాడు నాగార్జున సాగర్ లో రెండు కెనాల్స్ ఉన్నాయి. రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్. దాదాపు 200 కి.మి నుండి 250 కి.మి వరకు పోతున్నాయి. అందులో సబ్ కెనాల్స్ ఇంకా కొన్ని ఉంటాయి. ప్రతి దానికి లాక్ ఉంటుంది. ఆ టెయిలెండ్‌కి వెళ్లాలంటే ఈ లాక్‌ను కంట్రోల్ చేస్తేనే టెయిలాండ్‌కి వెళ్తుంది. లేకపోతే ప్రతి కెనాల్‌కి ఒకొక్క మెయిన్ కెనాల్‌ని ప్రాజెక్టు ఇచ్చి తీసుకుపోతామా? ఇదే ఆర్‌డిఎస్‌లో 12 తూములు కర్నాటకలో ఉన్నాయి. 40 తూములు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఆ 12 తూములను డెలివర్ చేస్తే నీళ్లు వస్తాయి. లేకపోతే వాళ్లు ఇల్లీగల్‌గా వాడుకుంటారు. మోటర్స్ పెట్టుకుంటారు దానిని 9 ఏళ్లు పరిపాలనలో ఉండి నివారించలేకపోయారు. కర్నాటక వాళ్లు ఆల్మట్టిని ఎంత పెంచినా తెలుగుదేశం వాళ్లు పట్టించుకోలేదు, ఎగువ తుంగభద్ర, అప్పర్ ప్రైమరీ కట్టినా పట్టించుకోలేదు. ఈ పాపాలన్నీ వాళ్లు చేసి ఈరోజు ఒక చిన్న హైడల్ ప్రాజెక్టు పెడితే దాని వల్ల ముఖ్యమంత్రి గారిని నిందించడం ఏమి న్యాయం ? ఇదేమైనా న్యాయమా? ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయిన డెసిషన్ తీసుకున్నారా? దీనికి జనవరిలో కర్నాటకలో ఐసిఎస్ జరిగింది. అక్కడ అఖిలపక్షం నిర్ణయించి దీని వల్ల ఎటువంటి నష్టం లేదు ఆర్‌డిఎస్‌కి అన్నతరువాతే వర్క్ స్టార్ట్ చేశారు. మనం ఆయనను పర్సనల్ అలిగేషన్ చేస్తూ ఒక ముఖ్యమంత్రి గారిని ఆయన బంధువని ఇలా అనడం న్యాయమా? ఎంత మంది తెలుగుదేశం పార్టీలో ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టుకోలేదు?
మ 1.00

పవర్‌ప్లాంట్స్ పెట్టుకోలేదు. కంట్రాక్టులు చేసుకోవడం లేదు. ఈ రోజు వారు నీతులు చెబితే ఎట్లా?

డా. ఎన్.జనార్ధన్ రెడ్డి:- స్పీకర్ సర్, I am on a point of order.

(అంతరాయం)

MR. SPEAKER: After the Minister's reply is over, I will give you chance.

(అంతరాయం)

ఔనండీ. మీరు చెప్పింది వారు చెప్పారు. వారు చెప్పింది మీరు చెబుతారు. ఎట్లానండి? He has mentioned about the allegations made by you during the course of your speech.

{Interruptions}

I do not allow this. This is not a good practice. Since you have made allegations, he has also made allegations.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- ఇదేమీ బాగా లేదు సర్.

MR. SPEAKER: This is not a good practice. Janardhan Reddy garu, you see the kind of pandemonium in the House. I cannot allow the allegations and counter allegations in the House. He has mentioned about what you have said and now you wanted to say on what he said. వారు చెప్పారు కాబట్టి మీరు చెబుతారు. మీరు చెప్పారు కాబట్టి వారు చెప్పారు. అక్కడి నుంచీ కౌంటర్ ఎలిగేషన్స్. పరస్పర ఆరోపణలు. I

made it very clear. The allegations made without any substantial evidence and the counter allegations made without proper notices are removed from the records. Now, I don't allow any further discussion on the allegations.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- సర్ నేను ముఖ్యమంత్రి గారిపేరు తీసుకోవడానికి నేను వారికి నోటీసు ఇచ్చాను. ముద్దుకృష్ణను నాయుడు నోటీసు ఇవ్వకుండా నన్నూ, నా కుటుంబ సభ్యులను గూర్చి మాట్లాడడం ఏమైనా సమంజసమా? మీరు ఎందుకు అడ్డుపడలేదు? ఎందుకు మీరు తొలగించ లేదు. ఒకవేళ ----

(అంతరాయం)

MR. SPEAKER: I have called Lakshma Reddy. జనార్ధన్ రెడ్డి గారూ కూర్చోండి. One Member cannot take the House to ransom.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు తమ తమ సీట్లు వదిలి ముందుకు వచ్చి జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేయసాగారు)

స్పీకర్:- ఈ రోజు ఈ సబ్జెక్ట్ పైన మాట్లాడాలి. కూర్చోండి.

(అంతరాయం)

ఔనండీ మీరు చెప్పారు. మీరు ఒకటి చెబుతారు. వారు ఒకటి చెబుతారు. ఇటు ఎక్స్‌ప్లనేషన్, అటు ఎక్స్‌ప్లనేషన్ ఉంటుంది. What is this? మిగతా పార్టీల వారు కూడా మాట్లాడాలి ఈ సబ్జెక్ట్ పైన. మీరంతా కూర్చోండి.

MR. SPEAKER: On a point of order మీరు మాట్లాడతాము అన్నారు. I made it very clear that allegations made without substantial evidence and allegations made without proper notices are expunged from the records.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- వారు నా పైన ఆరోపణలు చేశారు.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు ఆరోపణల పైన చర్చనా? Even other party Members are entitled to speak on the subject. This is short discussion; you cannot hold the House like this. I am not allowing anything more on this. ఔనండీ ఆరోపణలపైన చర్చ అవసరం లేదు. మీరు ఒక ఆరోపణ చేస్తారు. కూర్చుంటారు. అటువైపు ఆరోపణ చేస్తారు. ఎలా?

(అంతరాయం)

నేను మీకు అవకాశం ఇచ్చాను. మీరు మాట్లాడారు. అయిపోయింది. ఆరోపణలు చేస్తారు. ఎక్స్‌ప్లనేషన్స్ అంటారు. మీకు అరగంట సమయం ఇచ్చాను. నేను మిగతా సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి కదా? I have restrained him and I am restraining you also. The allegations made without substantial evidence and proper notices are expunged from the records.

శ్రీ చాడా వెంకటరెడ్డి:- మేము ప్రొటెస్ట్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్:– నర్సింహయ్య గారు, వెంకట రెడ్డి గారూ కూర్చోండి. నేను ఈ అంశాన్ని క్లోజ్ చేశాను. ఆరోపణలపైన చర్చ అవసరం లేదు. సబ్జెక్ట్ పైన చర్చ జరగాలి.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:–నేను ప్రొటెస్ట్ చేస్తాను.

(అంతరాయం)

స్పీకర్: మీరు ప్రొటెస్ట్ చేయనవసరం లేదు. ఆరోపణలు, ఆరోపణలు. వాటీజ్ దిస్? You have to control your Member. What kind of behaviour is this? What is this? When we are on the subject, we have to speak on the subject. I have given you opportunity and you have made your point very clear. You are deviating from the subject; we have to get back into the subject. You cannot dictate like this?

(తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి తమకు అవకాశం ఇవ్వాలంటూ డిమాండ్ చేయసాగారు)

నేను వారికి అవకాశం ఇచ్చాను. వారు మాట్లాడారు. This is short discussion; each and every Member is entitled to speak on the subject. I have called Lakshma Reddy to speak on the subject. సబ్జెక్ట్ కావాలా? లేక ఆరోపణలు కావాలా?

{Interruptions}

You cannot go on like this. You are setting very bad trend in the House. We have to speak on the subject but not on the allegations. The House has to function with certain norms.

{At this juncture, Dr. N. Janardhan Reddy rushed to the podium}

You cannot dictate the chair. I have expunged the allegations that are made without notice. I have given you opportunity to speak. What is that you want to prove?

{Interruptions}

You cannot get into an argument with the chair. What is this behaviour?

మ. 1.10

It is not proper. Go and take your seats. వారి తరువాత మరొకరు మాట్లాడతారు. వారికి అవకాశం యివ్వాలి. ఏమిటండీ ఇది? వరుసగా మాట్లాడుతూ పోతారా? It is not proper. Go and take your seats. You are advised to go and take your seats.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లిపోయారు )

I want to set the records straight. Whenever allegations are sought to be made, they should be with a proper notice. Before giving notice, they have to be substantiated. You have to convince. I have permitted you. You have made your allegations. These allegations are counted. They had gone beyond a certain limit where notice has not been given to me. I have expunged that. జనార్ధనరెడ్డిగారూ, మీరు పర్సనల్ ఎక్స్ప్లనేషన్‌కు అవకాశం కావాలని అడిగారు. Before that, Leader of Opposition wants to talk. I gave option again. You wanted a personal explanation. మీరు మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ అదీ, ఇదీ అన్నప్పుడు నేను ఆపాలి కదా.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: ( గౌరవ సభాపతికి రెండు చేతులు ఎత్తి మొక్కుతూ) సభ నడిపించండి సార్.

మిష్టర్ స్పీకర్: మీరు ఆరోపణలు చేస్తే అవతలి వారు తిరిగి ఆరోపణలు చేస్తారు. ఇదేమన్నా ఆరోపణలపైన చర్చా?

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: మీకు దండం పెడతాను. సభను నడిపించండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా,

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా,

మిష్టర్ స్పీకర్: నేను అపోజిషన్ లీడర్ గారిని పిలిచాను. రాములు గారూ మీరు కూర్చోండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈరోజు వ్యక్తిగత ఆరోపణలు చేసిన వారిని మేము కౌంటర్ చేయడం లేదు. మాకు అవకాశం కూడా రావడం లేదు. సబ్జెక్ట్ పక్కదారి పట్టించకుండా కంటిన్యూ చేయండి. నేను అప్పీలు చేస్తున్నాను. నేను జనార్దనరెడ్డి గారికి, మా పార్టీలోని మిగతా వారికి , అవతలి వారు వారి మీద వ్యక్తిగత ఆరోపణలు చేసినా టాలరెంట్‌గా వుండవలసిందిగాను, తిరిగి ఆరోపణలు చేయకుండా ముందుకు పోవలసిందిగాను అప్పీలు చేస్తున్నాను. అధ్యక్షా, మిమ్ములను ఒక విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మార్నింగ్ నుండి నా పైన ఎన్ని ఆరోపణలు చేసినా గమ్మున కూర్చున్నాను. మిమ్ములను కోరుతున్నాను, మీరు గట్టిగా వుంటే ఈ పరిస్థితి రాదని నా అభిప్రాయం . మీరు ఏ సైడ్ వున్నా గట్టిగా వుండండి. ఆరోపణలు చేసినప్పుడు, ఎవిడెన్స్ వున్నప్పుడు రూల్స్ ఫాలో అవుతే బాగుంటుంది. సబ్జెక్ట్ డీవియేట్ కాకుండా కంటిన్యూ చేయండి. వేరే సబ్జెక్ట్‌కు పోకుండా దీనిపైనే వుండవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, సుమారు గంటన్నర అయింది. ఆర్‌డియస్‌కు సంబంధించి నీరు తగ్గుతుందని, మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందనేది ఆందోళన. దీనికి సంబంధించిన ఆరోపణలు, ప్రత్యారోపణలతో గంటన్నర సమయం గడిచింది. మేము అడిగేది ప్రభుత్వం వైపు నుండి క్లియర్‌కట్‌గా వుందా? ప్రతిపక్షం తన ఆందోళన తాను చేస్తుంది. రెండు పార్టీల వారు మెడికల్ కాలేజెస్, ఇంజనీరింగ్ కాలేజెస్ అంటూ వుంటే మేము యిక్కడ ఎందుకు కూర్చోవడం? ప్రజా సమస్యలను చర్చించడానికి ఈ సభలో వుంటున్నాము. ప్రధాన ప్రతిపక్షానికి, అధికార పక్షానికి పెద్ద పోరాటం జరుగుతోంది. మేము సభలో ఎందుకు వుండాలి? దీనికి సంబంధించి మంత్రిగారు చెప్పారు. టిఆర్‌యస్ పార్ట్ ఆఫ్ గవర్నమెంట్. వారికి ఎలా అవకాశం యిచ్చారు సర్?

MR. SPEAKER: I will allow you on subject. సబ్జెక్ట్‌కు సంబంధించి మీకు అవకాశం వస్తుంది. నర్సింహయ్యగారూ, ఈ అంశంపై మాట్లాడడానికి మీకు అవకాశంవస్తుంది,మీరు మాట్లాడండి. ఇప్పుడు సబ్జెక్ట్‌కే పోతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: మాకు కావలసింది ఒకటి చెప్పనీయండి. మాకు ఏమి కావాలో చెబుతాము.

మిష్టర్ స్పీకర్: సబ్జెక్ట్ పైన మీకు అవకాశం యిస్తామంటున్నాము. లేదా యిప్పుడే మాట్లాడతామంటే మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, సబ్జెక్టుకు సంబంధించి కాదు. జరుగుతున్న గొడవకు , సబ్జెక్టుకు సంబంధం లేదు. మంత్రిగారు యిచ్చిన సమాధానంలో ' సాగునీటి ఇంజనీర్-ఇన్-ఛీఫ్ శ్రీ బి.వి.యస్. ప్రకాశరావు, ప్రాజెక్టుల కమిషనర్, సెంట్రల్‌డిజైన్స్ ఆర్గనైజేషన్ లోని ఛీఫ్ ఇంజనీర్ మొదలైన వారితో ఒక కమిటీ వేశాము.వీరంతా 31.03.05 తేదీనాటికి నివేదిక యిస్తారు' అని చెబుతున్నారు. మరొక మాట హై లెవెల్ కెనాల్‌కు సంబంధించి కర్నాటక ఏకపక్ష నిర్ణయం తీసుకుంది అని అంటున్నారు. ఎక్స్‌పర్ట్ కమిటీ ఏమి చేస్తుంది? అది తన అభిప్రాయం చెప్పిందా? ప్రభుత్వం ఏమి చేస్తుంది? ప్రభుత్వం నిస్సహాయంగా వుండి మనందరి సహాయం కావాలని అడుగుతోందా? ఆరోపణలు, ప్రత్యారోపణలకే సమయం సరిపోతోంది. మహబూబ్‌నగర్ జిల్లా మొత్తం ఏమాత్రం నీరు లేక వలసల రాజ్యమైంది.

( మైక్ తొలగించడం జరిగింది )

మిస్టర్ స్పీకర్: మీ పార్టీకి అవకాశం వస్తుంది. The point is well taken. లక్ష్మారెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: టిఆర్‌యస్ పార్ట్ ఆఫ్ గవర్నమెంట్ కదా.

మిస్టర్ స్పీకర్: వారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం వస్తుంది. వారిని పూర్తి చేయనివ్వండి.

డాక్టర్ జి. విజయరామారావు: మేము 26 మంది సభ్యులం వున్నాము. మాకు అవకాశం యివ్వండి అధ్యక్షా.

శ్రీ సిహెచ్. లక్ష్మారెడ్డి (జడ్చర్ల): అధ్యక్షా, తమ ద్వారా గౌరవసభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా సమస్య చర్చకు వచ్చినందుకు చాలా సంతోషం . వెనుక బడిన జిల్లా పైన అందరూ ప్రేమ చూపిస్తూనే సమస్యను పక్క తోవ పట్టించి, ఈ సమస్యపై చర్చ జరగకుండా చూడడం దురదృష్టకరం . నేను అందరినీ వేడుకుంటున్నాను. ఈ హైడల్ ప్రాజెక్టు విషయంలో అందరూ సమగ్రంగా చర్చించి మహబూబ్ నగర్ జిల్లా వాసులకు ఏమాత్రం నష్టం జరగకుండా కాపాడవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఇప్పటికే ప్రభుత్వం నిపుణుల కమిటీకి పంపడం జరిగింది. నిపుణుల కమిటీ ఏమి సిఫార్స్ చేసిందో నివేదికను హౌస్‌లో పెట్టవలసిందిగా కోరుతున్నాను. అవసరమైతే హౌస్‌కమిటీ వేసి అందరూ కలిసి చర్చించి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు నష్టం కలుగకుండా చూడాలని కోరుతున్నాను. అన్ని రకాల అవకాశాలు వుండీ వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లా విషయంలో యిప్పటివరకు పరిపాలించిన పాలకుల పాత్ర కూడా వుంది. ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ అనేది కాదు. జనార్దనరెడ్డిగారు తొమ్మిది సంవత్సరాలు మా జిల్లాకు మంత్రిగా పని చేసి, వెనుకబడిన జిల్లా అని మాట్లాడడం దురదృష్టకరం .

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా వారు నా పేరు తెచ్చారు, నాకు అవకాశం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్: లక్ష్మారెడ్డిగారూ, పేర్లు తీయకుండా సబ్జెక్ట్‌లోకి రాండి.

శ్రీ సిహెచ్. లక్ష్మారెడ్డి: నేను వ్యక్తిగతంగా విమర్శించడం లేదు. జిల్లా దుస్థితి చెబుతున్నాను. మీరు ఒక్కరే కాదు, మనందరం సిగ్గుపడాలి జిల్లా వెనుకబడి వున్నందుకు. ఇన్నేళ్ల తరువాత కూడా యింకా మన జిల్లా వెనుకబడిన జిల్లా అన్నందుకు బాధగా వుంది. ఎన్నో సంవత్సరాలు ఎంఎల్ఏలుగా, మంత్రులుగా, పాలకులుగా వున్న జిల్లా నాయకులందరికీ బాధ్యత వుంది. నేను సభలో అందరినీ వేడుకుంటున్నాను. వెనుకబడిన జిల్లా అని ఎవరి నోటి వెంటా రాకూడదని మరలా వేడుకుంటున్నాను. స్వాతంత్ర్యానంతరం యిన్ని సంవత్సరాల తరువాత ఎందుకు ఆ జిల్లా వెనుకబడింది? మంచి చర్చ వచ్చినప్పుడు దాన్ని రాజకీయం చేసి , పక్కతోవ పట్టించి వాకౌట్ చేయడం, పెండింగ్‌లో పెట్టాలనుకోవడం, ఈ రకంగా కొందరు చేస్తున్నారు. నేను

కొత్త సభ్యుడిని. నేను సభకు వచ్చినప్పుడు అనుకున్నాను, శాసనసభలో ప్రజా సమస్యలు చర్చించబడతాయని, రాష్ట్రానికి లాభం చేకూరుతుందని. తీరా యిక్కడకు వచ్చాక చూస్తే ప్రతి సమస్యను రాజకీయం చేస్తున్నారు. రాజకీయాలను పక్కకు పెట్టి మా మహబూబ్‌నగర్ జిల్లాను గురించి మంచి మనసుతో ఆలోచన చేసి, ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను.

మ.1.20

ఈ యొక్క ఆర్.డి.ఎస్.ను ఎవరూ చేసింది కాదు, గతంలో ఉన్న ప్రభుత్వం కాని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాని చేసింది కాదు. నిజాం పుణ్యాన వారి హయాంలో ప్రాజెక్టు నిర్మించడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు నిర్ధారించిన 15.9 టిఎంసిల నీరు ఎప్పుడూ ఆర్‌డిఎస్ కెనాల్‌కు రాలేదు. ఇప్పుడు జనార్ధనరెడ్డిగారు ఆయకట్టు చివరి భూములకు జూరాల ద్వారా 30 వేల ఎకరాలకు నీరు ఇవ్వడం జరిగిందని అన్నారు. మేము జూరాల నీరు అడగటం లేదు. కృష్ణా జలాలను అడుగుతున్నాము. జూరాల నీటిని అక్కడ పారించడం సబబు కాదు. ఈ రకంగా ఆర్‌డిఎస్‌నే కాదు, జూరాల ప్రాజెక్టు కూడా అన్ని విధాలుగా neglect చేయడమయింది. గత ప్రభుత్వం పది సంవత్సరాలపాటు మా జిల్లాను దత్తత తీసుకున్నప్పటికీ, జూరాల ప్రాజెక్టును ఎక్కడికి అక్కడే పెట్టడం జరిగింది. ఒక్క ఎకరం కూడా నీరు పారలేదు. ఒకరికి ఒకరు పోటీ పడి మా జిల్లాను ఒక ప్రయోగశాలగా చేసి, జిల్లా వెనుకబడిపోయిందని పదే పదే చెపుతున్నారు. ఇదే ఆర్‌డిఎస్ యొక్క కన్‌స్ట్రక్టెడ్ స్లూయిస్‌ను మూయించి, జిల్లాకు నీరు అందించాలని చెప్పి మా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావుగారు పాదయాత్ర చేసే వరకు అప్పుడు ఉన్న ప్రభుత్వం పట్టించుకునే లేదు. అప్పుడు జనార్ధనరెడ్డిగారు డిడిఆర్‌సి మీటింగ్‌లో ..........

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, నా పేరు తీస్తున్నారు, నాకు అవకాశం ఇవ్వాలి...

మిస్టర్ స్పీకర్ : లక్ష్మారెడ్డిగారూ, జనార్ధనరెడ్డి పేరు చెప్పకండి. నన్ను అడ్రస్ చేయండి.

(డా.ఎన్. జనార్ధన రెడ్డి నుండి తిరిగి అంతరాయం )

He is addressing me. I have advised him to address me. Don't take any name. You address the Chair.

శ్రీ సిహెచ్. లక్ష్మారెడ్డి : ఎందుకు పేరు తీస్తున్నాను అంటే, వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒకటి చెప్పారు, ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడటం జరుగుతున్నది. ఈ రెండు పాలసీల వల్ల మా జిల్లా వెనకబడిపోతున్నది. ఆర్‌డిఎస్ యొక్క constructed స్లూయిస్ మూసివేయాలని మేము ఆందోళన చేసినపుడు ఇటు సైడ్ నుండి స్పందన రాలేదు. ఇప్పుడేమో రివర్స్ మాట్లాడుతున్నారు. 1090 అడుగుల లెవల్‌లో ఆర్‌డిఎస్ ఉంది. ఇప్పుడు ఈ హైడల్ ప్రాజెక్టును 1083 అడుగుల లెవల్‌లో నిర్మించడం జరుగుతుందని చెపుతున్నారు. కాబట్టి ఈ హైడల్ ప్రాజెక్టు వల్ల మాకు నష్టం జరుగుతుంది. అందువల్ల ప్రభుత్వం మళ్లీ ఆలోచించి, అవసరమయితే, హౌజ్ కమిటీని వేసి, అందులో సభ్యులుగా మా జిల్లా ఎం.ఎల్.ఏ.లు అందరినీ అందులో పెట్టాలని కోరుతున్నాను. మా జిల్లా ప్రజలకు లాభం జరిగేలా చూడాలి.

హైడల్ ప్రాజెక్టు ద్వారా విడుదలయ్యే నీరు ఆర్‌డిఎస్ అప్పర్ స్ట్రీమ్‌లో వదలితే మాకు అభ్యంతరం లేదు. అయితే ఇప్పటి ప్రతిపాదనల ప్రకారం, హైడల్ ప్రాజెక్టు ద్వారా విడుదలయ్యే నీటిని కిందకు వదులుతున్నారు. దీని వల్ల మా జిల్లాకు నష్టం జరుగుతుంది. కాబట్టి, నిపుణులతో ఈ విషయాన్ని చర్చించి, హైడల్ ప్రాజెక్టు వల్ల మా జిల్లాకు నష్టం అయితే మాత్రం దానిని తప్పకుండా ఆపుచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఆర్‌డిఎస్‌కు సంబంధించి నీటిని డైవర్ట్ చేసి హైడల్ ప్రాజెక్టుకు ఇస్తున్నారు అనే చర్చ చాలా ప్రధానమైన చర్చ. దీంట్లో శాసనకర్తలుగా ఈ శాసనసభను నడిపిస్తున్న వారు, తమరూ రాష్ట్ర ప్రయోజనాలను రక్షించడం కోసం కలెక్టివ్‌గా మనమందరం రెస్పాన్సిబిలిటీ తీసుకొని నిర్ణయం చేయవలసిన అంశం ఇది.

సార్, ఇప్పుడు, ప్రభుత్వం వైపు నుండి వచ్చిన స్టేట్‌మెంట్‌ను ఒకసారి చూస్తే, వారు చెపుతున్న దాంట్లోనే బాగా ఆందోళన వ్యక్తమవుతున్నది. పెద్ద ఆందోళన వ్యక్తం చేశారు. వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం, " మినీ హైడల్ పథకాన్ని నిర్మించడం, కార్యకలాపాలను నిర్వహించడం వంటి చర్యలకు కర్ణాటక ప్రభుత్వం ఏకపక్షంగా పూనుకోవడమనేది కె.డబ్ల్యూ.డి.టి. తీర్పులోని నిబంధనలను మితిమీరి ఉల్లంఘించడమే అవుతుంది " అని చెప్పారు. దాని తరువాత సార్, ఈ ప్రభుత్వానికి సంబంధించి ఎంత ఫోర్‌క్యాస్ట్ చేస్తున్నారో చూడండి. ఈ కేసులోని పరిస్థితుల దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ సాగునీటి ప్రయోజనాలపైన, తదితర సంబంధిత అంశాలన్నింటిపైన మినీ హైడల్ పథకం ప్రభావం గురించి అధ్యయనం చేయడానికై ఒక నిపుణుల సంఘాన్ని నియమించాలని నిర్ణయించడం జరిగింది. అధ్యక్షా, ఆ సంఘం 31-3-2005 లోపల రిపోర్టు ఇస్తారు. ఆ రిపోర్టు ఏమి వచ్చింది? ఆర్‌డిఎస్ నుండి వాస్తవానికి మనకు రావలసింది దాదాపు 15 టిఎంసిలు,అయితే ఒక టిఎంసి ని కర్ణాటక తగ్గించేసింది. మనకు వచ్చే మెజార్టీ వాటర్‌ను మనం నష్టపోతున్నాము. అసలు ఏమి రిపోర్టు వచ్చింది ముందు అది ఆలోచించాలి. ఈ రిపోర్టు రాలేదు. అయినా సరే, పనులు వేగవంతంగా జరిగిపోతున్నాయి. ఈ పనులు వేగవంతం అయితే జరిగే నష్టం ఏమిటి? ఆనాడు ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచిన తరువాత కృష్ణా నది దిగువన ఉన్న నాగార్జునసాగర్ కాని, తుంగభద్ర కాని ఇప్పటివరకు నీటితో నిండలేదు. దానికి ఎవరు కారణం, ఎవరి నిర్లక్ష్యం వల్ల జరిగింది అనేది కాదు. కర్ణాటక తనకు ఉన్న హక్కుల్ని రక్షించుకోవడం కోసమని, ఇతరుల హక్కుల్ని భంగపరుస్తూ, మనందరినీ ముంచేస్తున్నది. ఇది కర్ణాటక చేస్తున్నటువంటి పని అయితే, మనం ఎందుకు పూనుకోకూడదు? పూనకోకపోతే ఎట్లా అవుతుంది? ఇది కర్ణాటక ప్రభుత్వం ద్వారా జరగాలి. ఎవరు అనే దానికి సంబంధం లేదు ఇక్కడ. వ్యక్తుల గురించి పంచాయితీ పెట్టుకోవడం అంటే, మేము దానితో ఏకీభవించము. వ్యక్తులు ఎవరు అనేది ఇక్కడ ప్రశ్న కాదు. మన ప్రభుత్వమే ఒక ప్రక్కన ఇంత ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాబట్టి దీనికి పరిష్కార మార్గం ఏమిటి? ఏమి చేయాలనుకొంటున్నారు?

సార్, ఇప్పుడు మేము అనదలచుకునేది ఏమిటంటే, మీరు చెపుతున్నట్లుగా హైరేహల్లా మున్నగు చోట్ల కర్నాటక రాష్ట్రం చేపట్టిన అక్రమ నిర్మాణాలపై కూడా మన ప్రభుత్వం నిరశనను తెలియచేస్తున్నదని స్టేట్‌మెంట్‌లో చెప్పారు. ఈ ఉల్లంఘనల గురించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం, పార్లమెంట్‌లో ప్రస్తావించడం జరిగింది, అఖిలపక్ష బృందం ఈ పరిస్థితి తీవ్రతను గురించి తెలియచేయడం కోసం 21-6-2003వ తేదీన భారత రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రిని కలిసింది, కొత్త ట్రిబ్యునలు తమ ప్రొసీడింగులను ప్రారంభించబోతున్నదని చెప్పారు. సార్, ఇవన్నీ చెప్పుకుంటూ, పనులు మాత్రం ఆగలేదు. ఆర్‌డిఎస్ దగ్గర జరుగుతున్న పనులు ఆగలేదు. ఇప్పటికే సార్, కర్ణాటకకు సంబంధించి కృష్ణా వాటర్‌ను అతి ఎక్కువగా వాడుకుంటున్నారు. ఒకవైపు తుంగభద్ర లెవల్ మేయిన్‌టేయిన్ కాకపోవడం వల్ల కర్నూలు, మరొకవైపు నిత్యం క్షామానికి గురవుతున్న మహబూబ్‌నగర్ జిల్లాలు అల్లాడుతున్న పరిస్థితి ఉంది. దీనికి సంబంధించి మేము అడగదలచుకున్నది ఏమిటంటే, మన దగ్గర 100 కి.మీ. పొడవున నది ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 80 వేల ఎకరాలకు నీరు పారుతుంటే, కర్ణాటకకు సంబంధించి 42 కి.మీ. పొడవున పోతుంది. మీరు తీసిన ఈ మ్యాప్‌ను ఒకసారి గమనిస్తే సార్, ఇదే నిజమైతే, పైన ప్రాజెక్టు ఉంది, ఇక్కడి నుండి లోలెవల్ తీస్తే, 83 అడుగుల కింద నుండి నీటిని తీసుకుని, తుంగభద్రలో కలిపితే, ఆర్‌డిఎస్‌కు చుక్క నీరు రాదు. దాంతో ఆర్‌డిఎస్ ఎక్కడ మిగులుతుంది? ఇప్పుడు ఎవరు ఆందోళన చేస్తున్నారు? ఎవరు ఆరోపణలు చేస్తున్నారు, ఎవరు ప్రత్యారోపణలు చేస్తున్నారు అనేది ప్రధానం కాదు. మేము అడుగుతున్నది ఏమిటంటే, ఇప్పటికే చాలా దయనీయమైన పరిస్థితులు ఉన్నాయి. ఏమిటంటే, జిందాల్ కంపెనీకి రావలసిన నీళ్లు తుంగభద్ర నుండి పోతున్నాయి. వారికి 50 సంవత్సరాల అగ్రిమెంట్ ఉంది బసవరాజు కెనాల్ నుండి పోవడానికి. అట్లా కాకుండా జిందాల్‌కు తుంగభద్ర నుండి

నీళ్లు పోయాయి అంటే, మన వాటర్ పోతున్నట్లే. మేము అనేది ఏమిటంటే, ఈ విధంగా తుంగభద్ర నుండి ఒక వైపు నీళ్లుపోతుంటే, మరోవైపు ఈ కొత్త హైడల్ ప్రాజెక్టు వల్ల కూడా నీరు రాకపోతే, మహబూబ్‌నగర్ జిల్లా ఏమీ మిగలదు. సార్ ఎవరు ఏ రకంగా అన్యాయం చేశారు, ఎవరు చేయలేదు, ఈ రాష్ట్రానికి ప్రాజెక్టులు కట్టారా లేదా అనేది ముఖ్యం కాదు. ఇప్పుడు జరుగుతున్నటువంటి అన్యాయానికి సంబంధించి తీవ్రమైనటువంటి పద్ధతుల్లో ఆలోచించాలి. ఈ కెనాల్ ప్రతిపాదన నిజమైతే, వెంటనే ఆపు చేయడం కోసం అఖిల పక్ష బృందం కేంద్ర ప్రభుత్వాన్ని కలవడానికి మనకు ఏమైనా అభ్యంతరం ఉందా? దాని గురించి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న ఈ పనులను తనిఖీ చేయడానికి అఖిల పక్షంగా ఆల్ పొలిటికల్ పార్టీస్ అక్కడకు వెళ్లి నిర్ధారణ చేసి మనం పరిశీలించడానికి ప్రభుత్వానికి ఏమైనా అభ్యంతరం ఉందా? ఇదే కాకుండా, మేము అడిగేదేమిటంటే, ఆర్‌డిఎస్ కిందకు వచ్చే నీటి ప్రయోజనాలకు దెబ్బతినకుండా చూడాలి. ఇంకొకటి సార్, కర్ణాటక తన ఇష్టం వచ్చిన పద్ధతిలో పర్మిషన్లు ఇచ్చుకుంటూ పోతే, మన చేతిలో ఏముంది? ఇక్కడ ఫ్లడ్ ఒక్కటే తీసుకొంటామంటారు. ఫ్లడ్ తీసుకునే దగ్గర మనకు సంబంధం లేదు, అది కర్ణాటకకు సంబంధించింది. లోలెవల్ వాటర్ తీసుకున్నాక మనకు ఇక ఏమి మిగిలేది ఉండదు. వీటన్నింటిని పరిశీలించడానికి తగిన విధంగా చర్యలు తీసుకోవాలి. అందుకు ఇక్కడ ప్రతిపక్షం అని, ప్రధాన ప్రతిపక్షం అని కాని, ఇతర ప్రతిపక్షాలు, అధికార పక్షం అని కాదు సార్.

మ.1.30

ఆంధ్రదేశానికి సంబంధించిన హక్కుల పరిరక్షణ కోసం అఖిల పక్షం కర్ణాటకకు డెలిగేషన్ వెళ్లి వాళ్లు నిర్మించేదానిని క్షుణ్ణంగా పరిశీలించి, ఆంధ్రదేశం ప్రయోజనాలకు నష్టం కలిగితే అప్పుడు ఆలోచించమనండి. ఎక్స్‌పర్టు కమిటీని వేయమనండి. దానిని బేస్ చేసుకుని వాగ్వివాదం చేసుకోవడం మంచిది. అఖిల పక్షం వేసి ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టు వచ్చేక పనులు మొదలు పెట్టాలి. ఇప్పటికీ కర్ణాటక ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందంటున్నారు. మనకి చివరికి ఆందోళనా, కరువూ మాత్రమే మిగులుతాయి.

ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. అందువల్ల వారికి ఇబ్బందులు లేకుండా చేసుకోవలసిన అవసరం ఉంది. తక్షణమే కర్ణాటకకు ఆపమని చెబుదాము. ఇబ్బంది ఉంటే చెప్పమనండి. అనవసరమైన డీవియేషన్సు లేకుండా స్పష్టత రావాలి.

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, రాజోలిబండ మళ్లింపు గురించి సభలో ఒక రకంగా రచ్చబండ వద్ద వాదోపవాదాలు లాగా జరిగింది. ఈ సభలో ఈ విధంగా బాధాకరంగా చర్చ జరుగుతున్నపుడు ఇక్కడ కూర్చోవలసి వచ్చింది. మనకు తెలుసు. కర్ణాటక ఎత్తుపై ఉంది. అక్కడ నుంచి మన రాష్ట్రానికి నీళ్లు వచ్చే పరిస్థితి. అక్కడ నిర్మించిన ప్రాజెక్టు ఎప్పుడో 1956కి ముందు నిర్మాణం చేసింది. అయితే ఈ రాష్ట్రానికి 87 వేల ఎకరాల పారకానికి నీళ్లు రావాలి. ఎన్నడైనా పారకం అయిందా? నిజానికి కర్ణాటక రాష్ట్రానికి సంబంధించి కేవలం 5,900 ఎకరాలు మాత్రమే. ఈ పరిస్థితులలో కర్ణాటకకు 1.2 టిఎంసి నీళ్లు, ఆంధ్రదేశానికి 15.9 టిఎంసి నీళ్లు వెడుతోంది. మనకు సంబంధించి క్యూసెక్కుల కెపాసిటీ ఎక్కువ ఉంది, తక్కువ ఉంది అని ప్రభుత్వం వైపు నుంచి స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీనికి సంబంధించి నేను ప్రభుత్వాన్ని కోరేది,ఈ రోజు ఏం జరుగుతోంది?

మినీ హైడల్ ప్రాజెక్టులకు సంబంధించి నిర్మాణం అయినంత వరకూ నీళ్లు రాకుండా పోతాయా? వస్తాయా? నీళ్లు రాకుండా పోతే ఇంత కంటె అన్యాయం మరొకటి ఉండదు. మంత్రి గారు మినీ హైడల్ ప్రాజెక్టుకు అనుమతి కర్ణాటక ఇచ్చింది మనం ఇవ్వలేదు అంటున్నారు. మన రాష్ట్రంలో మినీ హైడల్ ప్రాజెక్టుకి ఇప్పుడు ఇవ్వడం లేదంటున్నారు. అదే నిజమైతే, సరే, కర్ణాటక ప్రభుత్వానికి లేఖ ఎలాగూ రాశారు. నిపుణుల కమిటీ పంపేరు. ఇంజనీర్ల కమిటీ వేశారు. వేసినా కూడా ఇంత లేటు చేస్తే? మార్చి 31 వరకూ రిపోర్టు అన్నారు. అంటే దీనితో కాలయాపన జరిగితే మినీ హైడల్ ప్రాజెక్టు నిర్మాణం అవుతూ వుంది.

చేతులు కాలేక ఆకులు పట్టుకోవడం కన్నా, ముందే జాగ్రత్త పడటం మంచిది. గతంలో అల్మట్టి నిర్మాణం వల్ల కృష్ణా నది నీరు రానందు వల్ల నాగార్జున సాగరు, శ్రీశైలం నిండటం లేదు. ఈవేళటి పరిస్థితులలో దీనిపైన తక్షణమే స్పందించవలసిన పరిస్థితి.

తుంగభద్రకు సంబంధించి బోర్డు ఉంది. దీనిలో ఉమ్మడి రాష్ట్రాల ప్రయోజనం దృష్ట్యా కర్ణాటక, ఆంధ్రా రెండింటికి సంబంధించి ఒక కంట్రోల్ బోర్డు వేయించడానికి ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవలసిన అవసరం ఉంది. అలాగే ఈ రోజు రాజోలిబండకి సంబంధించిన స్కీముపై ఒక రకంగా మన రాష్ట్రంలో గందరగోళం జరిగింది. కర్నూలు, మహబూబునగరు జిల్లాల మధ్య పోటాపోటీగా రాళ్లు, బాంబులు వేసుకోవడం, గేట్లు తీసుకోవడం వంటివి జరిగాయి. మన రాష్ట్రంలోనే 2 జిల్లాలలో రాయలసీమ, తెలంగాణాల మధ్య రాజుకుంటున్న రాజోలిబండ, ఇంకోవైపు మినీ హైడల్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల మరింత గందరగోళం అయ్యే పరిస్థితి వస్తే ఇంతకన్న అన్యాయం వుండదు. మినీ హైడల్ ప్రాజెక్టుకి సంబంధించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి. మహబూబునగరు జిల్లాకు రాజోలిబండ స్కీము ప్రధానంగా నీళ్లు తెచ్చేది. ఇప్పుడు జూరాల నుంచి వచ్చిన నీళ్లకు ఇదే ప్రధానమైన కాలవ. దీనికి సంబంధించి ప్రభుత్వం చిత్తశుద్ధితో లేఖ రాసింది. డౌటు లేదు. కాకపోతే నీళ్లు రాకుండా పోతే ఇంతకన్న అన్యాయం ఉండదు. మినీ పవర్ ప్రాజెక్టులను తెచ్చే వాళ్లు వాళ్ల ప్రయోజనాలను కాపాడుకోవడం కోసమే ఆలోచిస్తారు. మనకు నీళ్లు రాకుండా ఎక్కడో తుంగభద్రలో కలిస్తే, రాజోలిబండకు నీళ్లు రాకుండాపోతే మనం మన శాసన సభ మన రాష్ట్రానికే అన్యాయం చేసిన వాళ్లం అవుతాం. అందువల్ల ప్రభుత్వాన్ని కోరేది నిపుణుల కమిటీ ద్వారా రిపోర్టును తొందరగా 4 రోజులలో వచ్చేటట్లు చూసి, దానిపైన అవసరమయితే ఆల్‌పార్టీ మీటింగు పెట్టి రాజోలిబండ సమస్య పైన, మహబూబు నగరుకు వచ్చే నీళ్లు, ఆనకట్టకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి. అలాగే మినీ హైడల్ ప్రాజెక్టులకు సంబంధించి ఈ ప్రభుత్వం గాని, గత ప్రభుత్వం గాని ఈ రాష్ట్రంలో ఎన్నింటికి పర్మిషన్ ఇచ్చారన్నది ఒక వైట్ పేపరు ప్రకటిస్తారా? మినీ హైడల్ ప్రాజెక్టుల వల్ల జరిగేది ఏమిటో వైట్ పేపరు ప్రకటిస్తారా? అలాగే ఆల్‌పార్టీస్‌కి సంబంధించి అవసరమనుకుంటే కేంద్ర ప్రభుత్వానికి రాసి, కర్ణాటక ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల మన రాష్ట్ర హక్కులకు భంగం కలుగుతోందని చెప్పాలి. మహబూబు నగరు వంటి కరువు జిల్లాకు కలుగుతున్న నష్టాన్ని గురించి అంచనా వేయడానికి, వత్తిడి తేవడానికి మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, ఈ రోజు తెలుగుదేశం వారి పరిస్థితి చూస్తే దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు అయింది.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరాలు)

నాగం జనార్దన రెడ్డి గారు నా పేరు తీశారు. జవాబు చెప్పవలసిన బాధ్యత నా మీద ఉంది. ఆ ఇష్యూ మీద నేను నిరాహార దీక్ష చేయడం జరిగింది. అది ఎందుకు చేయవలసి వచ్చిందో చెప్పవలసిన బాధ్యత నా మీద ఉంది. ఆర్‌డిఎస్ గురించి ఇందాక మాట్లాడేరు. ఇదే ఆర్‌డిఎస్ గురించి గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు ఈ ఆర్‌డిఎస్ దగ్గర ఉన్న స్లూయిస్ 3 రంగాలు ఓపెన్ ఉండటం వల్ల అలంపూరు, గద్వాల ప్రాంతాలకు రావలసిన నీరు రాలేదు. మా హక్కు కోల్పోతున్నామని ప్రభుత్వానికి విన్నవిస్తే ఆ రోజు జిల్లా మంత్రి గా ఉన్న నాగం జనార్దన రెడ్డి గారు గాని, ఇతర మంత్రులు గాని డిడిఆర్‌సిలో నిర్ణయం తీసుకున్నారు. తూములు మూయిస్తామని నిర్ణయం తీసుకున్నారు. ఆ పార్టీలో బాధ్యత కలిగిన నాయకులు .. ..

(శ్రీ నాగం జనార్దన రెడ్డి నుంచి అంతరాయం)

ఆ రోజు తూములు మూయడానికి ఆల్‌పార్టీ వారు, రైతులను తీసుకువెళ్లి జులై 4, 2003న మేము వెళ్లడం జరిగింది. టిడిపి, బిజెపి, టిఆర్‌ఎస్ అందరం ప్రాజెక్టు వద్దకు వెళ్లడం జరిగింది. ఆల్‌రెడీ మేము కర్నూలు ఎస్‌పికి, కలెక్టరుకు చెప్పడం జరిగింది. ఎలాంటి ఇబ్బంది వుండదని, శ్రమదానం చేసి తూములు మూయించవచ్చని చెప్పాము. అయితే అక్కడకు పోయాక రాళ్ల వర్షం

కురిసింది. రాయలసీమ ప్రాంతం నుంచి రాళ్లు వేశారు. వేసిన వాళ్లు టిడిపి నాయకులే. ఆ రోజు కేవలం ఆ పార్టీ వారి చేతనే అలా చేయించారు. మేమందరం పోలీసులతో మాట్లాడి కొట్లాడటానికి రాలేదని, మేము మా ప్రాంత ప్రయోజనాలను కాపాడటానికి వచ్చామని చెప్పాము.

మ . 1 . 40

మాకు ఈ గొడవకు కారణమైన తూములు మూసివేసేదానికి సహకరించాలని కోరాము . అపుడు ఒక ఇనస్పెక్టరు కొద్దిసేపు నిశ్శబ్దంగా ఉండండి, అని కూల్‌డౌన్ చేసిన తరువాత , మేము రైతులతో మాట్లాడి వారిని కూడా కూల్‌డౌన్ చేసి ఒక గంటసేపు వెయిట్ చేశాము . మేము ఆ విధంగా ఎస్‌పి, కలక్టరు కోసం వెయిట్ చేస్తున్న సమయంలో పెద్ద వర్షం, అక్కడి నేల ఏ విధంగా ఉందంటే కాలు క్రింద పెడితే ఒక అడుగు లోతుకు కూరుకుని పోయేవిధంగా ఉంది . మేము అనకట్ట క్రిందిభాగంలో వున్నాము .

( అంతరాయం )

చెప్పాల్సిన అవసరం ఉంది . వాళ్లు ఏమిచేశారో, మేము ఏమిచేశామో, మేము చెప్పాల్సిన బాధ్యత ఉంది . వాళ్లు అవతల ఉంటే మేము క్రింద కూర్చున్నాము . టిడిపి నాయకులు కూడా అక్కడే వున్నారు . మా నియోజకవర్గం ఎంఎల్‌ఏ, డిసిసిబి ఛైర్మన్, ఆలంపూర్ తాలూకా మాజీ ఎంఎల్‌ఏ అందరూ ఉన్నారు . వర్షం పడుతూ ఉంటే మావాళ్లంతా చెప్పారు . అన్ని వేల మందిలో నేను, ఒక జడ్‌పిటిసి మెంబరు ఇద్దరమే మహిళలం ఉన్నాము . వర్షంలో తరువాత నడవడం కష్టం అవుతుంది పైకివెళ్లండి అంటే లేవబోతుంటే, మీచేత కావడంలేదు, పారిపోతున్నారు , మేము కూర్చొని దెబ్బలు తినేవాళ్లమా , మీరు ఉండాలని చెప్పారు . మేము భయపడి పారిపోవడం కాదు . వర్షం వస్తున్నందుకు పోతున్నాము, ఆగిపోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని ఆగిపోవడం జరిగింది . మూడు గంటలు వెయిట్ చేసినా అధికారులు ఎవరూ రాలేదు . అవతలి వైపు నుండి రాళ్లు విసరడం ప్రారంభం అయింది . ఇక మా వైపు నుండి కూడా రాళ్లు విసరడం ప్రారంభం అయింది . అవతలి వైపు నుండి ........

( అంతరాయం )

ఖచ్చితంగా వినాల్సిన అవసరం ఉంది . ఎంతసేపు వాళ్లు మాట్లాడిందే వినాలి అంటే దయచేసి ఆ రోజు జరిగిన విషయాలు ప్రజలకు తెలియాలి . ఆ రోజు గూండాలు కత్తులు, కఠారులు, బరిశెలు విసరడం చూచిన ఇక్కడి తెలుగుదేశం నాయకులు నన్ను వదిలివేసి ఒకటే పరిగెత్తుకుని పారిపోయారు . ఒక మహిళ అని కూడా చూడకుండా నన్ను వారి ప్రాణానికి వదిలి వాళ్లంతా పారిపోయారు . పోలీసు అధికారులు ఉన్నారు . అటువైపు వారంతా బాగా త్రాగివచ్చారు . దౌర్జన్యం చేయాలనే ఉద్దేశ్యంతో వారిని ఆ విధంగా తేవడం జరిగింది . అటువైపు కూడా తెలుగుదేశం నాయకులే ఉన్నారు . ఆ ప్రాంత శాసనసభ్యుడు తెలుగుదేశం వాడే . ఇంతలో మోకాలు లోతు బురదలో కాళ్లు కూరుకుపోతున్నాయి . మీరు రైతులే, మేము రైతులమే చంపడానికి కాదు, ఒకరిని ఒకరు పరిరక్షించుకోవలసిన అవసరం ఉంది అని నిలబడి మాట్లాడడం జరిగింది . వాళ్ల నాయకులు పత్తా లేకుండా గట్టు ఎక్కేశారు . ఆ రోజు జరిగిన సంఘటనలు పేపర్లు రాశాయి, పత్రికలు రాశాయి . టివిలలో ఎవరెవరు నిలబడ్డారో చూపించారు . ఎవరు పోరాటం చేశారో చెప్పారు . ఈ రోజు కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రం గురించి వీళ్లు మాట్లాడుతున్నారు . ఆ రోజు మహబూబ్ నగర్, కర్నూలు రెండు జిల్లాల మధ్య ఉన్న సమస్యను శాంతియుతంగా పరిష్కరించలేకపోయారు . ఆ రోజు తూములు మూయించి ఉంటే ఈ రోజు ఈ సమస్య వచ్చేది కాదు . ఈ మాట అనిపించుకునే పరిస్థితి ఉండేది కాదు . మహబూబ్ నగర్ రైతుల గురించి కానీ, పాలమూరు రైతుల గురించి కానీ మాట్లాడే హక్కు మీకు లేదు . మహబూబ్ నగర్ రైతుల గురించి మాట్లాడుతున్న వారు ఆర్‌డిఎస్ తూముల గురించి ఏమి చర్యలు తీసుకున్నారు ? ఆ రోజు

కత్తులతో నరికించుకుని, బరిశెలతో పొడిపించుకుని, గొడ్డళ్లతో కొట్టించుకుంటే ఎవరికి దెబ్బలు తగిలాయి అధ్యక్షా, నన్ను కాపాడడానికి నా చుట్టూ దాదాపు 30 మంది కి దబ్బలు తగిలాయి . ఆ రోజు ఇప్పటికీ నా కండ్లకు కట్టినట్లు ఉంది . నాకు దెబ్బలు తగుల కూడదని, రైతులు ఒకవైపు, కార్యకర్తలు ఒకవైపు నా చుట్టూ ఉండి నన్ను కాపాడారు . వాళ్లకు నేను రుణపడి వున్నాను . ఆర్‌డిఎస్ ఎలాంటి పరిస్థితి వచ్చినా, రేపు ఎలాంటి ప్రభుత్వం వచ్చినా తప్పకుండా రైతులకు ఇప్పించి తీరుతాము . ఈ ప్రభుత్వం ఉన్నా, మీరు ఉన్నా మాకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తానని తెలియజేస్తున్నాను . ఆ రోజు నిరాహార దీక్షలు చేసినవారు ఈ రోజు కర్ణాటకలో కూర్చుని నిరాహారదీక్ష చేయాలని చెబుతున్నారు . కర్ణాటకలో నేను ఎందుకు నిరాహారదీక్ష చేయాలి ? మా జిల్లాలో నిరాహారదీక్షలోనే వీళ్లు పాల్గొనలేదు . మహిళనైన నేను జిల్లా ప్రాజెక్టు గురించి నిరాహారదీక్ష చేస్తే పలకరించిన పాపాన పోలేదు . వీళ్లకు నా గురించి మాట్లాడే అర్హత లేదు . ఈ రోజు పేపర్లలోఅరుణమ్మ రాజీనామా చేయాలని చెబుతున్నారు . రాజీనామా కాదు . ఆ రోజు జిల్లా మంత్రిగా ఉండి నువ్వు బాధ్యత వహించావా ? నువు రాజీనామా చేశావా అని సభాముఖంగా అడుగుతున్నాను . అధ్యక్షా, జనార్ధన రెడ్డిగారు ఆ రోజు రాయలసీమ నాయకులకు భయపడి పోయారు . జిల్లా ప్రయోజనాలు పక్కకు పెట్టారు . ఆనాటి ముఖ్యమంత్రిగారితో చర్చ చేసినట్లుగా దాఖలాలు కూడా లేవు . ఆ రోజు మా జిల్లా పరిస్థితి అప్పటి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వెళితే మా పరిస్థితి ఈ విధంగా ఎందుకు దాపురించేది ? ఆ రోజు చెప్పగలిగారా ? ఈ రోజు కాంగ్రెస్‌పార్టీ అసోసియేటెడ్ సభ్యులంగా ఉండి మేము ఆ ప్రాజెక్టు పనులు నిర్మాణం జరుగుతోంది , పవర్ ప్రాజెక్టు వస్తుంది అని తెలిసిన వెంటనే సందర్శించాము . అక్కడ వున్న రైతులు ఆందోళన వెలిబుచ్చితే, ఫోన్ల ద్వారా తెలియజేస్తే నేను, ఆలంపూర్ ఎంఎల్ఏ చల్లా వెంకట్రామ రెడ్డిగారు గానీ ఈ ప్రాజెక్టు సందర్శించాము . మేము టెక్నికల్ పీపుల్ కాదు . కానీ ఆ ప్రాజెక్టును చూచిన వెంటనే మాకు కూడా ఆందోళన కలిగింది . ఆ ప్రాజెక్టుకు 4 . 5 ఎం వి మినీ హైడల్ ప్రాజెక్టయితే, దానికి 4500 క్యూసెక్కుల నీరు తీసుకుంటారని తెలుస్తున్నది . జనరేషన్ చేసిన వాటర్ తిరిగి క్రిందకు నదిలోకి పోతుంది. ఆ విధంగా కాకుండా 850 క్యూసెక్కుల మా ఆర్‌డిఎస్ నీటి హక్కు మాకు వచ్చేవిధంగా కాలువ నిర్మాణం, లేక మా కాలువలో పడే విధంగా చర్యలు తీసుకోవాలని అప్పటికప్పుడు ఇరిగేషన్ మంత్రిగారిని కోరాము . ముఖ్యమంత్రిగారికి కూడా విషయం తెలియజేయడం జరిగింది . ప్రాజెక్టు వస్తుంది . దానికి వెంటనే ఎక్స్‌పర్ట్స్‌ను పంపండి . మా వలన అన్యాయం జరిగిందనే మాట వస్తుంది అని చెప్పినపుడు, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎక్స్‌పర్ట్స్ కమిటీ ని జూలైలో వేసినపుడు, ఆ నివేదిక కూడా రావడం జరిగింది . ఈ లోపల ఈ విషయాలు తెలుసుకుని రాజకీయం చేయడానికి జనార్ధన రెడ్డిగారు అక్కడకు వెళ్లారు . మాకు లేని చింత వాళ్లకే ఉన్నట్లు, గతంలో మా మహబూబ్ నగర్ జిల్లా చింతలన్నీ వీళ్లే తీర్చినట్లు రాజకీయం చేయడానికి, డిడిఆర్‌సి లో ముగ్గురు మంత్రులు వాగ్దానం చేశారు . ఆ రోజు రంధ్రాలు మూయించారా? అది వాళ్ల చేతుల్లో పని కాదా? వాళ్లు ఎందుకు చేయలేదు ? మేము వచ్చిన తరువాత , మేము గెలిచిన తరువాత ఆర్‌డిఎస్ ఇబ్బందులు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వెళ్లి తే ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశారు . వారిచ్చిన నివేదిక ద్వారా ఆర్‌డిఎస్‌ను ఆధునీకరించాలని రు 70 కోట్లతో అంచనా వేయించారు . త్వరలో పనులు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు . వాళ్లు అధికారంలోకి వచ్చిన తరువాత మర్చిపోయారు గాని మేము గెల్చిన తరువాత మర్చిపోలేదు . ఎంత త్వరగా ఈ పనులు చేయించాలి, ఏ విధంగా మా రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాము . ఈ రోజు ప్రాజెక్టు పైన లేనిపోని అభాండాలు వేస్తూ, లేనిపోని కథలు పేపర్లలో రాయిస్తూ, జిల్లా ప్రయోజనాలకు జనార్ధన రెడ్డిగారు అడ్డుపడుతున్నాడు .

మ.1.50

వారికి జిల్లా మీద ఎక్కడుంది అధ్యక్షా, చిత్తశుద్ధి ? జిల్లా మీద చిత్తశుద్ధి వుంటే వారు ప్రాజక్ట్‌లకు అడ్డం పడరు. వారు ఈ విధంగా అడ్డం పడుతుంటే మాకు ప్రాజక్ట్‌లెక్కడొస్తాయి ? జిల్లా మీద ఇంటరెస్ట్ వుండి కాదు, కేవలం రాజకీయం చేయడానికి

మాత్రమే ఈ విధంగా చేస్తున్నారు కాని ఆ ప్రాంతంలో వుండే రైతులను కాపాడాలని కాని, ప్రజలను కాపాడాలని కాని, జిల్లాను రక్షించాలని కాని వారికి లేదు.

నేను ఇంకొక్క చిన్న విషయం చెబుతాను. అధ్యక్షా, ఈ నీటికి, ప్రాజక్ట్‌లకు సంబంధించిన తగాదాలు కర్నాటక – ఆంధ్ర రాష్ట్రాల మధ్య వున్నాయి. ఆ తగాదా ఇప్పుడు కర్నూలు, మహబూబ్ నగర్‌లకు పోయింది. అలంపూరు, కర్నూలుకు మధ్య తగాదాలు పెట్టారు. వారు మధ్యలో ఒక లింక్ ఛానల్ అడ్డం పెట్టారు. ఆర్.డి.ఎస్. నుంచి నీరు ఇవ్వలేక, మాట నిలబెట్టుకోలేక లింక్ ఛానల్ ద్వారా అలంపూరుకు, గద్వాలకూ మధ్య చిచ్చు పెడుతున్నారు. జూరాల నుంచి లింక్ ఛానెల్‌కు ఇచ్చారు. అందువల్ల నీళ్లు పైకి పోతాయి కాని, క్రిందకు పోవు.

ఇప్పుడు లింక్ ఛానల్ పెట్టి మాకూ, మాకూ తగాదాలు పెట్టారు. రాష్ట్రాల మధ్య పోయింది, జిల్లాల మధ్య పోయింది, ఇప్పుడు నియోజక వర్గాల మధ్య తగాదా పెట్టి పోయారు వారు పోతూ పోతూ. వారికి మాట్లాడే హక్కు ఎక్కడుంది అధ్యక్షా ? నేను ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేది ఒక్కటే. 4500 క్యూసెక్కుల నీరు పవర్ జనరేషన్‌కు తీసుకుంటున్నారు. 850 క్యూసెక్కుల నీరు మాకు మా హక్కుగా రావలసి వుంది. ఆ నీరు మా కెనాల్‌కు వచ్చి, మా ప్రాంతానికి ఎటువంటి ఇబ్బందీ లేకుండా వుండేటట్లయితే, ఈ ప్రాజక్ట్ వస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. దీని మీద వేసిన ఎక్స్‌పర్ట్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌ను వెంటనే అమలు చేసి పనులు కూడా ప్రారంభించాలని కోరుతున్నాను. ఇంకొక విషయం ఏమిటంటే, హోస్పేట–హుజూరాబాదు డ్యామ్‌కు సంబంధించి ఏ విధంగా కంబైన్డ్‌గా ఒక బోర్డు వుందో, అదే విధంగా ఆర్.డి.ఎస్. దగ్గర కూడా ఒక కంబైన్డ్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, మొత్తం 93,000 ఎకరాల పై చిలుకు ఆయకట్ట వుంది. కాని అందులో 87,500 ఎకరాలు ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఆయకట్టు కాగా కేవలం 5,789 ఎకరాల ఆయకట్ట మాత్రమే కర్నాటక ప్రాంతానికి చెందింది. ఈ నీటి మీద కూడా మనకు హక్కు వుంది. ఈ పవర్ ప్రాజక్ట్ కూడా మనమే తీసుకోవాలని కోరుతున్నాను. ఈ పవర్ ప్రాజక్ట్ వల్ల మనకు ఎటువంటి నష్టమూ లేదని తెలిసినా కూడా, ఆ ప్రాజక్ట్ వల్ల జనరేట్ అయ్యే పవర్‌ను కూడా మనమే తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

అదే విధంగా ఆర్.డి.ఎస్.కు ఒక ప్రత్యేకమైన బోర్డును ఏర్పాటు చేసి, ఆ బోర్డులో కర్నాటక, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన అధికారులను ఇద్దరినీ నియమించి, బోర్డు యొక్క పరిపాలనా వ్యవహారాలు ఇద్దరూ సంయుక్తంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇందాక నరసింహయ్య గారు చెప్పినట్లుగా, ఆల్ పార్టీ కమిటీలో ఎక్స్‌పర్ట్‌లను కూడా నియమించాలని కోరుతున్నాను. ఎక్స్‌పర్ట్‌లతో కూడిన ఆల్ పార్టీ కమిటీని సైట్‌ను విజిట్ చేయనివ్వండి. ఆ కమిటీ 31 వ తారీఖు వరకూ కాకుండా ఇంకా ముందుగానే రిపోర్ట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆ రిపోర్ట్‌ను వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇప్పటికే అలంపూరు, గద్వాల రైతులు నష్టపోయారు. జూరాల వల్ల మాకు నష్టం జరిగింది, ఆర్.డి..ఎస్. వల్ల మాకు నష్టం జరిగింది. మా ప్రాంతంలో ప్రాజక్ట్‌లున్నా మాకు ఎటువంటి న్యాయం జరగలేదు. ఈ ప్రాజక్ట్ వల్ల ఒక్క ఎకరానికి కూడా నష్టం రాకుండా ప్రభుత్వం యాక్షన్ తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

MR. SPEAKER: The reply will be taken up tomorrow. The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 1.55 P.M to meet again at 8.30 A.M on Friday, the 11th March, 2005.)